
RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 21 నవంబర్ 2025 శుక్రవారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:144

## తెలంగాణలాగే కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేసే అంశాన్ని పరిశీలించాలి . రేవంత్ రెడ్డి



తెలంగాణలో అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం విజయవంతమైందని.. దేశమంతటా ఈ పథకాన్ని విస్తరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో తన అభిప్రాయాలను పంచుకున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని సీఎం వివరించారు. దీంతో పీడీఎస్ బియ్యం రీ సైక్లింగ్ తగ్గిందని, బహిరంగ మార్కెట్లోనూ ధరలు స్థిరపడ్డాయని చెప్పారు. ప్రజలు తినే బియ్యాన్ని పంపిణీ చేయటంతో ఈ పథకం ఆశించిన లక్ష్యం నెరవేరిందని అన్నారు. తెలంగాణలాగే కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేసే అంశాన్ని పటిశీలించాలని సీఎం సూచించారు. పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ అంశంపై నిర్ణయం తీసుకుంటామని కేంద్ర మంత్రి అన్నారు.

గురువారం ఉదయం హైదరాబాద్?కు వచ్చిన కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. హోటల్ తాజ్ కృష్ణాలో జరిగిన ఈ సమావేశంలో సీఎంతో పాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సివిల్ సప్లయిస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్టీఫెన్ రవీంద్రతో పాటు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తగిన సహకారం అందించాలని పలు అంశాలను ప్రస్తావించారు.

2024-25 రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కోటా పెంచాలని కోరారు.

పీడిఎస్ కింద సరఫరా చేసిన లెవీ రైస్‌కు సంబంధించిన రూ.1,468 కోట్ల సబ్సిడీ విడుదల చేయాలన్నారు.

పీఎంజీకేఏవై అయిదో దశకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ. 343.27 కోట్ల సబ్సిడీ విడుదల చేయాలని కోరారు.

2024-25 ఖరీఫ్ కస్టమ్ మిల్లింగ్ రైస్ వ్యవధి పొడిగించాలని కోరారు. ఎఫ్?సీఐ గోదాముల్లో నిల్వ ఇబ్బందులను అధిగమించేందుకు అదనపు బాయిల్డ్ రైస్ ర్యాక్లు కేటాయించాలని, రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల నిల్వ సామర్థ్యం పెంచుకునేందుకు కేంద్రం సాయం అందించాలని కోరారు.

2025-26 ఖరీఫ్ లో అత్యధికంగా 148 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని, ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని 80 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులన్నీ సానుకూలంగా పరిశీలిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్ అవసరం తగ్గిందని, అందువల్ల మిల్లింగ్‌కు అనువైన ముడి బియ్యం రకాల సాగును ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలో మిగులు ధాన్యం నిల్వలను సమర్థంగా నిర్వహించేందుకు ఎగుమతి అవకాశాలను పరిశీలించాలని సలహా ఇచ్చారు.

ధాన్యం సేకరణ లక్ష్యాన్ని80 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాలని, బాయిల్డ్ రైస్ అదనపు కోటాను కేటాయించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్? కుమార్? రెడ్డి కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. రా రైస్ కు అనువైన రకాల వరి సాగును ప్రోత్సహించేందుకు రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## నేత కార్మికుల రుణమాఫీ కోసం 33 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం మంత్రి తుమ్మల



వార్తా 8 లో

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము...



రేణిగుంట: ఈ నెల 20, 21 తేదీలలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము తిరుమల, తిరుపతి పర్యటనలో భాగంగా గురువారం సాయంత్రం 4:10 గంటలకు ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. విమానాశ్రయంలో రాష్ట్రపతికి రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హరి జవహర్ లాల్ ఎక్స్ అఫిషియో సెక్రెటరీ, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఐజి రాజకుమారి ఎస్పీ సుబ్బరాయుడు తిరుపతి పార్లమెంటు సభ్యులు ఎం గురుమూర్తి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి భారత రాష్ట్రపతికి ఘనస్వాగతం పలికారు. తరువాత ఆమె రోడ్డు మార్గాన తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనార్థం బయలుదేరి వెళ్లారు.

## ఫేక్ ఎన్కౌంటర్లను ఖండిస్తున్నాం ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్





హింసను కాంగ్రెస్ పార్టీ సమర్థించదు

కగార్ పై మాట్లాడితే దేశ ద్రోహి ముద్ర వేశారు

ప్రజా జీవన స్రవంతిలోకి వస్తామని సర్వం కోల్పోయిన వారు చెబుతుంటే కక్ష్య పూరితంగా అంతమొందిస్తున్నారు

అధికారం పరమావధిగా పెట్టుకున్న అమిత్ షా,మోదీ ఎంత దూరమైన పోతున్నారు

అటవీ ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్రం ప్రయత్నం

లాభాలు ఉన్నటువంటి ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ హిమాయత్‌నగర్ మక్దూం భవన్‌లో మావోయిస్టులను బీజేపీ ప్రభుత్వం బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్య చేయడాన్ని ఖండిస్తూ నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ కోదండరాం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్, విమలక్క, చలపతిరావు, గోవర్ధన్, హనుమేష్, ఈటీ నరసింహ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

టీపీసీసీ చీఫ్ పాయింట్స్

ఫేక్ ఎన్కౌంటర్లను ఖండిస్తున్నాం

హిడ్మా,కేశంవర్ని, గణపతి వంటి వారిని





నాయకులు మాదిరి గౌరవిస్తాం

సామాన్యుల కోసం వారు జీవితాలను త్యాగం చేశారు

ఇరువైపుల హింసను వ్యతిరేకిస్తున్నాం

కేంద్రంలోని బీజేపీ ఎలిమినేషన్ ప్రాసెస్ ఎంచుకుంది

నేను స్వతహాగా నక్సలైట్ బాధితుడిని

మతాన్ని ముందుకు తీసుకొచ్చి లెఫ్ట్ భావాలు ఉన్నటువంటి పార్టీలను సమూలంగా అంతమొందించాలని కుట్ర పన్నుతున్నారు

దేశ భవిష్యత్ కోసం బీజేపీ వ్యతిరేకంగా అన్ని పార్టీలు ఏకం కావాల్సిన అవసరం ఉంది

దేవుడు పేరిట రాజకీయాలు చేయడం దౌర్భాగ్యం

## ఆరేళ్ల తర్వాత వ్యక్తిగతంగా సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరైన హాజరైన జగన్..



హైదరాబాద్ నవంబర్ 20 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. దాదాపు ఆరేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆయన మళ్లీ కోర్టుకు హాజరయ్యారు. అక్రమాస్తుల కేసులో హైదరాబాద్ నాంపల్లి సీబీఐ ప్రత్యేక కోర్టుకు జగన్ వ్యక్తిగతంగా గురువారం హాజరయ్యారు. ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో వ్యక్తిగత హాజరు నుంచి కోర్టు మినహాయింపు ఇచ్చింది. గత ఎన్నికల అనంతరం సైతం మినహాయింపును కొనసాగించాలని కోరగా.. ఆయన విజ్ఞప్తిని కోర్టు తిరస్కరిస్తూ తప్పనిసరిగా వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాల్సిందేనని చెప్పింది. దాంతో ఆయన ఉదయం ఏపీలోని గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు.అక్కడి నుంచి సీబీఐ ప్రత్యేక కోర్టుకు వెళ్లి న్యాయమూర్తి రఘురామ్ ఎదుట విచారణకు హాజరయ్యారు. జగన్ ముగ్గురు న్యాయవాదులతో కోర్టుకి వెళ్లారు. జగన్ కోర్టుకు వస్తున్న నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా హైదరాబాద్ పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇదిలా ఉండగా.. అక్రమస్తుల కేసులో సీబీఐ 11 చార్జిషీట్లు దాఖలు చేసింది. ఈ కేసులో తమ పేర్లను తొలగించాలంటూ దాఖలైన సుమారు 130 డిశ్చార్జి పిటిషన్లు సైతం ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ కేసులో దాఖలైన ఆరు వేర్వేరు పిటిషన్లపై గురువారం కోర్టు విచారణ చేపట్టింది. మరో వైపు జగన్ కోర్టుకు హాజరైన నేపథ్యంలో ఆయనకు మద్దతుగా వచ్చిన వెస్సార్‌సీపీ నేత పేర్ని నాని సహా పలువురు నేతలను పోలీసులు కోర్టు లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. కోర్టు ప్రధాన గేటు వద్ద అడ్డుకొని.. ప్రాంగణంలోకి అనుమతించలేదు. అదే సమయంలో భారీగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు కోర్టు వద్దకు రాగా వారిని అక్కడి నుంచి దూరంగా పంపించి వేశారు. ప్రస్తుతం అక్రమాస్తుల కేసులో కోర్టు విచారణ చేపడుతున్నది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం ... తమిళనాడు, ఎపిలో భారీ వర్షాలు

హైదరాబాద్ నవంబర్ 20 బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో తమిళనాడు, ఎపిలో భారీ వర్షాలు కురవనున్నాయి. లక్షద్వీప్ దీవుల సరిహద్దుల్లో ఉన్న మాల్దీవుల వరకు అల్పపీడనం విస్తరించి ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉండడంతో తమిళనాడులో వర్షాలు కురుస్తున్నాయి. తమిళనాడులోని మూడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, చెన్నై సహా ఏడు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. తిరునల్వేలిలో పలు ప్రాంతాలు నీట మునిగడంతో జలపాతాల సందర్శన నిలిపివేశారు. తామిర భరణి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దక్షిణ తమిళనాడుపై వరద ప్రభావం ఉంటుందని అధికారులు ప్రకటించారు. ఇది వచ్చే 24 గంటల్లో ఇది పశ్చిమ, వాయవ్య దిశగా నెమ్మదిగా కదులుతున్నట్ల వాతావరణ శాఖ వెల్లడించింది. వీటి ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా అక్కడక్కడా తేలికపాటి జల్లులు కురిసే అవకాశం కూడా ఉంది.

## కేటీఆర్ పై విచారణకు గవర్నర్ అనుమతి బీజేపీ, కాంగ్రెస్‌పై కవిత ఫైర్



హైదరాబాద్ ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌పై చార్జిషీట్‌కు గవర్నర్ అనుమతిఈ అంశంపై స్పందించిన ఎమ్మెల్సీ కవిత.కేసులు పెట్టడం తప్ప బీజేపీకి మరో పనిలేదని విమర్శ,సంక్షేమ పథకాలు అమలు చేయలేకే కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని మండిపాటు.ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించేందుకు ఏసీబీకి రాష్ట్ర గవర్నర్ అనుమతి ఇవ్వడంపై ఆయన సోదరి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై ఆమె తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఇతరుల పై కేసులు పెట్టడం తప్ప బీజేపీకి మరో పని లేదని ఆమె ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ వైఫల్యం కారణంగా బస్తీల్లో ప్రజల ముఖం చూసే ధైర్యం కూడా కాంగ్రెస్ నేతలకు లేదని విమర్శించారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రతిపక్ష నేతలపై కుట్రపూరితంగా కేసులు పెడుతున్నారని ఆమె మండిపడ్డారు.దేశంలో ప్రస్తుతం కుట్రపూరిత రాజకీయాలు నడుస్తున్నాయని, అందుకు తెలంగాణలోనే అనేక ఉదాహరణలు ఉన్నాయని కవిత అన్నారు. అయితే ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, దేశంలో చట్టం, న్యాయం ఉన్నాయని గుర్తుచేశారు. ఈ రాజకీయ కుట్రలను ప్రజలు తిప్పికొడతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తాము నంబర్ వన్ అయితే, మిగతా వాళ్లంతా 2, 3, 4 స్థానాల్లోనే ఉంటారని ఆమె వ్యాఖ్యానించారు.

ప్రజాబలం

21 నవంబర్ 2025 శుక్రవారం

# పని చేయని ఓటు చోరీ

స్వాతంత్ర్య సాధన ఉద్యమ పార్టీగా, స్వతంత్ర భారతదేశా న్ని అత్యంత ఎక్కువకాలం పాలించిన పార్టీగా కాంగ్రెస్‌కు పేరుంది. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం రాజకీయంగా అత్యంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నది. అటు పార్లమెంట్ ఎన్నికల్లోనూ, ఇటు ఆయా రాష్ట్రాల్లోనూ సొంతంగా పోటీచేసినా, అవసరాన్ని బట్టి ఇతర పార్టీలతో కూటమిగా ఏర్పడి పోటీచేసినా పెద్దగా ప్రభావం చూపలేకపోతుంది.కొంతకాలంగా ఆయా ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి ఓడిపోవడంపై ఆ పార్టీ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ ఆసక్తికరమైన ఆరోపణలు చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా కేంద్రంలోని బీజేపీ, కేంద్ర ఎన్నికల కుమ్మక్కు అయి ఓట్ చోరీకి పాల్పడుతుందని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు చోరీ జరిగిందని పలు సమావేశాలు నిర్వహించి కూడా ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. బీహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ కూట మి ఘోరమైన పరాభవాన్ని మూటగట్టుకున్నది. కానీ బీహార్‌లో కూడా ఓట్ చోరీ జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంది. దీనికి ప్రధాన కారణం బీహార్ ఎన్నికల ముందు ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్(ఎస్ఐఆర్) పేరిట రాష్ట్రంలోని 65 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించింది. అయితే ఈ అంశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దఎత్తున పోరాటం చేశారు. కానీ ఫలితాల్లో ఇది ఎలాంటి ప్రభావమూ చూపలేదు.కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న సంస్థాగత లోపమే కారణమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ఆయా అంశాలకు సంబంధించిన ఆరోపణలకు మాత్రమే పరిమితమవుతుందని, వాటిని నిరూపించే ప్రయత్నం, వాస్తవాలను బహిర్గతం చేసే ప్రయత్నం గానీ చేయడం లేదని స్పష్టం చేస్తున్నారు. రాజకీయంగా సానుకూలంగా మార్చుకోగలిగే పరిణామాల ను కూడా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేకపోతుంది.ఇలాంటి పరిస్థితుల కారణంగా కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ దేశవ్యాప్తంగా రాజకీయ పట్టును కోల్పోతుందని హెచ్చరిస్తున్నారు. దీనికి బీహార్ ఎన్నికలే ప్రత్యక్ష నిదర్శనమని ఉదాహరిస్తున్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పార్టీ నాయకులతో ఇటీవల ఒక సమావేశాన్ని నిర్వహించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముసాయిదా ఓటరు జాబితాల నుంచి 65 లక్షల మందిని తొలగించడంతో అభ్యంతరం తెలుపుతూ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో ఓటర్ల జాబితాలో ఏర్పడిన సందిగ్ధతపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని కొలిక్కి తీసుకొచ్చే ప్రయత్నం చేసింది. తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను తమకు అందించాలని ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించింది.ఆ ఓటర్లను ఏ ప్రాతిపదికన తొలగించారో తాము కూడా తెలుసుకుంటామని స్పష్టంచేసింది. అదేవిధంగా తొలగించిన ఓటర్ల వివరాలతో కూడిన కాపీని ఏడీఆర్‌కు కూడా అందించాలని స్పష్టం చేసింది. బీహార్‌లో ఎస్ఐఆర్ కోసం ఈసీ జారీచేసిన ఆదేశాలను ఏడీఆర్ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీంతోపాటు తాజాగా తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల పేర్లు, వివరాలను బహిరంగంగా ప్రకటించేలా ఆదేశాలు ఇవ్వాలని మరో పిటిషన్ దాఖలు చేసింది.జాబితాల నుంచి తీసేసిన ఓటర్లు మృతిచెందారా?. శాశ్వతంగా వలసపో యారా?. అనే విషయాలను స్పష్టం చేయాలని కోరింది. ఆ సంస్థ ఫిర్యాదుపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం తొలగించిన ఓటర్ల వివరాలు, తొలగి ంపునకు గల కారణాలను వెల్లడించింది. బీహార్ ఓటర్ల జాబితా నుంచి కేంద్ర ఎన్నికల సంఘం 65 లక్షల మందిని తొలగించింది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా సంబంధిత ఫారాలను సమర్పిం చడా నికి గడువుకు ఒక రోజు ముందే వారందరినీ ఓటర్ల జాబి తా నుంచి తొలగించనున్నట్టు తెలిపింది. లిస్టు నుంచి తీసేసే ఓటర్లలో 21.6 లక్షల మంది మరణించారని, 31.5 లక్షల మంది శాశ్వతంగా బీహార్ వదిలి వెళ్లారని, 7 లక్షల మంది రెండు ప్రదేశాలలో ఓటర్లుగా నమో దు చేసుకున్నారని, లక్ష మంది ఆచూకీ తెలియడం లేదని ఈసీ పేర్కొంది.భారీగా ఓటర్లను తొలగిస్తే బీహార్‌లోని 243 అసెంబ్లీ స్థానాల్లో సగటున ఒక్కో నియోజకవర్గానికి 25 వేలకు పైగా పేర్లు డిలీట్ అయ్యాయి. అయితే ఈ పరిణామం బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తీవ్ర ప్రభా వాన్ని చూపిందని విశ్లేషకులు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో అనేక స్థానాల్లో పలువురు అభ్యర్థులు స్వల్ప తేడాతో విజయం సాధించారని గణాంకాలు చెబుతున్నాయి. దీంతోపాటు ప్రస్తుతం ఎన్నికల సంఘం ఆయా నియోజకవర్గాల్లో తొలగించిన ఓట్ల కంటే తక్కువ తేడాతో కూడా ఓడిపోయారు.అయితే ఈసీ నిర్ణయాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్, ఆర్జేడీలు వ్యతిరేకించాయి. దీనిని తొందర పాటు చర్యగా అభివర్ణిస్తూ నిరసనలు కూడా తెలుపుతున్నాయి. అయితే ఓటర్ జాబితా నుంచి 65 లక్షల మందిని తొలగించిన కాంగ్రెస్ పార్టీ కేవలం ఆరోపణలకు, నిరసనలకు మాత్రమే పరిమితమైంది. జాబితా సరి చేయడంలో తమ వంతు బాధ్యతను విస్మరించింది. ఫలితంగా ఎన్నికల ఫలితాల్లో ఘోరంగా భంగపాటుకు గురైందివాస్తవానికి ఎస్ఐఆర్ పేరుతో ఓటర్లను తొలగించినప్పటికీ అభ్యంతరం ఉన్న వారు సరైన పత్రాలు చూపించి తిరిగి నమో దు చేసుకోవచ్చు. జాబితాలో తిరిగి నమోదు చేయించుకునేందుకు నెల రోజుల గడువు ఇచ్చినా దీనిని కాంగ్రెస్ వినియోగించుకోలేదని వాదనలు వినిపిస్తున్నాయి. బీహార్‌లో కాంగ్రెస్ కూటమి ఓడిపోవడానికి స్వయం కృతమే కారణమని స్పష్టంగా తెలుస్తుంది. మొదటి నుంచి ఆ పార్టీ ఈవీఎం, ఓట్ల చోరీ అంశాలను మాత్రమే ప్రధానంగా ఎత్తి చూపుతున్నది. బీహార్‌లో కాంగ్రెస్ కూటమి ఓటమికి వారు చేసిన రాజకీయాలే కారణం. నితీష్ కుమార్‌పై ఉన్న అధికార వ్యతిరేకతను ఓట్లుగా మలచుకుని యువతకు అద్భుతమైన భవిష్యత్ ఇస్తామని నమ్మ కం కల్పించాల్సింది పోయి, ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదన్నట్లుగా వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలకు ముందు ఓటర్ అధికార యాత్ర చేశారు. ప్రజా సమస్యలను కా కుండా, ఎన్నికల వ్యవస్థపై అనుమానం వ్యక్తం చేసేలా ప్రచారం చేశారు. ఓట్ చోరీ అంశంపై దృష్టి సారించడమే బీహార్‌లో కాంగ్రెస్ ఓటమికి ప్రధాన కారణమైంది. బీహార్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ తమ సత్తా చాటుకున్నది. ఓట్ల తొలగింపు అంశాన్ని సమర్థవంతంగా వినియోగించుకున్నది. అవకాశాన్ని అందిపుచ్చుకొని 2020 ఎన్నికల్లో తరహాలోనే ఐదు స్థానాలను కైవసం చేసుకున్నది. కాంగ్రెస్ కూటమి ఘోరంగా విఫలమైనప్పటికీ ఎంఐఎం పార్టీ తన పట్టు నిలుపుకుంది. ముఖ్యంగా ముస్లిం జనాభా అధికంగా ఉండే సీమాంచల్ ప్రాంతంలోని ఐదు స్థానాల్లో గెలుపొందింది.జోకిహత్ (అరారియా), కోచాధామన్ (కిషన్‌గంజ్), అమౌర్ (పూర్ణియా), బైసి (పూర్ణియా), బహదూర్ గంజ్ స్థానాల్లో ఎంఐఎం అభ్యర్థులు గెలుపొందారు. వీటిలో నాలుగు స్థానాలను 2020 ఎన్నికల్లో కూడా ఆ పార్టీ గెలుచుకోవడం గమనార్హం. ఇండియా కూటమిలో చోటు దక్కకపోవడంతో, రాష్ట్రంలో తమ ఉనికిని చాటుకోవాలని ఎంఐఎం గట్టిగా ప్రయత్నించింది. స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పేరుతో భారీఎత్తున ఓట్లు తొలగించటం ‘ఓట్ల దొంగతనం’ కిందకే వస్తుందని వ్యాఖ్యానిస్తూ కాంగ్రెస్ పార్టీలోని లోపాలను కూడా ఎత్తి చూపారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 19 సీట్లు గెలిచిన కాంగ్రెస్ ఈసారి కేవలం 6 సీట్లు మాత్రమే దక్కించుకోవడంపై స్పందించారు.కాంగ్రెస్ ఘోర పరాభవాన్ని చవిచూసిన నేపథ్యంలో పార్టీ తన సంస్థాగత వ్యవస్థను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఓట్ల తొలగింపుపై చేసిన కాంగ్రెస్ కూటమి చేసిన ఆరోపణలపై గదుల్లో కూర్చొని మీటింగ్‌లే కాకుండా రోడ్డెక్కి స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పనిలో బీఎల్‌వోలతో కలిసి పనిచేయాలని సూచించారు. సంస్థాగత బలోపేతంపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ చూపించాలి

# బీహార్ లో చెరగని నితీష్ ముద్ర..



పాట్నా నవంబర్ 20, (న్యూస్ పల్స్) బిహార్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నితీష్ కుమార్ రాష్ట్ర రూపురేఖలను మార్చడమే కాకుండా సామాజిక, రాజకీయ నిర్మాణాన్ని కూడా బలోపేతం చేశారు. అందుకే ఈసారి కూడా ఆయన నాయకత్వంలో ఎన్డీఏ కూటమి 200 మార్కును దాటి అధికార పగ్గాలు చేబుడుతోంది. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితం కలిగిన నితీష్ కుమార్ బిహార్‌లో ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణ స్వీకారం చేశారు.వ్యూహాత్మక ఎత్తుగడలు, రాజకీయ చతురతకు పేరుగాంచిన నితీష్ కుమార్ ప్రయాణం గురించి చూస్తే, 1977లో తొలిసారిగా నితీష్ కుమార్ హర్నౌత్ సీటు నుంచి ఎన్నికల్లో పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో నితీష్ ఓడిపోయారు. ఆ తర్వాత 1980లో నితీష్ హర్నౌత్ సీటు నుంచి పోటీ చేసి మళ్లీ ఓడిపోయారు. ఆ తర్వాత 1985లో ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయాలకు స్వస్తి పలుకుతానని ప్రతిజ్ఞ చేశారు, కానీ విధి ఆయన్ని వెళ్లనీయలేదు. 1985లో ఆయన ఎమ్మెల్యే అయ్యారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పలుమార్లు ముఖ్యమంత్రి అయ్యారు. 1985లో నితీష్ కుమార్ నలందా జిల్లాలోని హర్నౌత్ నుంచి బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచారు. నాలుగేళ్ల తర్వాత ఆయన బార్ లోక్ సభ సీటును గెలుచుకుని జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1990లో వి.పి. సింగ్ ప్రభుత్వంలో ఆయనను కేంద్ర వ్యవసాయ, సహకార శాఖ సహాయ మంత్రిగా నియమించారు.1994లో ఆయన లాలూ ప్రసాద్ యాదవ్ నుంచి విడిపోయి తన సొంత మార్గాన్ని ఎంచుకున్నారు. అదే సంవత్సరం జార్జ్ ఫెర్నాండెస్‌తో కలిసి సమతా పార్టీని స్థాపించారు. 1996లో సమతా పార్టీ బీజేపీతో కలిసి కూటమిగా ఏర్పడి బిహార్‌లో 6 లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది.నితీష్ కుమార్ 2000 సంవత్సరంలో కేవలం 7 రోజుల పాటు బిహార్ ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత 24 నవంబర్ 2005న తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. తన పదవీ కాలాన్ని పూర్తి చేశారు. 2013లో ఆయన బీజేపీతో 17 ఏళ్ల బంధాన్ని తెంచుకుని వేరే దారిని ఎంచుకున్నారు. ఈ సమయంలో ఆయన 11 మంది బీజేపీ మంత్రులను పదవుల నుంచి తొలగించారు. 2014లో లోక్‌సభ ఎన్నికల్లో జేడీయూ పేలవమైన పనితీరు కారణంగా పదవికి రాజీనామా చేశారు.2015లో ఆయన మహాకూటమిలో భాగస్వామ్యమై నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఈ పదవీకాలం స్వల్పకాలికంగానే ఉంది. ఆ తర్వాత నవంబర్ 20, 2015న ఆయన ఐదవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు, కానీ 2017 జూలైలో రాజకీయ సంక్షోభం కారణంగా రాజీనామా చేసి మహాకూటమి నుంచి వైదొలిగారు. ఆ తర్వాత అదే రోజున ఆయన ఎన్డీఏలో చేరారు. ముఖ్యమంత్రిగా ఆరోసారి ప్రమాణ స్వీకారం చేశారు. 2020లో ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో విజయం సాధించి ఏడోసారి నితీష్ ముఖ్యమంత్రి అయ్యారు.నితీష్ కుమార్ పదవీకాలంలో అనేక రాజకీయ పరిణామాలు కొనసాగాయి. ఆగస్టు 9, 2022న ఆయన మళ్లీ బీజేపీతో సంబంధాలు తెంచుకున్నారు. ఆయన మహాకూటమిలో భాగమయ్యారు. 8వ సారి ముఖ్యమంత్రి అయ్యారు. ఈ ప్రక్రియ ఆగలేదు. జనవరి 28, 2024న ఆయన కూటమి నుంచి వైదొలిగి మళ్లీ ఎన్డీఏలో చేరారు. 2025లో ఆయన నాయకత్వంలో ఎన్డీఏ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించింది. ఇది ఆయన పదవీ కాలంలోనే అతిపెద్ద విజయం. నితీష్ ప్రారంభంలో విద్యార్థి నాయకుడిగా జేపీ ఉద్యమంలో పాల్గొన్నారు.

నితీష్ కుమార్ మార్చి 1, 1951న బిహార్‌లోని పాట్నా జిల్లాలోని భక్తియార్‌పూర్‌లో జన్మించారు. ఆయన తండ్రి కవిరాజ్ రామ్ లఖన్ సింగ్ స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయుర్వేద వైద్యుడు. ఆయన తల్లి పేరు పరమేశ్వరి దేవి. ఫిబ్రవరి 22, 1973న మంజు కుమారి సిన్హాను వివాహం చేసుకున్నారు. ఆయనకు ఒక కుమారుడు ఉన్నాడు, ఆయన పేరు నిశాంత్ కుమార్. నితీష్ కుమార్ భక్తియార్‌పూర్‌లోని గణేష్ హైస్కూల్‌లో ప్రాథమిక విద్య పూర్తి చేశారు. ఆ తర్వాత పాట్నాలోని బిహార్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుంచి 1972లో ఇంజనీరింగ్ డిగ్రీని పొందారు. ఈ సమయంలో ఆయన విద్యుత్ బోర్డులో పనిచేశారు.నితీష్ కుమార్ 1994లో జార్జ్ ఫెర్నాండెస్‌తో కలిసి సమతా పార్టీని స్థాపించారు, కానీ 2004లో సమతా పార్టీని జేడీయూలో విలీనం చేశారు.

# బ్రాహ్మణ కుటుంబాల సమస్యల పరిష్కారమే చైతన్య వేదిక లక్ష్యం ...

ఆళ్లగడ్డ,నవంబర్20, రాష్ట్రములో వున్న బ్రాహ్మణ కుటుంబాల సమస్యలు ను ప్రభుత్వ దృష్టికి తీసుకోనిపోయి వాటి పరిష్కారం కోసం కృషి చేయడమే చైతన్య వేదిక లక్ష్యం అని బ్రాహ్మణ చైతన్య వేదిక నాయకులు పీవీయెస్ వి ప్రసాదరావు, నూగురు రఘునాథరావు లు,బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి.వి. సుబ్బారావులు తెలిపారు. ఆళ్లగడ్డ లో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర విభజన తర్వాత జరిగిన ఎన్నికలు లో తెలుగుదేశం గెలుపు కోసం రాష్ట్రంలో కృషి చేసిన నాయకులతో బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర నాయకుడుడొక్కా జగన్నాధం బాబు సిరిపురం శ్రీధర్ శర్మలు 2014నవంబర్ 20వ తేదీన గుంటూరు లో సమావేశం ఏర్పాటు చేసారని నేటికీ పుష్కర కాలం అయిందని నేటి వరకు బ్రాహ్మణ సమస్య లు ధ్యేయం గా తెలుగుదేశం గెలుపే లక్ష్యం గా బ్రాహ్మణ చైతన్య వేదిక పని చేస్తూ వున్నదని అన్నారు.

2014డిసెంబట్ 5వ తేదీ న సమావేశం తర్వాత కార్పొరేషన్ ఏర్పాటు పై వేదిక సీనియర్ నాయకులు నాగబాబు శ్రీధర్ తదితరులు ముఖ్యమంత్రి ని కలిసి వినతి పత్రం ఇచ్చారని తెలిపారు. ఆ తర్వాత కార్పొరేషన్ ఏర్పాటు విధి విధానాలు ప్రకటించిన తర్వాత కార్పొరేషన్ ప్రాధాన్యత బ్రాహ్మణ కుటుంబాలు కు ఏ విధంగా ఉపయోగ పడుతుందనే విషయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చైతన్య వేదిక ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.2019-24 మధ్య కార్పొరేషన్ నిర్వీర్యం అయిందని అయిన రాష్ట్రం లో బ్రాహ్మణ సమస్య లపై పత్రిక పోరాటం చేసిన సంఘం చైతన్య వేదిక అన్నారు. 2024ఎన్నికలు తర్వాత కూటమి ప్రభుత్వం అధికారం లోకివచ్చిన తర్వాత కార్పొరేషన్ పూర్తి ఏర్పాటు చేసారని ఇప్పుడు బ్రాహ్మణ సమస్యలను పరిష్కరించడానికి కార్పొరేషన్ పూర్తి స్థాయిలో పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యమైన సమస్య లు ఉంటే ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకొని పోయే బాధ్యత కార్పొరేషన్ పాలకమండలి దే నని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం లో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని సామజిక పెన్షన్ తల్లికి వందనం స్త్రీ శక్తి పథకం అమలు ప్రశంస నీయం అని అన్నారు. ఆర్థికం గా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్న కూటమి ప్రభుత్వం కు బ్రాహ్మణులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని బ్రాహ్మణ కుటుంబాలకు ప్రస్తుత ప్రభుత్వం లోనే మేలు జరుగుతుందని వారు తెలిపారు.

# రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఇబ్బందులు కల్పించకుండా కొనుగోలు చేయాలి.

**కొనుగోలు కేంద్రంలో రైతు నుండి వడ్లు కొన్న వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు రసీదు ఇవ్వాలి.**

**వడ్లు 17 శాతం తేమ ఉంటే సరిపోతుంది వెంటనే కొనుగోలు చేయాలి.**

**గత సీజన్లో ఇచ్చిన వడ్లను త్వరగా మిల్లింగ్ చేసి ఎఫ్.సి.ఐ.కి ధాన్యం అప్పగించాలి.**

**ఇందిరా మహిళా శక్తి చీరను 18 సంవత్సరాలు దాటిన ప్రతి పేద మహిళకు అందించే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి**

**రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులకు ఆదేశం.**

వనపర్తి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఇబ్బందులు కల్పించకుండా కొనుగోలు చేసి డబ్బులు త్వరగా అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. గురువారం ఉదయం వనపర్తి జిల్లా ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి వరి కొనుగోలు పై ఐ.కే.పి., సహకార సంఘం కొనుగోలు కేంద్రాల యజమానులు, రైస్ మిల్లర్లు, ఎపియం లతో సమీక్ష నిర్వహించారు. రైతులు వడ్లు కొనుగోలు కేంద్రానికి వడ్లు తెచ్చినప్పుడు 17 శాతం తేమ శాతం , తాలు, మట్టి లేకుండా చూసుకొని తూకం చేసి అక్కడే రైతుకు రషీదు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అలా జరగడం లేదని, రైతులు రైస్ మిల్లు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు నుండి వడ్లు కొన్న వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు రసీదు ఇవ్వాలనీ, ట్యాబ్ ఎంట్రీ చేయకుండా వడ్లు లారీ ఎక్కించవద్దని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు రానున్న దాదాపు 3.50 లక్షల వడ్లను తరలించడానికి 350 లారీలు అవసరం అవుతాయి, కానీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు పూర్తి స్థాయిలో లారీలు పెట్టకపోవడం వల్ల, రైస్ మిల్లులో వడ్లు సకాలంలో దించుకోకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంచి పైన 2 శాతం, తేమ పైన మరో రెండు శాతం అదనంగా తూకం తీసుకుంటున్న మిల్లర్లు మిల్లుకు వచ్చిన ధాన్యం నుండి ఒక్క కిలో కూడా తరుగు తీయడానికి వీలు లేదని హెచ్చరించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక ప్రభుత్వ అధికారిని నియమించాలని, అదేవిధంగా కొనుగోలు కేంద్రానికి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సమస్య ఎక్కడ వచ్చిన తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వనపర్తి జిల్లాలో 2020-21 నుండి మిల్లర్లు దాదాపు 400 కోట్ల రూపాయల ధాన్యం ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉందని, వాటిని వెంటనే అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను సూచించారు. ధాన్యం ఇవ్వని మిల్లుల పై రెవెన్యూ రికవరి యాక్టు ప్రయోగించాలని సూచించారు. మిల్లర్లు తమ సూపర్వైజర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకే వెళ్లి తేమ శాతం చూసుకోవాలని, రైతులకు తేమ పేరుతో ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వివరిస్తూ వనపర్తి జిల్లాలో వానకాలం వరి ధాన్యం దాదాపు 4.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యిందని, అందులో నుంచి దాదాపు 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలో మొత్తం 396 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేసి ఇప్పటి వరకు 330 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. కొల్లాపూర్ ప్రాంతంలో వరి కోతలు ఆలస్యంగా ప్రారంభంచినందున మిగిలిన కొనుగోలు కేంద్రాలు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 33 వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని ఇందులో ఇప్పటివరకు 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ట్యాబ్ లో ఎంట్రీ చేసినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో మొత్తం 173 రైస్ మిల్లులు ఉండగా ఈ సంవత్సరం 81 మిల్లులకు ధాన్యం కేటాయించేందుకు అనుమతించడం జరిగిందన్నారు. మిగిలిన మిల్లులు సకాలంలో ధాన్యం అప్పగించనందున ధాన్యం కేటాయించడంలేదని, 39 మిల్లులపై కేసులు సైతం నమోదు చేసినట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. మిల్లుకు ధాన్యం కేటాయించాలంటే ముందుగా కనీసం 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వాల్సి ఉంటుందని కానీ ఇప్పటివరకు కేవలం 46 మిల్లులు మాత్రమే బ్యాంకు గ్యారంటీ ఇచ్చినట్లు చెప్పారు.

స్పందించిన స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మిగతా రాష్ట్రాల్లో మిల్లర్లు వంద శాతం బ్యాంకు గ్యారంటీ ఇస్తున్నారని, ఇక్కడ కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వడానికి ఇబ్బందులు ఏమున్నాయని మిల్లర్లను ప్రశ్నించారు. వెంటనే మిల్లర్లు అందరూ బ్యాంక్ గ్యారంటీ ఇచ్చి ధాన్యం దించుకోవాలి, ఇతర జిల్లాకు ధాన్యం వెళ్లకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో కొనుగోలు చేసిన దొడ్డు వడ్లు వారం రోజుల నుంచి కొనుగోలు కేంద్రం నుండి తరలించడం లేదని రైతులు తన దృష్టికి తెచ్చారని, కొనుగోలు చేసిన దొడ్డు వడ్లు యుద్ధప్రాతిపదికన మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తేమ కొలిచే యంత్రాలలో వ్యత్యాసాలు ఉన్నాయని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు మంత్రి దృష్టికి తీసుకురాగా అవసరమైతే ఒకే రకమైన తేమ కొలిచే యంత్రాలు కొని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, మిల్లర్లకు అందజేసి వారి నుండి డబ్బులు వసూలు చేసుకోవాలని కలెక్టర్ ను సూచించారు.

ఇందిరమ్మ చీరలను 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి పేద మహిళకు అందించాలి ఇందిరా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రజా ప్రభుత్వం 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి పేద మహిళకు ఒక ఇందిరమ్మ చీరను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, మండలాల వారిగా షెడ్యూలు చేసుకొని ప్రజా ప్రతినిధులను భాగస్వాములు చేస్తూ చీరల పంపిణీ కార్యక్రమం సజావుగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ఎపీఎం లు, ఎ ఈ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు వెళుతుంది

## నాబార్డ్ భవిష్యత్తు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మలుస్తోంది
## గ్రామీణ భారత పునరుద్ధరణ వెనుక ఉన్న నిశ్శబ్దశక్తి నాబార్డ్
## 21వ శతాబ్దానికి అనువైన సంస్థలను తెలంగాణ నిర్మిస్తుంది
## వ్యవసాయంలో ఏఐ వంటి సాంకేతిక పరిజ్ఞానం వినియోగం విలాసం కాదు నేడు అది అవసరం
## నాబార్డ్ ఎర్త్ సమ్మిట్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
## మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో

రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకెళ్తోంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన మాదాపూర్ లోని హైటెక్స్ లో ఏర్పాటుచేసిన నాబార్డ్ మొదటి ఎర్త్ సమ్మిట్ లో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

దేశంలోనే అతి పెద్ద రుణమాఫీలలో ఒకదాన్ని అమలు చేసి,

దాదాపు 22 లక్షల కుటుంబాలకు 21,000 కోట్ల రూపాయల ఉపశమనం అందించాం అన్నారు.

కొనుగోలు వ్యవస్థను విస్తరించి పారదర్శకంగా మార్చాం,

రైతులకు నేరుగా, సమయానుసారం మద్దతు అందుకునేలా రైతు భరోసా అమలు చేస్తున్నాం అనే డిప్యూటీ సీఎం వివరించారు.

సాగునీరు, డిజిటల్ పంట రికార్డులు, కోత తర్వాతి మౌలిక వసతులలో పెట్టుబడులతో

గ్రామీణ కుటుంబాల్లో బలమైన నమ్మకాన్ని పునరుద్ధరించాం అని తెలిపారు.

సంక్షోభ సమయాల్లోనే కాదు, రైతుల ప్రతి రోజూ అభివృద్ధి పయనంలో

ప్రజా ప్రభుత్వం తోడుగా ఉంటుంది ఇది మా నిబద్ధత ఇది అన్నారు.

నాబార్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రథమ EARTH సమ్మిట్‌లో పాల్గొనడం నాకు లభించిన గొప్ప గౌరవంగా అన్నారు.

ఈ సమ్మిట్ పేరు మనకు ఒక ముఖ్యమైన సత్యాన్ని గుర్తుచేస్తుంది

భారతదేశ బలం చివరకు దాని నేలలోనే ఉంది, దాని గ్రామాలలో ఉంది,

మన రైతుల్లో ఉంది, ప్రతికూలతను సమృద్ధిగా మార్చే వారి నిశ్శబ్ద ధైర్యంలో ఉందన్నారు.

ఈ జాతీయ కార్యక్రమం హైదరాబాద్‌లో ప్రారంభం కావడం చాలా సముచితం.

దూరదృష్టి కలిగిన జాతీయ నాయకులు నిర్మించిన సంస్థల పునాదిపై ఈ నగరం ఎదిగింది అని తెలిపారు.

వ్యవసాయం గురించి మనం మాట్లాడినప్పుడు,

సంస్థాగత విప్లవం లేకుండా ఏ గ్రీన్ రేవల్యూషన్ కూడా సాధ్యం కాదని గుర్తు చేసుకోవాలి,

ఈ సత్యాన్ని అర్థం చేసుకున్న నాయకులు మన దేశానికి లభించటం ఒక వరం అని వివరించారు.

పండిట్ జవహర్లాల్ నెహ్రూ

"మిగతా అన్నీ ఆగొచ్చు, వ్యవసాయం ఆగకూడదు" అనే నమ్మకంతో

వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, సాగునీటి సంఘాలు, శాస్త్రీయ పరిశోధనా సంస్థలు

వంటి వ్యవస్థాగత నిర్మాణాన్ని సృష్టించారు అని తెలిపారు.

ఇందిరా గాంధీ

ముఖ్యంగా గ్రీన్ రేవల్యూషన్ కాలంలో ఆమె చూపిన ధైర్యం

రైతుకు భారత ప్రభుత్వ సంపూర్ణ అండ లభించేలా చేసిందన్నారు.

మన ప్రాంతానికి చెందిన డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు

ఉచిత విద్యుత్, గ్రామీణ ఆరోగ్య వసతులు, SHGs కు మద్దతు వంటి

రైతు–కేంద్రీకృత సంక్షేమ నమూనాతో దయ, అభివృద్ధి రెండూ కలిసిపోవచ్చని నిరూపించారు అన్నారు.

ఇవాళ నాబార్డ్ ఎదుట నిలుచుని చూస్తుంటే

భారత అభివృద్ధి కథలో పెద్ద భాగం అనేది

సంస్థలను నిర్మించిన కథ అని మరలా గుర్తొస్తుంది అన్నారు.

ఆ జాతి నిర్మాణ కాలంలో పుట్టి, శాంతిగా పనిచేస్తూ నిలిచిన గొప్ప సంస్థల్లో

నాబార్డ్ అత్యుత్తమమైనదిగా నిలిచింది అని డిప్యూటీ సీఎం తెలిపారు.

నాబార్డ్ ఎప్పుడూ ప్రచారం కోసం పోరాడిన సంస్థ కాదు

కానీ నాబార్డ్ లేకపోతే గ్రామీణ భారత్ ఇవాళ ఇలా ఉండేది కాదు అన్నారు.

%భూజం% ఆధునికీకరణ, సహకార సంస్థల బలోపేతం,

వ్యవసాయ డిజిటలైజేషన్, FPOలకు సుస్థిర శక్తి ఇవ్వడం

గ్రామీణ భారత పునరుద్ధరణ వెనుక ఉన్న నిశ్శబ్ద శక్తి నాబార్డ్ అని డిప్యూటీ సీఎం అభివర్ణించారు.

నిన్న ఎవరో నన్ను అడిగారు:

"సార్ నాబార్డ్ విజయ రహస్యం ఏమిటి?"

నేను నవ్వుతూ చెప్పాను:

"చాలా సింపుల్. వీళ్ళు డ్రామా చేయరు%ొ% డెలివర్ చేస్తారు." అని ఉదహరించారు.

ఈ సమ్మిట్ కూడా అదే ఆత్మను ప్రతిబింబిస్తోంది అన్నారు.

ఈ EARTH సమ్మిట్ కు తెలంగాణ రాష్ట్రం కేవలం ఆతిథ్యం ఇవ్వడం మాత్రమే కాదు

ఇన్నోవేషన్ సంకల్పంతో కలిసినప్పుడు గ్రామీణ మార్పు ఎలా సాధ్యమవుతుందో

సజీవ సాక్ష్యం కూడా అన్నారు.

గ్రామీణ భారతానికి డిజిటల్ హైవేల విషయానికొస్తే

T-Fiber ద్వారా 43,000 కి.మీ.కుపైగా డిజిటల్ బ్యాక్‌బోన్

దాదాపు ప్రతి గ్రామ పంచాయతీని కలుపుతోంది అని వివరించారు.

ఇది కేవలం బ్రాడ్‌బాండ్ కాదు

ఇది డిజిటల్ గౌరవం అన్నారు.

టెలిమెడిసిన్, రిమోట్ విద్య, ఈ–కామర్స్, ఆధునిక వ్యవసాయానికి ఇది శక్తి గా నిలుస్తుందని తెలిపారు.

వాతావరణ స్మార్ట్ వ్యవసాయం విషయానికొస్తే

పల్లెలో నీటిని ఆదా చేసే పద్ధతులతో,

పొలాల్లో కార్బన్ తగ్గించే చర్యలతో

భారతదేశంలోనే మొదటి గోల్డ్ స్టాండర్డ్ కార్బన్ క్రెడిట్స్ ను

పుడమి నాటే రైతులకు %ఖవశ్రీఖఅస్త్రుఖఖు% అందించిందనీ డిప్యూటీ సీఎం వివరించారు.

ఇందిరా మహిళా శక్తి పథకంలో

మహిళల SHGs సౌర వ్యాపారిణీలుగా మారుతున్నారు,

వారు చెప్పిన సరదా మాట:

"సార్ మునుపు వాన కోసం ప్రార్థించేవాళ్లం. ఇప్పుడు సూర్యకాంతి కోసం కూడా ప్రార్థిస్తాం!"

అదే నిజమైన సాధికారత అన్నారు.

గ్రామీణ ఫైనాన్స్ & ఫిన్‌టెక్ విషయానికొస్తే

డిజిటల్ క్రెడిట్, మొబైల్ పేమెంట్స్,

పంట నుండి మార్కెట్ వరకు ట్రేసబిలిటీ ఇవన్నీ ఏకీకృతం చేస్తున్నారు అని తెలిపారు.

మన MSME పాలసీలో

?100 కోట్లు 'యంత్రం ఫండ్', SC/ST, మహిళా పారిశ్రామికవేత్తలకు సబ్సిడీలు,

ప్రత్యేక కొనుగోలు రిజర్వేషన్లు ఉన్నాయి అని వివరించారు.

భవిష్యత్ నైపుణ్యాల గురించి ప్రస్తావించాల్సి వస్తే

AgriTech, FinTech, పునరుత్పాదక శక్తి రంగాల్లో స్కిల్ సెంటర్లు

2026 నాటికి 3 లక్షల యువతను నైపుణ్యవంతులను చేయడమే లక్ష్యం అన్నారు.

గ్రామీణ సంక్షేమమే లక్ష్యంగా విద్యుత్తు రంగం

2030 నాటికి 30% పునరుత్పాదక శక్తి లక్ష్యంగా రూఫ్‌టాప్ సోలార్, సోలార్ పంపులు, గ్రీన్ హైడ్రోజన్ పైలట్లు,

సమాజ ఆధారిత ఎనర్జీ ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నాం అన్నారు.

పండిట్ జవహర్లాల్ నెహ్రూ 20వ శతాబ్దానికి సంస్థలను నిర్మించారు,

అలాగే తెలంగాణ 21వ శతాబ్దానికి అనువైన సంస్థలను నిర్మిస్తోంది అన్నారు.

నాబార్డ్ ఇప్పుడు కేవలం వ్యవసాయానికి మద్దతు ఇవ్వడం కాదు



భవిష్యత్తు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మలుస్తోంది అని డిప్యూటీ సీఎం వివరించారు.

ONDC ద్వారా గ్రామీణ ఉత్పత్తిదారుల్ని డిజిటల్ మార్కెట్‌కు కలపడం

సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు మద్దతు

హైదరాబాద్‌లోని ఏకలవ్య ఫౌండేషన్ వంటి సంస్థలను ఆదివాసి సాధికారత కోసం ఆదరించడం

గ్రామీణ భారత్ మహోత్సవం వంటి జాతీయ ప్రదర్శనలు నిర్వహించడం

గ్రామీణ ఉత్పత్తులకు 'గ్రామీణ ట్యాగ్' ను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి అన్నారు.

ఇవి పథకాలు కావు.

సమగ్ర గ్రామీణ దృష్టికోణం విషయానికొస్తే

తెలంగాణలో మనం నిర్మిస్తున్న ప్రతిదీ

డిజిటల్ మౌలిక వసతులు, అగ్రిటెక్, ఫిన్‌టెక్, పునరుత్పాదక శక్తి, ఇన్క్యుబేషన్

ఇవి అన్నీ ఒకే దృష్టి వైపు సాగుతున్నాయి,

"గ్రామీణ వృద్ధి incremental కాకూడదు exponential కావాలి." అన్నారు.

డ్రోన్ల ఆధారిత పంట నిర్వహణ, AI మట్టి విశ్లేషణ, డిజిటల్ FPO ప్లాట్‌ఫారమ్‌లు

ఇవి ఇక విలాసాలు కావు.

భారత్ ఆహార భద్రత, వాతావరణ ప్రతిఘటనలో ప్రపంచాన్ని నడిపించాలంటే ఇవి అవసరాలు అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

ఈ సమ్మిట్ కోసం హైదరాబాద్‌ను ఎంచుకున్న నాబార్డ్‌కు హృదయపూర్వక అభినందనలు

పారంపర్యం, ఇన్నోవేషన్ కలిసి నడిచే నగరం ఇది అని వివరించారు.

నాబార్డ్ గ్రామీణ భారతానికి ఎప్పుడూ భాగస్వామి, మార్గదర్శి

కొన్నిసార్లు నిశ్శబ్దంగా కాపాడే దేవదూత అని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం నాబార్డ్‌తో

లబ్ధిదారుగా కాదు

నిజమైన సహచరుడిగా కలిసి పని చేస్తామని హామీ ఇస్తున్నాను అన్నారు.

వ్యవసాయం ఒక ఆర్థిక రంగం మాత్రమే కాదు.

అది భారతదేశపు మొదటి ఆత్మ అని డిప్యూటీ సీఎం అభివర్ణించారు.

సాంకేతికత ఈ ఆత్మకు శత్రువు కాదుమిత్రుడు,

నాబార్డ్ వంటి సంస్థలు దాని రక్షకులు అన్నారు.

మనమందరం కలిసే ముందుకు సాగుదాం

దయతో, ధైర్యంతో, మరియు భారత భవిష్యత్తుపై అపార విశ్వాసంతో చేయి చేయి కలిపి ముందుకు నడుద్దాం అని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నాబార్డ్ చైర్మన్ షాజీ, నాబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గోవర్ధన్ సింగ్ రావత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయాలి: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## ఫీల్డ్ లోనే కాదు వారంలో ఒక రోజు ఆఫీస్ లో ఉండాల్సిందే
## పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమీక్షా సమావేశం

అమరావతి: ప్రతీ కుటుంబం నుంచి ఒక్కో పారిశ్రామిక వేత్తను తయారు చేసే విధంగా అధికార యంత్రాంగం పని చేయాలని, ప్రజలను చైతన్య పరిచి, పారిశ్రామిక రంగంపై అవగాహన కల్పించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామిాణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దిశా నిర్దేశం చేసారు. గురువారం సచివాలయంలోని రెండవ బ్లాక్ లో ఉన్న సమావేశ మందిరంలో, పరిశ్రమల శాఖ అధికారులు, 26 జిల్లాల జెనరల్ మేనేజర్ లతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆలోచనకు తగ్గట్టుగా, వారి లక్ష్యానికి అనుగుణంగా క్షేత్ర స్థాయిలో పని చేయాలని సూచించారు. ప్రతీ కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త అనే నినాదాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని కోరారు. క్షేత్ర స్థాయిలో రీజనల్ మీటింగ్స్ పెట్టి, అవగాహన పెంచే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

క్షేత్ర స్థాయి సిబ్బందికి తగిన శిక్షణ కూడా ఇచ్చే విధంగా, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు అనుసంధానం చేసి పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన చేయూతను ఇచ్చి, ఆలోచన నుంచి ఆచరణ వరకు పెట్టుబడిదారులకు సహకరించాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక ప్రోత్సాహకాలకు సంబంధించిన విషయాలపై అధికారులు అందరికి స్పష్టమైన అవగాహన ఉండాలని, అలా ఉన్నప్పుడే, పెట్టుబడులు పెట్టాలని ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు అవసరమైన సమాచారం, ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రోత్సాహం అందుతుందని మంత్రి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, క్షేత్ర స్థాయిలో ప్రతీ ఒక్క వ్యవస్థను గాడిలో పెట్టడం జరిగిందన్నారు. అవసరమైన మానవ వనరులను, మౌలిక సదుపాయాలను పరిశ్రమల అభివృద్ధికి ఇవ్వడం జరిగిందని తెలిపిన మంత్రి, శిక్షణ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ విషయంలో ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకోవాలని, హబ్ సేవలను సమర్థవంతంగా వాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారానికి ఒక రోజు.. ఖచ్చితంగా సిబ్బంది అందరూ ఆఫీస్ లో ఉండాల్సి ఉంటుందని, ఫీల్డ్ వర్క్ పైనే కాదు ఆఫీసుల్లో జరిగే కార్యకలాపాల మీద దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతీ రోజు ఎవరో ఒక అధికారి కార్యాలయాల్లో అందుబాటులో ఉండి, ఔత్సాహికులకు అవసరమైన సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. పారిశ్రామిక పార్కుల్లో ఏర్పాటు కాబోయే పరిశ్రమలపై అందరూ దృష్టి సారించాలన్నారు. ప్రతీ వారంలో, శనివారం అధికారులు అందరూ అందుబాటులో ఉండాల్సిందేనని, రెండవ శనివారం మినహాయింపు ఉంటుందన్నారు. పారిశ్రామిక వేత్తలను, రిసీవ్ చేసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలని, వాళ్లకు కావాల్సిన సహకారం ఇవ్వాలని సూచించారు. రుణ సదుపాయాలతో పాటుగా అనుమతుల విషయంలో అధికారులు అందుబాటులో ఉండి వివరించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే కార్యక్రమాలపై అధికారులు అందరూ అవగాహన పెంచుకోవాల్సి ఉంటుందని, మారుతున్న పారిశ్రామిక విధానాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఎక్కువ పరిశ్రమలు రావాలి అంటే మనం మరింత ఉత్సాహంగా పని చేయాలని సూచించారు. ఆచరణలో ప్రభుత్వానికి ఎదురయ్యే సవాళ్ళను పరిష్కరించేందుకు అవసరమైన మౌలిక వసతులు, మానవ వనరులను ఇచ్చేందుకు ప్రభుత్వం పని చేస్తుందని, అందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, అందుకు తగిన కార్యాచరణ రూపొందించి ముందుకు తీసుకు వెళ్లాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు.

ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ కార్యదర్శి డా. ఎన్. యువరాజ్, డైరెక్టర్ శుభమ్ బన్సాల్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొనగా, 26 జిల్లాల ఉన్నతాధికారులు వర్చువల్ గా హాజరయ్యారు.

# అర్బన్ నక్సలైట్లు కోట్లు సంపాదిస్తున్నారు: బండి

హైదరాబాద్ నవంబర్ 20 : అర్బన్ నక్సలైట్లు చిన్న పిల్లలు తుపాకులు పట్టుకొని అడవులకు వెళ్లమని రెచ్చగొడుతున్నారని బిజెపి కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. అర్బన్ నక్సలైట్లు పట్టణాల్లో ఎసి గదుల్లో కూర్చుని ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కార్లలో తిరుగుతూ సొంత పైరవీలు చేసుకుంటూ కోట్లు సంపాదిస్తున్నారని, అర్బన్ నక్సలైట్లు తమ మాటలతో యువతను, మిగతా వారిని లొంగిపోవాలని చెప్పకుండా రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధిని అడవుల్లో ఉన్నవారు కూడా గ్రహించారని, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రాసిక్యూషన్ కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అనుమతిపై ఇప్పుడు కాంగ్రెస్ ఏం చెప్తుందని బండి ప్రశ్నించారు. బిఆర్ఎస్, బిజెపి ఒకటే అని విమర్శించిన సిఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు ఏం మాట్లాడతారని, ఇన్నాళ్లు గవర్నర్ అనుమతి ఇవ్వొద్దనే సిఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని ధ్వజమెత్తారు. గవర్నర్ అనుమతి ఇచ్చారు కదా అని ఇప్పుడు సిఎం ఏం చేస్తారో చూడాలని అన్నారు. అవినీతిపరుల ఆస్తుల జప్తు చేస్తానని గతంలో రేవంత్ రెడ్డి అన్నారని బండిసంజయ్ పేర్కొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ పై టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ కేసు

## కొట్టివేసిన హైకోర్టు

### హైదరాబాద్ కేంద్ర మంత్రి బండి సంజయ్ పై టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ కేసు ను హైకోర్టు కొట్టివేసింది.



పూర్తి నిరాధారమైన కేసుగా తోసిపుచ్చింది. ఉదయం 9 గంటలకు హిందీ పరీక్ష అయితే..అర్ధరాత్రి పోలీసులు బండి సంజయ్ పై కేసు పెట్టి అరెస్ట్ చేసారు. అపపుఉ దాదాపు రెండు గంటలపాటు పోలీసులు, కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. మరుసటి బండి సంజయ్ అత్తమ్మ కర్మకాండ కార్యక్రమాలున్నాయని చెప్పినా వినలేదని బండి సంజయ్ ఆరోపించారు. ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడని కూడా చూడకుండా అమానుషంగా వ్యవహరించారని అన్నారు. ఆర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కరీంనగర్, సిద్దిపేట, వరంగల్ జిల్లాల్లోని అనేక పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పారని అన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కు దిగారు. తరువాత పోలీసులు అయనను బొమ్మల రామారం పోలీస్ స్టేషన్ లో ఉంచారు. బండి సంజయ్ అక్రమ అరెస్ట్ పై అప్పట్లోనే అమిత్ షా, నడ్డా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో బీజేపీ శ్రేణులు సంబురాలు జరిపారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బండి సంజయ్ పై ద్వేషంతో అకారణంగా కేసులు పెట్టి వేధించింది. హైకోర్టు తీర్పు బీఆర్ఎస్ కు చెంప పెట్టని పార్టీ నేతలు అన్నారు. .

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ తప్పదా

విశాఖపట్టణం నవంబర్ 20, ఆంధ్రప్రదేశ్ లో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం మరోసారి తెరపైకి వస్తోంది. ఎన్ని వేల కోట్లు తెచ్చి పోసినా లాభాలు రాకుండా తెల్లఏనుగులా మారితే ఎంత కాలం అని భరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా వ్యాఖ్యానించడం చర్చనీయాంశమవుతోంది. సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ముగింపు సమయంలో మీడియాతో మాట్లాడిన చంద్రబాబు, ప్లాంట్‌ను 'వైట్ ఎలిఫెంట్' అని, ఉద్యోగులు 'ఇంట్లో కూర్చొని జీతాలు తీసుకుంటున్నారు' అని విమర్శించారు. "ప్రభుత్వం ఎప్పటికీ డబ్బు ఇస్తుందా? ఉద్యోగులు కష్టపడి పని చేసి లాభాలు తెచ్చి, ప్రైవేటీకరణకు అడ్డుకట్ట వేయాలి" అని అన్నారు. ఈ మాటలు ప్రైవేటీకరణకు ముందస్తు సంకేతమా అనే చర్చకు కారణమయ్యాయి.వైజాగ్ స్టీల్ ప్లాంట్ గత కొన్ని సంవత్సరాలుగా నష్టాల్లో మునిగిపోయింది. 2024లో రూ.4,000 కోట్లు నష్టం వచ్చింది. కేంద్రం ఫిబ్రవరి 2025లో రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించింది. ప్రైవేటీకరణ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసి ఆపేసింది. కేంద్రం రఇచ్?చన ప్యాకేజీతో ప్లాంట్ బతికిందని ఇక ప్రైవేటీకరణ లే లేనట్లేనన్నారు. కానీ ఆ తర్వాత కూడా స్టీల్ ప్లాంట్ పరిస్థితి మెరుగుపడలేదు. ఉద్యోగులు పని చేయడం లేదన్న నివేదికలు ఉండటంతోనే చంద్రబాబు ఇలా వ్యాఖ్యానించారని చెబుతున్నారు. ఆ అనుమానాలను నిజం చేస్తూ.. ఉత్పత్తి ఆధారితంగా జీతాలు చెల్లిస్తామన్న ఉత్తర్వులు స్టీల్ ప్లాంట్ యాజమాన్యం జారీ చేసింది. నవంబర్ జీతాలు ప్రొడక్షన్ టార్గెట్‌లకు లింక్ చేశారు. ఇది ఉద్యోగుల్లో భయాన్ని మరింత పెంచింది.చంద్రబాబు ప్లాంట్‌ను ప్రొఫెషనల్‌గా నడపాలని కోరుతున్నారు. ఉద్యోగులు కష్టపడాలని చెప్పడం మేనేజ్‌మెంట్ సంస్కరణలకు సంకేతం అనుకోవచ్చు. కేంద్ర ప్యాకేజీతో ప్రైవేటీకరణ ఆగిపోయింది కానీ.. ఎలా ఎప్పటికీ గాడిన పడకుండా.. నష్టాలు వస్తూంటే..ఎప్పటికప్పుడు నిధఉలు తెచ్చి పూడుస్తారని అర్థం కాదని చంద్రబాబు నేరుగా చెబుతున్నారు. ప్రైవేటు కంపెనీలు పెద్ద ఎత్తున లాభాలు సంపాదిస్తూంటే అన్ని వనరులు ఉండి కూడా ఎందుకు స్టీల్ ప్లాంట్ కు లాభాలు రావడం లేదని చంద్రబాబు ప్రశ్నిస్తున్నారు. అయితే చంద్రబాబు మాటల్ని విపక్షాలు, యూనియన్లు దీన్ని 'ప్రైవేటీకరణకు మార్గం'గా చూస్తున్నాయి. ప్లాంట్‌కు క్యాప్టివ్ మైన్స్ లేకపోవడం వల్లే నష్టాలు వస్తున్నాయని వారంటున్నారు. వాలంటరీ రిటైర్మెంట్ స్కీమ్ ఉద్యోగులను తొలగించాలనే ప్లాన్ కూడా చేస్తున్నారని ఉద్యోగ సంఘాలు అనుమానిస్తున్నాయి. ప్లాంట్ లాభాల్లోకి వస్తే మాత్రమే ప్రైవేటీకరణ ఆగుతుందన్నట్లుగా చంద్రబాబు మాటలు ఉన్నాయి. అదే పనిగా నష్టాలు వస్తూంటే.. కేంద్రం కూడా నిధులు ఇవ్వదు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ లక్షన్నర కోట్లతో ప్లాంట్ పెట్టేందుకు ముందుకు వస్తోంది. ఆ కంపెనీ పూర్తి స్థాయి ప్రైవేటు కంపెనీ. ఆ కంపెనీ వస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ కు మరిన్ని సమస్యలు వస్తాయని భావిస్తున్నారు. ఆ కంపెనీ కోసం స్టీల్ ప్లాంట్ ను నిర్వీర్యం చేస్తారన్న అనుమానాలు కొంత మంది లో వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి సమయంలో ఉద్యోగులు కష్టపడి పని చేసి లాభాల్లోకి తీసుకు వస్తే.. అప్పుడు ఏమీ చేయలేరని అంటున్నారు. ఇప్పుడు స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవాలంటే అది ఉద్యోగుల్లో చేతుల్లోనే ఉందంటున్నారు.

# పరకామణి కేసు

## టార్గెట్ కరణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డేనా

తిరుమల, నవంబర్ 20, రెండు కీలక కేసులు. వాటి చుట్టే రచ్చ. తిరుమల శ్రీవారి కొండంత రాజకీయం. అటు పరకామణి చోరీ కేసు..ఇటు కల్తీ నెయ్యి ఇష్యూ..రెండూ పీక్ లెవల్‌కు చేరుకున్నాయి. ఎన్నికలకు ముందు పరకామణి వివాదం రచ్చకెక్కితే..ఎలక్షన్ అయిపోయాక కల్తీ నెయ్యి ఎపిసోడ్ కాక రేపుతూ వస్తోంది. ఫైనల్‌గా రెండు కీలక కేసుల్లో దర్యాప్తు నెక్స్ట్ లెవల్‌కు చేరుకుంటోంది. పరకామణి చోరీ కేసు జఠిలం అవుతోందా? కల్తీ నెయ్యి కేసు లాస్ట్ స్టేజ్‌లో ఉందా? ఈ రెండు కేసుల్లో ఆ ఇద్దరే టార్గెట్టా?రెండు కీలక కేసుల చుట్టూ కొండంత వివాదం అవుతోంది. అసలే కోట్లాది మంది భక్తులు విశ్వసించే తిరుమల శ్రీవారికి సంబంధించిన ఇష్యూస్. ఒకటి పరకామణి చోరీ కేసు. రెండోది కల్తీ నెయ్యి ఘటన. పరకామణి చోరీ కేసు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే పెద్ద వివాదం అయింది. అప్పట్లో అది సెటిల్ అయినా లేటెస్ట్‌గా మూడు నెలల నుంచి పెద్ద చర్చగా కొనసాగుతోంది. పరకామణి చోరీ చేసిన వ్యక్తి ఆస్తుల జప్తు..అతని ఆస్తులపై ఏసీబీ దర్యాప్తు ఇలా రోజుకో డెవలప్‌మెంట్ జరుగుతుండగానే..సాక్షి సీఐ సతీష్ మృతి చెందడంతో కేసు కొత్త టర్న్ తీసుకున్నట్లు అటు సతీష్‌ది ఆత్మహత్య అని వైసీపీ..హత్య అని టీడీపీ డైలాగ్ వార్‌కు దిగుతున్నాయి. టీడీపీ ఓ అడుగు ముందుకేసి వైసీపీ నేతలు భూమన కరుణాకర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డే..సతీష్‌ను చంపించారని కూడా ఆరోపిస్తోంది. ఇంకా పోలీస్ దర్యాప్తు కొనసాగుతుండగానే..సతీష్ డెత్ మిస్టరీ చుట్టూ రాజకీయం రంకెల్లు వేస్తోంది.మరోవైపు పరకామణి చోరీ కేసులో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. విచారణకు హాజరయ్యేందుకు వెళ్తుండగా సీఐ సతీష్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో..ఈ కేసులో నిందితుడు రవికుమార్‌తో పాటు సాక్షులకు భద్రత కల్పించాలని హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణి చోరీ కేసు విచారణ ముగిసే వరకు సాక్ష్యులకు ప్రొటెక్షన్ ఇవ్వాలని ఆర్డర్స్ ఇచ్చింది న్యాయస్థానం. అయితే వైసీపీ నేత భూమన కరుణాకరెడ్డి టార్గెట్‌గానే పరకామణి కేసు కొనసాగుతోందన్న టాక్ వినిపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి..టీటీడీ పనితీరు బాలేదంటూ పదేపదే మీడియా ముందు వాలిపోతూ ఆరోపణలు, విమర్శలు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే గోశాల, విష్ణుమూర్తి విగ్రహం ఇష్యూలో భూమన టీటీడీపై సీరియస్ అలిగేషన్స్ చేశారు. ఆ తర్వాత ఆయనపై కేసులు, నోటీసులు, విచారణ అంటూ హడావుడి నడిచింది.అయితే భూమన ఛైర్మన్‌గా ఉన్న సమయంలోనే పరకామణి కేసును ప్రైవేటు సెటిల్‌మెంట్ చేశారని..నిందితుడు రవికుమార్ ఆస్తుల విషయంలో ఏదో గోల్‌మాల్ ఉందన్న ఆరోపణలు వ్యక్తం చేస్తోంది టీడీపీ. ఈ క్రమంలోనే సతీష్‌ది ఆత్మహత్య అంటూ భూమన చేసిన వ్యాఖ్యలను కూడా టీడీపీ అస్త్రంగా వాడుకుంటుంది. సతీష్‌ది హత్యా? ఆత్మహత్యా? లేక ఆకస్మిక మరణమా అని పోలీసులు తేల్చకముందే ఆత్మహత్య అని భూమన ఎలా చెప్పగలుగుతున్నారని ప్రశ్నిస్తోంది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కూడా పరకామణి కేసుపై రియాక్ట్ అయ్యారు. పరకామణి కేసును నిష్పక్షపాతంగా విచారించాలని ప్రభుత్వానికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు.ఇక తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంపై కూడా ఇప్పటికీ తీవ్ర దుమారం నడుస్తూనే ఉంది. గత ఎన్నికల తర్వాత వెలుగులోకి వచ్చిన కల్తీ నెయ్యి కేసు ఇప్పటికీ కాక రేపుతోంది. ఇప్పటికే వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ అప్పన్న అరెస్ట్ అయ్యాడు. ఆయనను కస్టడీకి తీసుకుని సిట్ విచారించింది. వైవీతో సంబంధం ఎలా ఏర్పడింది? తిరుమల వ్యవహారాలతో మీకేం పని? అంటూ ఆరా తీసినట్లు తెలుస్తోంది. అప్పన్న బ్యాంకు ఖాతాలో రూ. 4.69 కోట్లు ఎలా జమయ్యాయని ప్రశ్నించినట్లు టాక్.తిరుమలకు నెయ్యి సప్లై..ఆర్డర్స్..వాటితో వైవీ సుబ్బారెడ్డికి ఏమైనా ప్రమేయం ఉందా అని కూపీ లాగారాట. ఇక ఇప్పటికే అప్పటి టీటీడీ ఈవో ధర్మారెడ్డిని సిట్ విచారించింది. ఈ క్రమంలోనే వైవీ సుబ్బారెడ్డికి కూడా సిట్ నోటీసులు ఇచ్చింది. అనారోగ్యంగా ఉన్నట్లు వైవీ.. అధికారులకు ఇన్ఫామ్ చేయడంతో..సిట్ అధికారులు హైదరాబాద్‌లోని ఆయన ఇంటికే వెళ్లి విచారించాలని నిర్ణయించారు. సిట్ విచారణలో వైవీ సుబ్బారెడ్డి ఏం చెప్పబోతున్నారు? ఆయన పీఏ చెప్పిన విషయాలపై సిట్ ఎలాంటి ప్రశ్నలు వేయనుందనే ఉత్కంఠ కొనసాగుతోంది. సిట్ విచారణలో వైవీ సుబ్బారెడ్డి పాత్ర ఉందని తేలితే మాత్రం ఈ కేసులో సంచలనాలు పక్కా. కల్తీ నెయ్యి వివాదంపై ఇప్పటికే కూటమి, వైసీపీ మధ్య మాటల యుద్ధం సాగుతోంది.అయితే అటు పరకామణి కేసులో భూమన..ఇటు కల్తీ నెయ్యి కేసులో వైవీ సుబ్బారెడ్డి అలిగేషన్స్ ఎదుర్కొంటుండటం వైసీపీకి హెడెక్‌గా మారింది. పైగా ఈ ఇద్దరు నేతలు వైసీపీ అధినేతకు జగన్‌కు సన్నిహితులు. వైవీ సుబ్బారెడ్డి అయితే జగన్‌కు బాబాయ్ అవుతారు. ఈ ఇద్దరిని కార్నర్ చేసి..జగన్‌ను ఇరకాటంలో పెట్టేందుకు కూటమి స్కెచ్ వేస్తోందన్న టాక్ వినిపిస్తోంది. పరకామణి కేసు..ఇటు కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో రాబోయే రోజుల్లో ఎలాంటి డెవలప్‌మెంట్స్ ఉంటాయో చూడాలి.

# జగన్ కంచుకోటలో మౌనరాగం...

కడప నవంబర్ 20, జగన్ సొంత ఇలాకా. ఒకప్పుడు వైసీపీదే హవా. గత ఎన్నికల నుంచి సీన్ మారిపోయింది. తొలి గడప కడపలో టీడీపీ సత్తా చాటుతూ వస్తోంది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ బై ఎలక్షన్‌లో కూడా వైసీపీ పట్టు నిలుపుకోలేకపోయింది. ఇక ఓటమి తర్వాత ఫ్యాన్ పార్టీ లీడర్లంతా గప్ చుప్ అయ్యారట. ఒకరిద్దరు నేతలు తప్ప..మిగతా లీడర్లు అంతా సైలెంట్‌గానే ఉండిపోతున్నారట. జగన్ కంచుకోటలో నేతల మౌనరాగమెందుకు? మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలను గాలికి వదిలేస్తే క్యాడర్ పరిస్థితి ఏంటివైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సొంత జిల్లా కడప. రాష్ట్రమంతా ఒకఎత్తు.. కడప మాత్రం జగన్‌కు చాలా స్పెషల్. ఎందుకంటే అది ఆయన రాజకీయ క్షేత్రం. తాతలు, తండ్రుల కాలం నుంచి ఆధిపత్యం చలాయించిన ప్రాంతం. అధికారం ఉన్నా లేకున్నా జగన్ ఫ్యామిలీ, ఆయన అనుచరవర్గం గుప్పెట్లోనే ఉండేది కడప జిల్లా. కానీ గత ఎన్నికల్లో పవర్ పోయినప్పటి నుంచి పరిస్థితి మారిపోయింది. 2024లో ఓటమి తర్వాత..ఒకరిద్దరు మినహా కడప జిల్లాలోని మిగతా వైసీపీ లీడర్లంతా సైలెంట్‌గా ఉండిపోతున్నారట.అపొజిషన్ పార్టీ నేతలు కావాలనే సైలెంట్‌గా ఉంటున్నారా? లేక ఇప్పుడు లైమ్‌లైట్‌లో ఉండొద్దనే మౌనంగా ఉండిపోతున్నారా అన్న చర్చ జరుగుతోంది. ఉమ్మడి కడప జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 2014 నుంచి 2019 వరకు కడప జిల్లాలో మెజార్టీ స్థానాలు వైసీపీ ఖాతాలోనే ఉండేవి. 2014 ఎన్నికల్లో ఒక్క రాజంపేట మినహా అన్నింటా వైసిపి గెలిచింది. ఇక 2019 లో జిల్లా అంతా ఫ్యాన్ పార్టీ క్లీన్ స్వీప్. 2024లో ఉమ్మడి కడప జిల్లాలో మూడు సీట్లు మాత్రమే గెలిచింది వైసీపీ.సొంత జిల్లాలో ఓటమి కంటే నేతలు తన వెంట నిలబడకపోవడం జగన్‌కు నచ్చడం లేదట. పవర్‌లో ఉన్నప్పుడు అన్నీ అనుభవించి అధికారం కోల్పోగానే జిల్లా నేతలు పార్టీని గాలికొదిలేశారని క్యాడర్ గగ్గోలు పెడుతోంది. నడిపించే నేతల కోసం నియోజకవర్గాల్లోని క్యాడర్ ఆశతో ఎదురుచూస్తున్నారట.

కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తోంది. అయినా వైసీపీ అలర్ట్ అవ్వట్లేదన్న ఆరోపణలు సొంత పార్టీలో బలంగా వినిపిస్తున్నాయి.ఈ మధ్యే కడప జిల్లా అధ్యక్షుడిగా నియమించబడ్డ జగన్ మేనమామ రవీంద్రరెడ్డి, వెంపల్లి సతీష్ రెడ్డి మీడియాలో హడావుడికే సరిపోతున్నారట. ఇక కాంట్రవర్సీ కామెంట్స్‌తో అప్పుడప్పుడు ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి లైమ్‌లైట్‌లో ఉండే ప్లాన్ చేస్తున్నారట. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నా జమ్మలమడుగు వైసీపీ ఇంచార్జ్ ఎవరో తెగకపోవడంతో అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారట. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తాను జగన్ దగ్గర ఎక్కువ కనిపిస్తూ సొంత పనులతో బిజీగా మారారని అంటున్నారు.మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి వయోభారంతో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. రాజంపేట ఎమ్మెల్యే ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి కబ్జా ఆరోపణలు ఫేస్ చేస్తూ సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధా యాక్టీవ్‌గా పని చేయాలనుకంటున్నా లోకల్ పాలిటిక్స్ ఆమెకు హెడెక్‌గా మారాయట. ఇక రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఇద్దరూ జగన్‌కు మంచి ఫ్రెండ్స్. ఈ ఇద్దరు నేతలు ఔట్ ఆఫ్ స్టేషన్ అన్నట్లుగానే ఉంటున్నారట.

ఇక పులివెందుల వ్యవహారాలు ఎంపీ అవినాశ్, జగన్ కనుసన్నల్లోనే నడుస్తున్నాయి.ఒక్కో నేత తీరు ఒక్కో రకంగా ఉండటంతో జిల్లా క్యాడర్ అయోమయంలో పడిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎన్నికలు దగ్గర పడుతున్న టైమ్‌లో నేతలు మౌనంగా అధినేతకు భారంగా మారిందట. ఇలాగే కొనసాగితే రాబోయే స్థానిక ఎన్నికల్లో మరోమారు ఫ్యాన్ పార్టీ పేలవమైనా ప్రదర్శన ఖాయమని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారట. జిల్లాలో పార్టీని కాపాడాలని నేరుగా జగన్‌ను కలుస్తున్నారట లోకల్ లీడర్లు. కాస్త టైమ్ ప్లీజ్ అని జగన్ కార్యకర్తలను ఓదార్చే పని పెట్టుకున్నట్టు టాక్. లోకల్ దంగల్ స్టార్ట్ అయ్యేలోగా ఫ్యాన్‌కు రిపేర్ చేస్తారా లేదా చూడాలి.

# హ్యాపినెస్ట్ హోమ్ మళ్లీ ప్రారంభం

విజయవాడ, నవంబర్ 20, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఐదేళ్లపాటు నిలిచిపోయిన మెగా రెసిడెన్షియల్ ప్రాజెక్టు "హ్యాపీనెస్ట్"కు ముందడుగు పడింది. రాజధాని నిర్మాణంపై కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధతో ఈ పనులు ఊపందుకోనున్నాయి. సీఆర్డీఏ అధికారులు ఇచ్చిన తాజా వివరాల ప్రకారం, ఈ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమాలు వచ్చే సంవత్సరం జనవరి నుంచి జెట్ స్పీడ్‌లో ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే అక్టోబర్ 2025 నాటికే పైల్ ఫౌండేషన్ పనులు పూర్తయ్యాయి, మెయిన్ స్ట్రక్చర్ నిర్మాణానికి పునాదులు పడ్డాయి.హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు చరిత్రను పరిశీలిస్తే, 2017-18 కాలంలో ప్రకటించారు. అప్పట్లో మధ్యతరగతి ప్రజలకు అత్యంత అద్భుతమైన అవకాశం కావడంతో, ఈ ఫ్లాట్లు "హాట్ కేకుల్లా" అమ్ముడుపోయాయి. భారీగా దరఖాస్తుదారులు దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి వచ్చి కూడా ఈ ఫ్లాట్లను సొంతం చేసుకోవడానికి ఉత్సాహపడ్డారు. అయితే, 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజధాని స్థితిపై అనిశ్చితి నెలకొనడంతో ప్రాజెక్టు పూర్తిగా నిలిచిపోయింది. నాటి ప్రభుత్వం దరఖాస్తుదారుల సొమ్ము తిరిగి ఇచ్చేయాలని నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం రాకతో మళ్లీ మొదలు
2024 నవంబర్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు పునరుజ్జీవనం పోసుకుంది. పాత ప్రాజెక్టును కొనసాగించాలని నిర్ణయం తీసుకున్న సీఆర్డీఏ... ఎన్‌సీసీ సంస్థకు నిర్మాణ బాధ్యతలు అప్పగించింది. దీంతో దరఖాస్తుదారుల ఆశలు మళ్లీ చిగురించాయి.

ప్రాజెక్టు పరిధి: వివరాలు ఏంటి?

హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు దాదాపు 15 ఎకరాల (14.46 ఎకరాలు) విస్తీర్ణంలో నిర్మితమవుతోంది. ఇది సుమారు ?930 కోట్ల నుంచి ?985 కోట్ల అంచనా వ్యయంతో కూడిన నిర్మాణం.

? మొత్తం టవర్లు: 12 టవర్లు.

? అంతస్తులు: ప్రతి టవర్‌లో జీ+18 అంతస్తులు (గ్రౌండ్ ఫ్లోర్ + 18 ఎత్తువైన అంతస్తులు). కొన్ని చోట్ల జీ+19 అంతస్తులుగా కూడా ఉన్నాయి.

? మొత్తం ఫ్లాట్లు: 1,200 ఫ్లాట్లు.

ఫ్లాట్‌ల రకాలు: సింగిల్ బెడ్‌రూమ్, డబుల్ బెడ్‌రూమ్, ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లు అందుబాటులో ఉన్నాయి.

వివిధ బడ్జెట్‌లలో అందుబాటులో ధరలు

ఈ ప్రాజెక్టు విభిన్న బడ్జెట్‌ల వ్యక్తులకోసం ఏర్పాటు చేశారు. ధరల వివరాలను సీఆర్డీఏ స్పష్టం చేసింది:

ఫ్లాట్ రకం ధర రేంజ్ ని ర్మా ణ వివరాలు

సింగిల్ బెడ్‌రూమ్ రూ.60 లక్షలు నుంచి నిర్ణయించాల్సి ఉంది

డబుల్ బెడ్‌రూమ్ రూ.80 లక్షలు నుంచి రూ.1 కోటీ వరకు నిర్ణయించాల్సి ఉంది

ట్రిపుల్ బెడ్‌రూమ్‌రూ.1 కోటీ నుంచి రూ.1.30 కోటీ వరకు చ ద ర పు అ డు గు కు రూ. 4,751 చొప్పున

ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లను చదరపు అడుగుకు రూ.4,751 చొప్పున విక్రయిస్తున్నారు. అమరావతి వంటి ప్రీమియం లొకేషన్‌లో, అందునా రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు సమీపంలో, ఈ ధరలు స్థిరమైన నివాసాన్ని అందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు. నిర్మాణ కార్యక్రమాలు కేవలం నివాసాలకే పరిమితం కాలేదు. వచ్చే సంవత్సరం మార్చి నాటికి సెక్రటేరియట్, మంత్రుల కేబిన్‌లు, విభాగ కార్యాలయాలు పూర్తి చేయాలని ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు నిర్దేశించారు.

? ఐఎస్ సీనియర్ అధికారుల టవర్‌లు వేగంగా నిర్మిస్తున్నారు.

? మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్యాంపు కార్యాలయాలు దాదాపు పూర్తయ్యాయి.

? జడ్జీ రెసిడెన్సెస్ కూడా పూర్తి కావస్తున్నాయి.

ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల తరలింపుతో, అమరావతిలో వెంటనే నివాసాల అవసరం పెరగడం ఖాయం. సరిగ్గా ఈ సమయంలోనే 1,200 హ్యాపీనెస్ట్ ఫ్లాట్‌ల నిర్మాణం "జెట్ స్పీడ్"లో పూర్తి చేసి అందించాలని ప్రభుత్వం చూస్తోంది.

# కామ్ గా మారిన గీత...

కాకినాడ, నవంబర్ 20, వైసీపీ నేత వంగా గీత ఎందుకో యాక్టివ్ గా లేరు. ఫైర్ బ్రాండ్ గా ముద్రపడిన వంగా గీత ఇప్పుడు రాజకీయంగా కామ్ అయిపోయారు. గత ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అక్కడ పవన్ కల్యాణ్ బరిలో ఉండటంతో వంగా గీతను పిఠాపురం ప్రజలు ఆదరించలేదు. నాడు ముఖ్యమంత్రి హోదాలో జగన్ తాము అధికారంలోకి వస్తే వంగా గీతను ఉప ముఖ్యమంత్రి పదవిని కూడా చేస్తానని హామీ ఇచ్చినా వర్క్ అవుట్ కాలేదు. 2024 ఎన్నికల్లో దారుణ ఓటమి తర్వాత వంగా గీత పెద్దగా కనిపించడం లేదు. అప్పడప్పుడు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం మినహా పూర్తిస్థాయిలో యాక్టివ్ గా లేరన్నది వాస్తవం. 2019 ఎన్నికల్లో వంగా గీత కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఐదేళ్లు బాగానే ఉన్నారు. అయితే ఆమెకు పార్లమెంటు కంటే శాసనసభలోకి ప్రవేశించాలన్న మక్కువే ఎక్కువ ఉంది. జగన్ కూడా పిఠాపురం నియోజకవర్గం కేటాయించడంతో పవన్ కల్యాణ్ తో హోరా హోరీ పోరాడారు. కానీ అవతల ఉన్నది పవన్ కల్యాణ్ కావడం, ఆయన అభిమానులు,సామాజికవర్గం ఓటర్లు పవన్ కు పక్కాగా ఓటేయడంతో వంగా గీత దారుణంగా ఓటమి పాలయ్యారు. ఇక పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గాన్ని తన అడ్డాగా మార్చుకున్నారు. ఆయన వచ్చే ప్రతి ఎన్నికల్లోనూ పిఠాపురం నుంచి బరిలోకి దిగుతారు.. పవన్ కల్యాణ్ పై పోటీ చేసి గెలుపొందడం కష్టమేనని భావిస్తున్న వంగా గీత తనకు వేరే నియోజకవర్గాన్ని అప్పగిస్తే బాగుంటుందన్నఅభిప్రాయంలో ఉన్నట్లు కనపడుతుంది. ఇక్కడ మళ్లీ పవన్ పై పోటీ చేసినా గెలుపు అనేది చాలా వరకూ కష్టమే కావడంతో ఆమె మరొక నియోజకవర్గానికి షిఫ్ట్ అవ్వాలని భావిస్తున్నారు. కానీ జగన్ నుంచి ఇప్పటి వరకూ దీనిపై క్లారిటీ రాకపోవడంతో వంగా గీత యాక్టివ్ గా లేరంటున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి తాను తప్పు చేశానా? అన్న అంతర్మథనంలో వంగా గీత ఉన్నట్లు తెలుస్తోంది. వంగా గీత పిఠాపురంలోనూ పెద్దగా యాక్టివ్ గా లేకపోవడానికి ఇదే ప్రధాన కారణమని చెబుతున్నారు.

## హెల్మెట్ ధరించు.. స్వీట్ తిను.

కర్లపాలెం సహజంగా రోడ్డు మీద హెల్మెట్ పెట్టుకుని వెళ్లే వాహనదారులను ఆపి ఎవరు స్వీట్లు పెట్టరు. కానీ గురువారం కర్లపాలెం పోలీసులు సత్యవతి పేట వద్ద రహదారి నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ పెట్టుకుని ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిని ఆపి వారికి మిఠాయిలు తినిపించి ఎంతో మందికి ఆదర్శంగా ఉంటున్నందుకు అభినందించారు. అదేవిధంగా హెల్మెట్ ధరించని వారిని ఆపి హెల్మెట్ ధరించకపోతే కలిగే నష్టాలను వివరిస్తూ వారికి ఫైన్ విధించారు. మొత్తం మీద పోలీసులు వాహనదారులకు స్వీట్ పెట్టడం పట్ల వాహనదారులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కర్లపాలెం ఎస్సై రవీంద్ర మాట్లాడుతూ రహదారి నియమాలను పాటించేవారిని తాము ఎప్పుడు గౌరవిస్తామని, అలాంటి వారి నోరు తీపి చేస్తే మరో 10 మంది పాటిస్తారని ఉద్దేశం అన్నారు. మొత్తం మీద హెల్మెట్ పెట్టుకున్న వారికి నోట్లోకి స్వీట్ వచ్చింది. పెట్టుకొని వారికి ఫైన్ వచ్చింది.

# వాసిరెడ్డికి దారేదీ...

## మూసుకుపోయిన దారులు

విజయవాడ, నవంబర్ 20, వైసీపీ నుంచి రాజీనామా చేసిన వారిని పార్టీలోకి తీసుకోవడానికి టీడీపీ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. వైసీపీ అధికారం కోల్పోయిన వెంటనే మాజీ మహిళ కమిషన్ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ రాజీనామా చేశారు. అయితే ఆమె ఇప్పటి వరకూ ఏ పార్టీలోనూ చేరలేదు. త్వరలో టీడీపీలో చేరబోతున్నట్లు వెంటనే ప్రకటించారు. గత ఏడాది డిసెంబరు నెలలో ఆమె రాజీనామా చేసినప్పటికీ ఇంత వరకూ టీడీపీలో వాసిరెడ్డి పద్మ టీడీపీలో చేరలేదు. డిసెంబరు నెలాఖరులోనే చేరాల్సిన వాసిరెడ్డి పద్మ టీడీపీ లో చేరలేకపోయారు. అయితే వాసిరెడ్డి పద్మ చేరికకు టీడీపీ నేతలు అభ్యంతరం పెద్దయెత్తున చెప్పారని తెలిసింది. వాసిరెడ్డి పద్మ మాటకారి. మంచి సబ్జెక్టు ఉన్న నేతగా పేరు. ప్రజారాజ్యం నుంచి ఆమె పార్టీకి అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. ప్రజారాజ్యంలోనూ ఎక్కువ రోజులు ఉండలేదు. తర్వాత ఆమె వైసీపీలో చేరి తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్నారు. కానీ వైఎస్ జగన్ మహిళ కమిషన్ ఛైర్ పర్సన్ పదవి వరకే వాసిరెడ్డిని పరిమితం చేశారు. తనకు జగన్ అన్యాయం చేశారని, జగన్ తనకు చాలా బాకీ ఉన్నారని వాసిరెడ్డి పద్మ మీడియాతో పదే పదే చెబుతున్నారు. తాను పదిహేనేళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నప్పటికీ కనీసం ఎమ్మెల్సీ పదవి కూడా ఇవ్వలేదని వాసిరెడ్డి పద్మ వాదన. అందుకే తనకు వైసీపీ లో ఎదుగుదల లేదని భావించి తాను పార్టీకి రాజీనామా చేసి బయటకు వచ్చానని చెబుతున్నారు. జగన్ తనకు రాజకీయంగా అన్యాయం చేశారని వాసిరెడ్డి పద్మ అంటున్నారు. అయితే వైసీపీ నేతలు మాత్రం కేబినెట్ హోదా ఇచ్చినా ఆమెకు అంతకు మించిన పదవి కావాలంటే ఎలా? అని వేచి ఉండాలి కదా? అని అంటున్నారు.. కాపు సామాజికవర్గానికి చెందిన వాసిరెడ్డి పద్మ తొలుత జనసేనలో చేరాలనుకున్నారు. అయితే అప్పటికే జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను జనసేనలో చేరతారన్న ప్రచారంతో వాసిరెడ్డి పద్మ ఆ ఆలోచనను మానుకున్నారు. సామినేని జనసేనలో చేరడమే కాదు కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షుడయ్యారు. దీంతో ఆమె జనసేనలో చేరే ఛాన్స్ లేదు. అందువల్లనే ఆమె టీడీపీలో చేరేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నారు. విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేనిచిన్నిని కలిసి ఆయన ద్వారా పార్టీలో చేరాలని వాసిరెడ్డి భావించారు. మూడు సార్లు కేశినేని చిన్నితో వాసిరెడ్డి పద్మ సమావేశమయ్యారు. కేశినేని చిన్ని కూడా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో మాట్లాడివర్క్ అవుట్ కాలేదని తెలిసింది. మొత్తం మీద వాసిరెడ్డి పద్మ దాదాపు ఏడాదిన్నర కాలంగా రాజకీయంగా దూరంగానే ఉంటున్నారు. మరి ఏ పార్టీ కూడా దరిదాపుల్లో చేర్చుకోదేమోనన్న ఆందోళన ఆమెలో కనపడుతుంది

# కాంగ్రెస్ లోకల్ కసరత్తు



హైదరాబాద్, నవంబర్ 20 లోకల్ పోరుకు ముందు తెలంగాణలో సరికొత్త రాజకీయం. అసలే నువ్వానేనా అన్నట్లుగా నడుస్తోన్న పొలిటికల్ ఫైట్‌లో..అప్పర్ హ్యాండ్ కోసం అటు కాంగ్రెస్..ఇటు బీఆర్ఎస్ ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. పత్తి కొనుగోళ్ల కోసం సీసీఐ పెట్టిన రూల్స్‌లో రైతులు అవస్థలు పడుతున్నారని ఎక్స్‌పోజ్ చేస్తోంది బీఆర్ఎస్. గతంలోనూ స్థానిక ఎన్నికలకు సిద్ధమైన టైమ్‌లోనే యూరియా కొరత సర్కార్‌ను రోడ్డుకు ఈడ్చింది. ఇప్పుడు కాటన్ పాలిటిక్స్‌కు అధికార పార్టీని కలవరపెడుతున్నాయి. జూబ్లీహిల్స్ బైఎలక్షన్ హడావుడి అయిపోయింది. ఇక ఇప్పుడు రూరల్ తెలంగాణ మీద ఫోకస్ పెట్టింది బీఆర్ఎస్. అసలే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. పైగా రైతుల సమస్యలు హైలెట్ చేస్తేనే తమకు ప్రజాదరణ దక్కుతుందని లెక్కలు వేసుకుంటోంది కారు పార్టీ. ఈ క్రమంలోనే ఆదిలాబాద్‌లో కేటీఆర్, వరంగల్‌లో హరీశ్‌రావు పత్తి రైతులను కలిసి వాళ్లు ఎదుర్కొంటున్న అవస్థలను తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలోనే పత్తి కొనుగోళ్ల అంశం పెద్ద దుమారమే రేపుతోంది. సీసీఐ.. పెడుతున్న కొర్రీలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తమ గొంతు కలుపుతోంది.సరిగ్గా స్థానిక ఎన్నికలకు ముందు పత్తి కొనుగోళ్ల అంశం తెరమీదకు రావడంతో అధికార కాంగ్రెస్ ఆందోళన చెందుతోందట. గతంలోనూ కాంగ్రెస్ సర్కార్ లోకల్ బాడీ ఎన్నికలకు రెడీ అయిన టైమ్‌లోనే..యూరియా కష్టాలు అధికార పార్టీని కలవరపెట్టాయి. బస్తా యూరియా కోసం రైతులు రోడ్డెక్కి ఆందోళన చేయడం..అప్పటికి ఇప్పటికి తేడాను పోలుస్తూ బీఆర్ఎస్ అటాక్ చేసింది. దీంతో స్థానిక ఎన్నికలు పెడితే ఓడిపోవడం ఖాయమని ఎమ్మెల్యేలు తెగేసి చెప్పేయడంతో కాంగ్రెస్ సర్కార్ బ్యాక్ స్టెప్ వేసిందన్న టాక్ ఉంది.ఇప్పుడు మళ్లీ స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ రాబోతున్న వేళ పత్తి కొనుగోళ్ల ఇష్యూ చర్చకు దారి తీస్తోంది. ఇది కూడా రైతులకు ముడిపడిన అంశం. పైగా గ్రామీణ తెలంగాణలో ప్రభావం చూపిస్తుంది కూడా. అందుకే పత్తి కొనుగోళ్ల అంశాన్ని బీఆర్ఎస్ హైలెట్ చేస్తోందన్న చర్చ మొదలైంది. ఇదే అధికార పార్టీని కలవరపెడుతోందట. అయితే అప్పుడు యూరియా అయినా..ఇప్పుడు పత్తి కొనుగోళ్లు అయినా రెండూ కేంద్ర పరిధిలోనివే. యూరియా పూర్తిగా కేంద్రం నుంచి రావాల్సి ఉన్నా..అడ్వాన్స్‌గా యూరియా తెప్పించుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్ అయిందన్న విమర్శలు వచ్చాయి. ఇప్పుడు పత్తి కొనుగోళ్లు కూడా కేంద్రం పరిధిలోని సీసీఐ పర్యవేక్షణలో కొనసాగుతోంది.సీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధనలే తెలంగాణ రైతంగానికి శాపంగా మారాయంటున్నారు. అయితే నిబంధనలు పెట్టింది సీసీఐ అయినప్పటికీ..రాష్ట్ర వ్యవసాయ శాఖ ముందుగానే మేల్కొని ఉంటే ఈ ఇబ్బందులు వచ్చేవి కావంటోంది బీఆర్ఎస్. తమ హయాంలో రైతులకు చిన్న ఇబ్బంది రాకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెబుతోంది. తేమ శాతం, ఫింగర్ ప్రింట్ విధానం అంటూ రైతులను ఇబ్బంది పెడుతున్నారని దుమ్మెత్తిపోస్తోంది అపోజిషన్. తేమ శాతం, సీసీఐ నిబంధనలను సడలించే వరకు పోరాడుతామంటోంది బీఆర్ఎస్.అయితే అన్ని పార్టీల కంటే కారు పార్టీ పత్తి రైతుల అంశాలను హైలెట్ చేస్తోంది. అది కూడా లోకల్ బాడీ ఎన్నికలకు ముందు. రాబోయే రోజుల్లో ఎక్కడిక్కడ ధర్నాలు, రాస్తారోకోలకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే అధికార కాంగ్రెస్‌కు గుబులు పుట్టిస్తోంది. అటోఇటో జూబ్లీహిల్స్‌లో అయితే మంచి మెజార్టీతో గెలిచాం కానీ..స్థానిక ఎన్నికల్లో సత్తా చాటకపోతే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పుట్టి మునుగుతుందని టెన్షన్ పడుతోందట అధికార పార్టీ.తెలంగాణలో ఈసారి 45.32 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగైందని లెక్కలు చెబుతున్నాయి. 28.29 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చిందట. సీసీఐ కొత్త నిబంధనలే ఇప్పుడు పత్తి కొనుగోళ్ల పంచాయితీకి కారణమవుతున్నాయి. పత్తి కొనుగోలు చేసే జిన్నింగ్ మిల్లులకు గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది సీసీఐ. ఎల్-1, ఎల్-2 ఎల్-3 విధానాన్ని తీసుకురావడంతో..కొత్త తలనొప్పులు వచ్చాయి.తెలంగాణలో ఎకరాకు 10 నుంచి 14 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడి వస్తుంది. కానీ ఎకరాకు 7 క్వింటాళ్లు మాత్రమే తీసుకుంటామని షరతులు పెట్టింది సీసీఐ. జిన్నింగ్ మిల్లులు 325 ఉంటే..కొనుగోళ్లు చేసేందుకు 256 మిల్లులకు మాత్రమే పర్మిషన్ ఇచ్చింది. దీంతో సీజన్ ప్రారంభమై నెల రోజులైనా..ఇప్పటివరకు లక్ష క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారు. చాలా మిల్లుల దగ్గర కొనుగోలు ప్రారంభం కాకపోవడంతో రైతులు ఆందోళన బాట పడుతున్నారు. అన్నదాతలకు తోడుగా ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా రోడ్డెక్కుతోంది. ఇదే ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. లోకల్ పోరుకు ముందు కాటన్ పాలిటిక్స్ ఎలా ఎఫెక్ట్ చూపిస్తాయో చూడాలి.

# గ్రేటర్‌లో మరో బైఎలక్షన్

హైదరాబాద్, నవంబర్ 20 జూబ్లీహిల్స్ చేజారిపోయింది. గ్రేటర్‌లో మరో బైఎలక్షన్ రాబోతోంది. ఈ సారి మాత్రం తగ్గేదేలే. గెలిచి తీరాల్సిందే. బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ఇదే పట్టుదలతో ఉందట. ఫిరాయింపు కేసులో దానం నాగేందర్‌పై వేటు పడుతుందని, ఉప ఎన్నిక వస్తుందని నమ్ముతున్న గులాబీ పార్టీ..బలమైన అభ్యర్థి కోసం వేట మొదలుపెట్టింది.

ఖైరతాబాద్‌లో పీజేఆర్ బ్రాండ్‌తో మైలేజ్ పొందే స్కెచ్ వేస్తోందట. అయితే అక్క, లేకపోతే తమ్ముడిని బరిలో దించాలని ప్లాన్ చేస్తున్నారట గులాబీ దళపతి కేసీఆర్.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తెలంగాణ పాలిటిక్స్‌ను పీక్ లెవల్‌కు తీసుకెళ్లింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ నువ్వా నేనా అన్నట్లుగా తలపడగా..చివరకు అధికార పార్టీకి విజయం సొంతమైంది. జూబ్లీహిల్స్ రిజల్ట్‌పై ఎన్నో హోప్స్ పెట్టుకున్న బీఆర్ఎస్ పార్టీకి..నిరాశే మిగిలింది. ఇంతలోనే ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో డెవలప్‌మెంట్స్ వస్తుండటం కారు పార్టీలో కదనోత్సాహన్ని నింపుతున్నాయి. దానం నాగేందర్‌పై వేటు పడటమో..ఆయన రిజైన్ చేయడమో ఖాయం..ఖైరతాబాద్‌కు ఉప ఎన్నిక రావడం కూడా పక్కా అని.. బీఆర్ఎస్ బలంగా నమ్ముతోంది.అధికార కాంగ్రెస్ కూడా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై వేటు పడుతుందని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రస్టార్ క్యాంపెయినర్స్ లిస్ట్‌లో దానం నాగేందర్ పేరును చేర్చిందన్న టాక్ వినిపించింది. ఈ క్రమంలోనే ఖైరతాబాద్ బైఎలక్షన్ కోసం ఇప్పటి నుంచే సమాయత్తం అవుతోందట కారు పార్టీ. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఓటమితో తీవ్ర నిరాశతో ఉన్న బీఆర్ఎస్..ఖైరతాబాద్‌లో కచ్చితంగా గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉంది. అందుకే ఇప్పటినుంచే బలమైన అభ్యర్థి కోసం వేట మొదలుపెట్టింది గులాబీ పార్టీజూబ్లీహిల్స్‌లో పీజేఆర్ బ్రాండ్‌ను తెర మీదకు తెచ్చి..అంతో ఇంతో మైలేజ్ పొందే స్కెచ్ వేసింది బీఆర్ఎస్. ఖైరతాబాద్ పీజేఆర్‌కు కంచుకోటగా ఉండేది. ఆయన ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే చనిపోయారు. ఖైరతాబాద్‌లో పీజేఆర్ అభిమానులు బాగానే ఉన్నారు. అందుకే పీజేఆర్ పేరుతో ఖైరతాబాద్ ఉప ఎన్నిక బరిలోకి దిగే స్కెచ్ వేస్తోందట. పీజేఆర్ వారసులైన విష్ణువర్ధన్‌రెడ్డి, విజయారెడ్డిలలో ఎవరినో ఒకరిని ఖైరతాబాద్ నుంచి పోటీ చేయించే యోచనలో ఉందట బీఆర్ఎస్. పీజేఆర్ కూతురు విజయారెడ్డి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఆమెను పార్టీలోకి ఆహ్వానించి టికెట్ ఇస్తే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కారు పార్టీ లెక్కలు వేసుకుంటుందట. తండ్రి పీజేఆర్ మరణాంతరం రాజకీయాల్లోకి వచ్చి 2009లో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు విజయారెడ్డి. ఆ తర్వాత 2014లో ఖైరతాబాద్ నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోగా..2014 ఆగస్ట్‌లో బీఆర్ఎస్‌లో చేరారు.ఇక 2016, 2019లో రెండుసార్లు ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ కార్పొరేటర్‌గా గెలిచింది. 2018లో ఆమె బీఆర్ఎస్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే టికెట్ ఆశించినా దక్కలేదు. 2022 జూన్‌లో కారు దిగి హస్తం గూటికి చేరిన విజయారెడ్డి..గత ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసే ఓడిపోయారు. ఆ తర్వాత బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పుడు పారీ ఫిరాయింపు కేసులో వేటు పడినా, అంతకంటే ముందే ఆయన రాజీనామా చేసినా..కాంగ్రెస్ నుంచి మళ్లీ దానమే పోటీ చేసే అవకాశాలున్నాయి. అందుకే విజయారెడ్డిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించి..పీజేఆర్ బ్రాండ్‌తో మైలేజ్ పొందే స్కెచ్ వేస్తోందట గులాబీ పార్టీ.ఒకవేళ విజయారెడ్డి కాంగ్రెస్‌ను వీడి రాకపోతే పీజేఆర్ తనయుడు, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి రంగంలోకి దించాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. తండ్రి మరణానంతరం రెండుసార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన విష్ణు..ఆ తర్వాత 2014, 2018లో రెండుసార్లు ఓడిపోయారు.

2023లో కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో బీఆర్ఎస్‌లో చేరారు. మొన్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విష్ణు టికెట్ ఆశించినా..మాగంటి గోపీనాథ్ భార్య సునీతనే బరిలోకి దించారు గులాబీ బాస్. ఇప్పుడు ఖైరతాబాద్ ఉప ఎన్నిక వస్తే విష్ణును పోటీ చేయించే ఆలోచనలో బీఆర్ఎస్ ఉన్నట్లు తెలుస్తోంది.పీజేఆర్ తనయుడిగా ఆయనకున్న ఫాలోయింగ్‌ను దృష్టిలో పెట్టుకుని..ఖైరతాబాద్‌లో దానం నాగేందర్‌కు గట్టి పోటీ ఇస్తాడని భావిస్తోందట కారు పార్టీ. ఖైరతాబాద్ బైఎలక్షన్ వస్తే అక్క విజయారెడ్డి..తమ్ముడు విష్ణువర్ధన్‌రెడ్డిలలో కారు స్టీరింగ్ తిప్పేదెవరనేది ఆసక్తి రేపుతోంది. ఇదే సమయంలో మరో ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై కూడా వేటు పడుతుందన్న చర్చ జరుగుతోంది. ఇదే గనుక జరిగి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి అధికార కాంగ్రెస్ నుంచి తిరిగి కడియం పోటీ చేయనుండగా..బీఆర్ఎస్ నుంచి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను రంగంలోకి దింపాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే అప్పుడే రాజయ్య బీఆర్ఎస్ నుంచి ప్రచారం కూడా మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.

# ఏ క్షణమైనా ఎన్నికల నోటిఫికేషన్

హైదరాబాద్, నవంబర్ 20 తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ సన్నాహాలు ప్రారంభించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల సవరణకు ప్రత్యేక కార్యాచరణ ప్రకటించింది. ఈ కార్యాచరణ నవంబర్ 20 నుంచి 23 వరకు నాలుగు రోజుల పాటు జరిగేలా షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈలోపుల ఓటర్ల జాబితాల్లో లోపాలను సరిచేసి, కొత్త ఓటర్లను చేర్చి .. పారదర్శకమైన ఓటర్ల జాబితాను రెడీ చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపింది. ఈ ప్రకటనతో పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ రెండో వారంలో నిర్వహించడానికి ప్రక్రియ ప్రారంభించినట్లయింది. ఈసీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, గ్రామ పంచాయతీల్లో ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ నవంబర్ 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాలు, తప్పులు సరిదిద్దడం వంటివి చేస్తారు. ఇరవయ్యో తేదీన ఓటర్లు తమ గ్రామ పంచాయతీ కార్యాలయాలు, బూత్ లెవల్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. కొత్త ఓటర్లు 18 ఏళ్లు పూర్తి చేసినవారు, పేరు తప్పులు, అడ్రస్ మార్పులు, మరణించినవారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై దరఖాస్తులు చేసుకోవచ్చు. ఓటర్ల జాబితా అభ్యంతరాలు పరిష్కరణ ఇరవై రెండోతేదీన ఉంటుంది. ఈ రోజు బూత్‌లెవల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది దరఖాస్తులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు. అర్హత తనిఖీలు, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఈ దశలో జరుగుతాయి. నవంబర్ 23న చివరి ఓటర్ల జాబితా ప్రచురణ, పోలింగ్ స్టేషన్లు ధృవీకరణ ఉంటుంది. సవరించిన ఓటర్ల జాబితాలు ప్రజలకు అందుబాటులో ఉంచుతారు. ఈ ప్రక్రియలో ఓటర్లు దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ వంటి డాక్యుమెంట్లు సమర్పించాలి. ఆన్‌లైన్‌లో కూడా (బిబలబ.వఇతి.ఐనీల.తిని) దరఖాస్తు చేసుకోవచ్చు. అధికారులు, “ఈ సవరణ ద్వారా 18-19 ఏళ్ల యువతను, మహిళలను మావట జాబితాల్లో చేర్చి, ఎన్నికల పారదర్శకతను పెంచుతాము” అని తెలిపారు. ఈ కార్యాచరణ రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీల్లో జరుగుతుంది. సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించే అవకాశం ఉంది. ప్రతి దశ మధ్య గరిష్టంగా ఐదు రోజుల వ్యవధి ఉంటుంది. ఈ మేరకు, డిసెంబర్ రెండో వారం నుంచి నెలలో మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది. ఎన్నికలు పార్టీ సింబుల్స్ లేకుండా (నాన్-పొలిటికల్) జరుగుతాయి, కానీ పార్టీలు తమ మద్దతును అభ్యర్థులకు అందించవచ్చు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే 42 శాతం బీసీ కోటాను అమలు చేస్తామని ప్రకటించింది.

## సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు

## -మంథని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డ్యాగల రమేష్

మంథని సామాజిక మాధ్యమాల్లో ఇరు వర్గాలను రెచ్చగొట్టే విధంగా అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని మంథని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డ్యాగల రమేష్ గురువారం హెచ్చరించారు. ఎవరైనా సరే సామాజిక మాధ్యమాల్లో ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తే విధంగా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని కించపరిచే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టరాదన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తులు, వ్యవస్థల ప్రతిష్ట కు భంగం కలిగించేలా, దురుద్దేశాలను ఆపాదిస్తూ, అసత్యాలను ప్రచారం చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా, అనుచిత, విద్వేషపూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగించు కోవాలే తప్ప మతం, వర్గ, ప్రాంతీయ భావాలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు, వీడియోలు లేదా వ్యాఖ్య లు చేస్తే చట్టపరమైన చర్యలు అనివార్యమని మంథని ఎస్సై డ్యాగల రమేష్ స్పష్టం చేశారు. ఈ విషయాలను మంథని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

# టిప్పర్ ఢీకొని మహిళ మృతి



సత్తెనపల్లి పట్టణంలోని ఐదు లాంతర్ల సెంటర్ వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అతి వేగంగా వస్తున్న టిప్పర్ లారీ ఢీకొనడంతో కొటపాటి కృష్ణకుమారి (55) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందారని స్థానికులు తెలిపారు. మృతురాలు సత్తెనపల్లికి చెందిన కృష్ణకుమారిగా పోలీసులు గుర్తించారు. అనంతరం పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయ రహదారి పై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు తప్పిన పెను ప్రమాదం

జడ్చర్ల యాసిడ్ ట్యాంకర్ను జగన్ ట్రావెల్స్ ప్రైవేటు బస్సు ఢీకొట్టింది. దాంతో పొగలుదట్టంగా వ్యాపించాయి. ప్రయాణికులు ఎమర్జెన్సీ ఎగ్జిట్ ద్వారా బస్సు దిగిపోయారు. మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల మండలం మాచారం సమీపంలో యాసిడ్ ట్యాంకర్ను జగన్ ట్రావెల్స్ సంస్థకు చెందిన ప్రైవేటు బస్సు ఢీకొట్టింది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ట్యాంకర్లోని హైడ్రో ఫ్లోరిక్ యాసిడ్ను ఖాళీ చేసారు.

# రిజర్వాయర్ కు భూములు ఇవ్వమని రైతుల అందోళన

నాగర్ కర్నూలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పంట బోనస్ ఇవ్వడానికి మొఖం లేదు కానీ రిజర్వాయర్ కడతారా అంటూ రైతులు మండిపడ్డారు. ఉమామహేశ్వర రిజర్వాయర్కు తమ భూములు ఇవ్వమంటూ రైతులు ఆందోళన కు దిగారు. నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలంలో ఉమామహేశ్వర రిజర్వాయర్ కోసం ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేస్తుందని అన్నదాతలు ఆరోపించారు. బల్మూరు మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి గుడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీగా వెళ్ళి, కార్యాలయం ముందు బైఠాయించి ధర్నాకు దిగారు. ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని, రిజర్వాయర్ కోసం విలువైన మా భూములు ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

# భగ్గుమన్న బంగ్లాదేశ్

ఢాకా, నవంబర్ 20, (న్యూస్ పల్స్) ఆగస్టులో బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల అంశం మంటలు రేపింది. భారీ ఉద్యమంతో అల్లకల్లోలం నెలకొంది. దీంతో ప్రజలు తిరుగుబాటుతో షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి దేశం వీడారు. తాజాగా మళ్లీ బంగ్లాదేశ్ మండుతోంది.

బంగ్లాదేశ్‌లో మాజీ ప్రధాని షేక్ హసీనాపై ఇంటర్నేషనల్ క్రై మ్స్ ట్రైబ్యునల్ (ఐసీటీ) విధించిన మరణశిక్ష దేశవ్యాప్తంగా తీవ్ర రాజకీయ ప్రకంపనలు రేపింది. ఆమె మద్దతుదారులు వీధులపైకి వచ్చి నిరసనలు ప్రారంభించడంతో ఢాకా సహా పలు నగరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిరసనల్లో ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. పోలీసులు నిరసనకారులను చెదరగొట్టేందుకు సౌండ్ గ్రెనేడ్లు, టియర్ గ్యాస్ వినియోగించాల్సి వచ్చింది. ధన్మొండి 32 ప్రాంతంలో హసీనా తండ్రి ముజిబుర్ రెహమాన్ నివాసం సమీపంలో అల్లర్లు ఎక్కువయ్యాయన్న సమాచారం అధికారుల్యు ధ్రువీకరించారుహసీనా మద్దతుదారుల పార్టీ అవామీ లీగ్ ప్రభుత్వం కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా రెండు రోజుల బంద్ ప్రకటించింది. పార్టీ ప్రధాన కార్యదర్శులు ఈ చర్యను ‘ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం‘గా అభివర్ణించారు. మరోవైపు తాత్కాలిక ప్రభుత్వం నాయకుడు మహ్మద్ యూనస్ పోలీసులను, సైనిక బలగాలను సున్నిత ప్రాంతాల్లో మోహరించారు. వాణిజ్య కేంద్రాలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. రవాణా నిలిచిపోయింది. ప్రజల్లో అసహనం పెరుగుతూ బంగ్లాదేశ్ మళ్లీ రాజకీయంగా అస్థిర దిశలో వెళ్తోందనే ఆందోళన వ్యక్తమవుతోంది.విద్యార్థి నిరసనల నడుమ గత ఏడాది ఆగస్టులో షేక్ హసీనా పదవి వీడి భారత్ చేరిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆమె ఢిల్లీలోని రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు. స్వదేశంలో ఆందోళనల సమయంలో హత్యలు, అణచివేత చర్యలకు ఆమెనే కారణమని ఐసీటీ అభియోగం మోపింది. హసీనా ఈ తీర్పును “పొలిటికల్ రివెంజ్”గా అభివర్ణిస్తూ ఖండించారు. ‘ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ కుట్ర ఫలితమే ఈ తీర్పు,‘ అని ఆమె పేర్కొన్నారు. తన మద్దతుదారులను నిరాశ చెందవద్దని, ప్రజాస్వామ్యం పునరుద్ధరించే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.మాజీ ప్రధానికి మరణశిక్ష విధించడం బంగ్లాదేశ్ న్యాయ, రాజకీయ వ్యవస్థను రెండు భాగాలుగా విడదీసింది. ఒకవైపు మానవ హక్కుల ఉల్లంఘనలకు బాధ్యత నెరవేర్చే ప్రయత్నమని తాత్కాలిక ప్రభుత్వ వాదన ఉండగా, మరోవైపు ఇది ప్రతిపక్షాలపై వ్యవస్థాపిత ప్రతీకార చర్యగా ఉందని హసీనా అనుచరులు అంటున్నారు. విదేశీ విశ్లేషకులు దీనిని “బాంగ్లా డెమోక్రసీ క్రాస్రోడ్స్”గా నిర్వచిస్తున్నారు. తీర్పు నేపథ్యంతో అంతర్జాతీయ సమాజం స్పందన కూడా కీలకంగా మారబోతోంది.హసీనాకు మరణ శిక్ష తీర్పు తరువాతి దశలు బంగ్లాదేశ్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. ఒకవైపు తాత్కాలిక ప్రభుత్వం చట్టస్ఫూర్తి పేరుతో వ్యవహరించగా, మరోవైపు ప్రజల్లో భావోద్వేగాలు ఉవ్వెత్తున ఎగశాయి. ఈ వాతావరణంలో రాజకీయ చర్చలు సజావుగా సాగడం కష్టమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## రెండవ రోజు కొనసాగుతున్న మావోయిస్టు మృతదేహాల పోస్టుమార్టెం

రంపచోడవరం ఆసుపత్రిలో మావోయిస్టు మృతదేహాల పోస్టుమార్టం బుధవారం ఉదయం కుడా కొనసాగింది. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ రంపచోడవరం చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. బుధవారం హిడ్మా , రాజక్క మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయింది. మృతదేహాలను పోలీసులు బంధువులకు అప్పగించారు.భారీ బందోబస్తు మధ్య చత్తీస్గడ్ తరలించారు. గురువారం మిగిలిన 11 మందికి మావోయిస్టు మృతదేహాలకు కొనసాగింది. మృతదేహాల బంధువుల నుంచి డిఎన్ఏ శాంపిల్స్ సేకరించారు.

# కూకట్ పల్లిలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ రసాభస

హైదరాబాద్ కూకట్ పల్లి మండల కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ రసాభసగా మారింది. ప్రోటోకాల్ ప్రకారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. ఎమ్మెల్యే ఎమ్మార్వో కార్యక్రమంలో ఓ ఐదుగురికి చెక్కులు ఇచ్చారు. అదే సమయంలో మండల కార్యాలయానికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ చీకటి గదిలో చెక్కులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఎమెర్వో డౌన్ డౌన్ అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలు చేసారు. చివరకు కేపీహెచ్బీ సీఐ జోక్యంతో గొడవ సద్దు మణిగింది.

# లంచాలతో కోట్లు.. ప్రతి రోజు ఎవరో ఒకరు

హైదరాబాద్, నవంబర్ 20 ప్రభుత్వ ఉద్యోగం అనేది భరోసా మాత్రమే కాదు బాధ్యత కూడా. ఆ బాధ్యతను ఎంత సమర్థవంతంగా నిర్వర్తిస్తే ప్రజలకు అంత త్వరితగతిన సేవలు అందుతాయి. సేవలు త్వరితగతిన అందినప్పుడు ప్రజల్లో ప్రభుత్వం మీద నమ్మకం ఏర్పడుతుంది. ఆ నమ్మకం కాస్త ప్రభుత్వాన్ని సుస్థిరం చేస్తుంది. సుస్థిరమైన ప్రభుత్వం ఉంటే ఎటువంటి అద్భుతాలు జరుగుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.ప్రభుత్వ ఉద్యోగం అనేది కాసుల కురిపించే ఏటీఎం అని నేటి కాలంలో చాలామంది ఉద్యోగులు భావిస్తున్నారు. అందువల్లే ఉద్యోగాన్ని ఒక బాధ్యతలాగా కాకుండా దోపిడికి మార్గంగా భావించుకుంటున్నారు. కొందరు ఉద్యోగులతే వసూళ్లకు ఏకంగా వ్యక్తులను నియమించుకుంటున్నారు. తద్వారా కోట్లకు ఎదుగుతున్నారు. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఏసీబీ నమోదు చేస్తున్న కేసులను బట్టి.. ప్రభుత్వ ఉద్యోగులు ఏ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారు అర్థం చేసుకోవచ్చు. సబ్ కలెక్టర్ నుంచి మొదలు పెడితే పంచాయతీ కార్యదర్శులకు అందరూ దొరికిపోతున్నారు.ప్రభుత్వ ఉద్యోగాన్ని బాధ్యతలాగా నిర్వర్తించకుండా.. వసూళ్లకు పాల్పడుతున్న ఉద్యోగులను మాత్రమే మనం చూశాం. ఏసీబీ కూడా అటువంటి సిబ్బంది మీద మాత్రమే కేసులు నమోదు చేస్తోంది. ఈ కథనంలో మాత్రం అధికారి అవినీతిని అంతకుమించి అనే స్థాయిలో ప్రదర్శించాడు .. ఏకంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పార్కును అమ్మేశాడు. దీనికోసం కోట్లు లంచంగా పుచ్చుకున్నాడు. ఏసీబీ అధికారుల పరిశీలనలో ఈ వాస్తవం వెలుగులోకి వచ్చింది. ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై ఏసీబీ అధికారులు దాడులు చేస్తున్నారు. ఏసీబీ అధికారులకు రిజిస్ట్రార్ ల పై విపరీతంగా ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు దాడులు చేస్తుండగా విస్మయకర వాస్తవాలు తెలుగులోకి వస్తున్నాయి.నెల రోజుల వ్యవధిలో ఇద్దరు సబ్ రిజిస్ట్రార్ లు

హైదరాబాద్ నగర పరిధిలోని వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో నెలల వ్యవధిలోనే ఇద్దరు సబ్ రిజిస్ట్రార్‌లు సస్పెండ్ కావడం తీవ్ర దుమారం రేపుతోంది. కొన్ని రోజుల క్రితమే.. రాజేష్ అనే సబ్ రిజిస్ట్రార్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కడంతో సస్పెన్షన్ వేటు వేశారు. ఈ క్రమంలోనే ఆ స్థానంలో సీనియర్ అసిస్టెంట్ శివశంకర్‌కు ఇంఛార్జ్ సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు అప్పగించారు. అయితే తాజాగా ఆయన అక్రమాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు రావడంతో.. రంగంలోకి దిగిన ఉన్నతాధికారులు ఆయనను సస్పెండ్ చేశారు. దీంతో ఆ వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఏం జరుగుతోందని.. వరుసగా ఎందుకు సబ్ రిజిస్ట్రార్లు సస్పెండ్ అవుతున్నారు అనేది తీవ్ర చర్చనీయాంశంగా మారింది.వనస్థలిపురం ఇంఛార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ శివశంకర్ అక్రమాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు అందడంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో శివశంకర్ అవినీతికి పాల్పడుతున్నారని గుర్తించారు. ఈ క్రమంలోనే ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు. ఓ పార్కు స్థలానికి రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో.. శివశంకర్‌పై స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వేటు వేసింది.కొన్ని నెలల క్రితమే ఆ స్థానంలో పనిచేసిన రాజేష్ అనే సబ్ రిజిస్ట్రార్ అవినీతి నిరోధక శాఖకు చిక్కడంతో అతడిని సస్పెండ్ చేశారు. ఈ క్రమంలోనే అదే ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శివశంకర్‌కు సబ్ రిజిస్ట్రార్ ఇంఛార్జిగా తెలంగాణ ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. హయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్ రెవెన్యూ గ్రామ పరిధిలోని 200 సర్వే నంబరులో వివాదానికి కారణమైన ఓ పార్కు స్థలం వ్యవహారానికి సంబంధించి శివశంకర్‌పై అవినీతి ఆరోపణలు వచ్చాయి.సాహెబ్ నగర్ ప్రాంతంలో గతంలో ఉన్న లే అవుట్(అనధికారిక) ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అక్కడ ఉండే స్థానికులు.. పలు కోర్టులను ఆశ్రయించి అనుమతులు తీసుకుని తమ భూములను రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. ఇదే సమయంలో అక్కడ ఉన్న పార్కు ప్రాంతానికి కూడా బై నంబర్‌తో కొంతమంది రిజిస్ట్రేషన్ కోసం అప్లై చేయగా.. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సబ్ రిజిస్ట్రార్ పూర్తి చేశారు. ఈ వ్యవహారంపై.. స్థానికులు తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హనుమంతుకు ఫిర్యాదు చేశారు.ఈ క్రమంలోనే వివిధ పత్రాలకు ఒకే ప్రాంతం ఫొటోలు చూపించినా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసినట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. అందులో పార్కు స్థలం కూడా ఉన్నట్లు ఆధారాలతో సహా ఉన్నతాధికారులకు చూపించారు. ఈ విషయంలో సబ్‌రిజిస్ట్రార్ శివశంకర్ చాలా ఉదాసీనంగా వ్యవహరించినట్లు తేలింది. దీంతో శివశంకర్‌పై స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే అధికారుల విచారణలో వనస్థలిపురం సబ్‌రిజిస్ట్రార్ శివశంకర్ తప్పు ఉందని గుర్తించడంతో సస్పెన్షన్ వేటు వేశారు.ఇటీవల స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో అవినీతి నిరోధక శాఖ దాడులు జరుగుతున్న నేపథ్యంలో.. కార్యాలయాల్లో ఉన్న లోపాలపై ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ల శాఖలో తెలంగాణ సర్కార్ కీలక సంస్కరణలు తీసుకువస్తున్నప్పటికీ.. సంబంధిత అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది మారకపోవడంపై ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు వార్తలు వస్తున్నాయి.

# ఆ ఇద్దరు మంత్రుల పోస్టులు ఊస్టేనా

హైదరాబాద్, నవంబర్ 20 ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఉప ఎన్నిక జరిగింది. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ గెలుపు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సంజీవనిగా మారింది. ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోగలుగుతున్నారు. పార్టీ మీద పట్టు పెంచుకున్నారు. పార్టీ హై కమాండ్ కూడా ఆయనకు ఫుల్ సపోర్ట్ చేస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలవడం.. ఇద్దరు మంత్రుల పోస్టులను ఊస్ట్ అయ్యేలా చేస్తోంది.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం అందరి మంత్రులకు అప్పగించింది. అయితే ఇందులో దక్షిణ తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు మంత్రులు సరిగ్గా పనిచేయలేదు. కార్యకర్తలకు అందుబాటులో లేరు. పైగా టచ్ మీ నాట్ అన్నట్టుగా వ్యవహరించారు. సదరు మంత్రుల పనితీరుపట్ల అధిష్టానానికి ఇంటలిజెన్స్ వర్గాలు నివేదిక అందించినట్లు తెలుస్తోంది. పైగా ఆ ఇద్దరు మంత్రులు తమకు కేటాయించిన డివిజన్లలో చుట్టపుచూపుగా వచ్చి ప్రచారం చేశారు. సీరియస్ ఎఫర్ట్ పెట్టలేదని ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆగ్రహానికి గురైన పార్టీ హై కమాండ్ వారిని వివరణ ఇవ్వాలని అడిగినట్టు తెలుస్తోంది.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ప్రచార బాధ్యతలను కాంగ్రెస్ పార్టీ అందరికీ అప్పగించింది. ఒక్కో డివిజన్ కు ఇద్దరు మంత్రులను ఇన్చార్జులుగా నియమించింది. ఇన్చార్జిలంతా తమ జిల్లాలలో.. నియోజకవర్గాలలో నాయకులను, ఇతర కార్యవర్గాన్ని తీసుకొచ్చి ఎన్నికల ప్రచారం జరపాలని మీనాక్షి నటరాజన్ ఆదేశించారు. ఆమె ఆదేశాల మేరకు మంత్రులు మొత్తం ప్రచార బాధ్యతలను భుజాలకు ఎత్తుకున్నారు. ఉదయం ఏడు గంటల నుంచి మొదలు పెడితే సాయంత్రం వరకు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారుఆ ఇద్దరు మంత్రులు అంతంత మాత్రమే పనిచేశారు. పైగా పార్టీలో సీనియర్లుగా ఉన్న తమకు డివిజన్ బాధ్యతలు అప్పగించడం పట్ల వారు నారాజ్ గా వివరించినట్టు సమాచారం. పైగా తమ నియోజకవర్గం నుంచి నాయకులను, లీడర్లను ప్రచారంలో ముందుండేలా చేయలేదని ఆరోపణలు వినిపిస్తుంది. మరోవైపు జూబ్లీహిల్స్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడిపోవాలని ఆ ఇద్దరు మంత్రులు కోరుకున్నారని హైకమాండ్ కు ఇంటెలిజెన్స్ వర్గాలకు తెలిసింది. నిఘా వర్గాలు ఎప్పటికప్పుడు సమాచారాన్ని మీనాక్షి తో పాటు రేవంత్ రెడ్డికి కూడా అందించాయి.ఇందులో ఒక మంత్రి పార్టీ ఇచ్చిన డబ్బులు పూర్తిస్థాయిలో ఖర్చుపెట్టలేదని.. చాలావరకు మిగిలించుకొని తన జేబులో వేసుకున్నారని విమర్శలు ఉన్నాయి. ఒకవేళ ఈ ఇద్దరు మంత్రులు గనుక తమ వ్యక్తిగత ఎజెండాను పక్కనపెట్టి ముందుకు వెళితే.. ప్రచారం సక్రమంగా చేస్తే మెజారిటీ ఇంకా ఎక్కువగా వచ్చేదని పార్టీ కార్యకర్తలు చెబుతున్నారు.

పార్టీ అభ్యర్థి ఓడిపోవాలని కోరుకున్న ఆ ఇద్దరు మంత్రుల పోస్టులు ఊస్ట్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అధిష్టానం వర్తమానం పంపడంతో ఇప్పటికే ఒక మంత్రి ఢిల్లీకి వెళ్లి వివరణ ఇచ్చినట్టు తెలుస్తోంది. మరో మంత్రి హస్తిన వెళ్లడం లేదా మెయిల్ ద్వారా తన వివరణ ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

# గురుకుల పాఠశాల నుండి..

## ఇద్దరు విద్యార్థుల అదృశ్యం , గోప్యంగాఉంచిన యాజమాన్యం

## ప్రిన్సిపల్, వార్డెన్ వ్యవహార శైలిపై విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం

## తాండూర్ లో సంఘటన

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ సమీపంలోని ఎన్టీఆర్ నగర వద్ద ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు అదృష్టమైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం బంటారం మండలం మోత్కుపల్లి గ్రామానికి చెందిన హర్షవర్ధన్ (9వ తరగతి), వినయ్ (8వ తరగతి) అనే ఇద్దరు విద్యార్థులు గురుకుల పాఠశాల నుండి అదృశ్యమయ్యారని ఆలస్యంగా పాఠశాల యాజమాన్యం తమకు సమాచారం ఇచ్చిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. సమాచారం అందుకున్న తాము గురుకుల పాఠశాలకు వచ్చి తప్పిపోయిన తమ పిల్లల ఆచూకీ విషమై గురుకుల ప్రిన్సిపల్, వార్డెన్ ప్రశ్నించగా వారు పొంతన లేని సమాధానాలు చెప్పారని వారు వాపోయారు. వారి వ్యవహార శైలిపై ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు ఈ విషయాన్ని మీడియాకు సమాచారం ఇచ్చారు. విద్యార్థులు తప్పిపోయిన విషయమై కళాశాల యాజమాన్యాన్ని పలు రకాలుగా పొంతనలేని సమాధానం ఇచ్చారు. విద్యార్థులు తప్పిపోయిన విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసి వారి ఆచూకీ త్వరగా తెలిసేలా చూడాలని తప్పిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కు విజ్ఞప్తి చేశారు. లేదంటే పాఠశాల ముందు ఆందోళనకు దిగుతామని బాధితులు హెచ్చరించారు.


# సిటీ బస్సులకు హైడ్రాలిక్ డోర్స్...

హైదరాబాద్, నవంబర్ 20, బస్సుల్లో ఫుట్‌బోర్డు ప్రయాణాలకు చెక్ పెట్టేందుకు టీజీఎస్ఆర్టీసీ కొత్త ఎలక్ట్రిక్ బస్సుల్లో హైడ్రాలిక్ ఆటోమేటిక్ డోర్లు తెచ్చింది. బస్సు ఆగితేనే డోర్లు తెరుచుకుంటాయి, కదులుతుంటే ఆటోమేటిక్‌గా మూసుకుంటాయి. ముఖ్యంగా విద్యార్థుల భద్రత కోసం ఈ వినూత్న మార్పులు చేశారు. ఈ కొత్త బస్సులు ప్రమాదాలను తగ్గించి, ప్రయాణాన్ని సురక్షితంగా మారుస్తాయని అధికారులు ఆశిస్తున్నారు.హైలైట్:ఫుట్‌బోర్డు ప్రయాణాలు, ప్రమాదాలకు చెక్బస్సుల్లో ఫుట్‌బోర్డు ప్రయాణాలు, కదులుతున్న బస్సుల నుంచి దిగడం వంటి ప్రమాదకర విన్యాసాలకు అడ్డుకట్ట వేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వినూత్న మార్పులు చేపట్టింది. ప్రయాణికుల, ముఖ్యంగా విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ బస్సుల్లో అత్యాధునిక హైడ్రాలిక్ ఆటోమెటిక్ డోర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. స్టేజీ వద్ద బస్సు పూర్తిగా ఆగినప్పుడు మాత్రమే ఈ డోర్లు తెరుచుకుంటాయి. బస్సు కదులుతున్నప్పుడు లేదా వేగంగా ఉన్నప్పుడు ఇవి ఆటోమెటిక్‌గా మూసుకుని లాక్ అవుతాయి. దీనివల్ల ప్రయాణికులు పరిగెత్తుకుంటూ వచ్చి బస్సు ఎక్కడం, కదులుతున్న బస్సు నుంచి దిగిపోవడం లేదా ఫుట్‌బోర్డుపై వేలాడటం కుదరదు. ఈ వ్యవస్థ విమానాశ్రయ బస్సులు (ఏసీ ఇంద్ర), హైఎండ్ డీలక్స్ బస్సుల్లో ఉండే సాంకేతికత తరహాలో పనిచేస్తుంది.

యినగరంలో జరిగిన ప్రమాదాలపై ఆర్టీసీ అధికారులు లోతుగా అధ్యయనం చేశారు. ఎక్కువ ప్రమాదాలు ఫుట్‌బోర్డు ప్రయాణాల వల్లే జరుగుతున్నాయని గుర్తించిన అధికారులు, ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న మార్గాలపై దృష్టి సారించారు. ప్రయోగాత్మకంగా హయత్‌నగర్-2 డిపో పరిధిలో 45 'గ్రీన్ మెట్రో ఎక్స్‌ప్రెస్' ఎలక్ట్రిక్ బస్సులను సిద్ధం చేశారు. ప్రస్తుతం 10 బస్సులు ఇప్పటికే రోడ్డెక్కాయి. ముఖ్యంగా విద్యార్థులు అధికంగా ప్రయాణించే హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం మార్గాల్లో ఈ హైడ్రాలిక్ డోర్ వ్యవస్థ ఉన్న బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. హకీంపేట కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న డ్రైవర్లు రాగానే.. మిగిలిన 35 బస్సులు కూడా త్వరలో తిరగనున్నాయి. డిసెంబరు నాటికి మరిన్ని ఈ-బస్సులు ఈ మార్గాల్లో అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.ఈ కొత్త ఎలక్ట్రిక్ బస్సులు ఒక్కొక్కటి సుమారు 60 మంది ప్రయాణికులు సౌకర్యవంతంగా కూర్చుని లేదా నిలబడి ప్రయాణించేలా రూపొందించబడ్డాయి. వీటి ద్వారా ఆక్యుపెన్సీ పెరుగుతుందని డిపో అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. మేడ్చల్ ? సికింద్రాబాద్, సికింద్రాబాద్ ? దిల్‌సుఖ్‌నగర్, సికింద్రాబాద్ ? ఉప్పల్, కోఠి ? రామంతాపూర్, మెహిదీపట్నం ? ఆరాంఘర్, ఎల్బీనగర్ ? ఇబ్రహీంపట్నం, ఉప్పల్ ? ఘట్‌కేసర్ మార్గాల్లో విద్యార్థులు భారీ సంఖ్యలో రాకపోకలు సాగిస్తారు. కాబట్టి ఇక్కడ ఈ కొత్త బస్సులను అత్యధిక సంఖ్యలో ప్రవేశపెట్టడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా అరికట్టవచ్చునని అధికారులు భావిస్తున్నారు. ఈ కొత్త భద్రతా చర్యల వల్ల ఫుట్‌బోర్డు ప్రమాదాలు తగ్గుతాయని.. ప్రయాణం సురక్షితంగా మారుతుందని ఆర్టీసీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# ఆసియా ఖండంలోనే నోబెల్ అందుకున్న మొదటి శాస్త్రవేత్త సర్ సివి రామన్


## -నేడు ఆయన వర్ధంతి




ఒక రోజు మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ప్రముఖ ఇంగ్లిష్ ప్రొఫెసర్ ఇలియట్ డిగ్రీ తరగతి గదిలోకి ప్రవేశించారు. గదిలో మూడో వరుసలో కూర్చున్న ఓ విద్యార్థిని చూసి ఆశ్చర్యంతో..'నీవు ఈ క్లాసు విద్యార్థివేనా?' అని ప్రశ్నించాడు. కళాశాలలో కొత్తగా చేరిన ఆ విద్యార్థి లేచి నిలబడి.."ఔను, సర్ నేను ఈ తరగతి విద్యార్థినే. కాని నా వయసు 13 ఏళ్లు. నేను ఇంటర్ మీడియట్ విద్యను వాల్టేర్ కాలేజీలో పూర్తి చేశాను. నా పేరు సి.వి. రామన్" అని సమాధానం నిర్భయంగా చెప్పాడు. ప్రొఫెసర్ వేసిన ప్రశ్నలన్నింటికీ ధైర్యంగా చకచకా జవాబు చెప్పాడు. ప్రొఫెసర్, ఆ బాలుని తెలివితేటలకు ముగ్ధుడయ్యాడు. నాటి నుంచి ప్రొఫెసర్ ఇలియట్ ప్రియశిష్యులలో ఒకడయ్యాడు సి.వి. రామన్. ఆసియా ఖండంలోనే మొదటి నోబెల్ బహుమతి అందుకున్న శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ గురించి ఈరోజు తెలుసుకుందాం!మేగజైన్‌లోకి రామన్ వ్యాసం.. రామన్ ఫిజిక్స్ నుంచి పీజీ పూర్తి చేసినందున భౌతిక శాస్త్రంలో పరిశోధనలు ప్రారంభించారు. తన 18వ ఏటనే కాంతికి సంబంధించిన ధర్మాలపై రాసిన వ్యాసం లండన్ నుంచి వెలువడే ఫిలసాఫికల్ మేగజైన్‌లో ప్రచురితమైంది. ఆయనలోని పరిశోధనాభిరుచిని పరిశీలించిన అధ్యాపకులు ప్రోత్సహించి ఇంగ్లాండు వెళ్లి పరిశోధన చేయమన్నారు. కానీ, ఆయనకు ఆరోగ్యం సహకరించలేదు. వైద్యులు ఇంగ్లండ్ వాతావరణంలో ఇబ్బందులు ఎదుర్కొంటావని హెచ్చరించారు. దీంతో ఆయన ఇంగ్లండ్ ప్రయాణం రద్దు చేసుకున్నాడు. అనంతరం ఎంఏ చదివి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగంలో చేరారు.బాల్యంలోనే గోల్డ్‌మెడల్..:చంద్రశేఖర్ వెంకటరామన్ 1888 నవంబర్ 7 వ తేదీన తమిళనాడులోని తిరుచునాపల్లి సమీపంలోని అయ్యన్ పెటాయ్ అనే గ్రామంలో జన్మించాడు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. వారిది మధ్య తరగతి కుటుంబం. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండేవారు. రామన్ విశాఖపట్నంలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేశారు. చిన్నతనం నుంచి విజ్ఞాన శాస్త్ర విషయాల పట్ల అమితమైన ఆసక్తిని ప్రదర్శించేవారు. ఆయన తండ్రి భౌతిక అధ్యాపకులవడం, అతనిని భౌతికశాస్త్రం వైపుమరింత కుతూహలం పెంచుకునేలా చేసింది. చిన్నతనం నుంచి తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్న రామన్ తన 12వ ఏట మెట్రిక్యులేషన్ (ఫిజిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించి) పూర్తి చేశాడు. 1907లో ఎంఎస్సీ (ఫిజిక్స్)లో యూనివర్సిటీలో ప్రథమ స్థానంలో నిలిచారు.ఉపాధ్యాయ వృత్తిలో...:1917లో ప్రభుత్వ ఫైనాన్స్ ఉద్యోగానికి రాజీనామా చేసిన రామన్.. యూనివర్శిటీ ఆఫ్ కలకత్తాలో ఫిజిక్స్ లెక్చరర్‌గా చేరారు. అదే సమయంలో కలకత్తాలోని ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్ (ఐఏసీఎస్)లో పరిశోధనను కొనసాగించాడు. ఈ సమయంలో ఎంతోమంది ఆయనకు శిష్యులయ్యారు. వారిలో చాలా మంది జాతీయ స్థాయిలో తర్వాత కాలంలో ప్రముఖ శాస్త్రవేత్తలుగా ఎదిగారు. 1920 ఫిబ్రవరి 28న కె.ఎస్ కృష్ణన్‌తో సహా ఐఏసీఎస్‌లో కాంతి విక్షేపణంపై పరిశోధన చేయడం ప్రారంభించారు. తర్వాత కాలంలో ఇది రామన్ ఎఫెక్ట్‌గా రూపుదిద్దుకుంది. రామన్ ఎఫెక్ట్ అన్వేషణలో కె.ఎస్ కృష్ణన్ పాత్ర కూడా ఎంతో ఉంది. కానీ ఆశ్చర్యకరంగా ఆయన నోబెల్ పురస్కారాన్ని ఉమ్మడిగా అందుకోలేక పోయారు. కానీ, నోబెల్ పురస్కార ప్రసంగంలో ఆయన పేరును ప్రముఖంగా ప్రస్తావించడం గమనార్హం. సముద్రపు నీటిపై సూర్యకాంతి పడినప్పుడు ఆ కాంతి లోని నీలం రంగు ఎక్కువగా పరిక్షేపం చెంది మన కంటికి చేరడం వల్లనే సముద్రం నీలంగా కనిపిస్తుంది ఇది రామన్ ఎఫెక్ట్ ఫలితం. "కాంతి కిరణాలు ఒక ద్రవ పదార్థంపై పడినప్పుడు ఆ కాంతి పరిక్షేపం చెందుతుంది. అంటే కాంతి కిరణాల్లోని ఫోటాన్ కణాలు, ద్రవ పదార్థాల పరమాణువులపై పడి పరిక్షేపం చెందుతాయి. చాలా ఫోటాన్లు పడేటప్పటి పౌనఃపున్యంలోనే చెదిరిపోతే, కొన్ని ఫోటాన్లు మాత్రం అంతకు తక్కువ పౌనఃపున్యంతో పరిక్షేపం చెందుతాయి. అంటే పడిన కాంతిలో కొంత భాగం మాత్రం వేరే పౌనఃపున్యంతో వెనుదిరుగుతుంది. ఇదే రామన్ ఎఫెక్ట్. దీని ద్వారా రసాయనిక పదార్థాలలో అణు, పరమాణు నిర్మాణాల పరిశీలన చేయవచ్చు. పలు పరిశ్రమల్లో కృత్రిమ రసాయనిక సమ్మేళనాలను కూడా పరీక్షించవచ్చు. నోబెల్ బహుమతి పొందిన తొలి శాస్త్రవేత్త...:భారతదేశంలోనేగాక ఆసియా ఖండంలోనూ నోబెల్ అందుకున్న మొదటి శాస్త్రవేత్త సర్.సి.వి రామన్. భౌతిక శాస్త్రంలో 'రామన్ ఎఫెక్ట్'కుగానూ ఆయనకు 1930లో నోబెల్ బహుమతి లభించింది. అనంతరం 1954లో భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న పురస్కారంతో సత్కరించింది. అతను 82 సంవత్సరాల వయస్సులో 21 నవంబర్ 1970న తెల్లవారుజామున సహజ కారణాలతో మరణించాడు.రామన్ పరిశోధన ఫలితాన్ని ధృవపరిచిన రోజును (ఫిబ్రవరి 28) జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహిస్తోంది.ప్రముఖ బెనారస్ హిందూ యూనివర్శిటీకి రామన్ శంకుస్థాపన చేశారు.1947లో సీవీ రామన్‌ను కేంద్ర ప్రభుత్వం మొదటి జాతీయ ప్రొఫెసర్‌గా నియమించింది.లెనిన్ శాంతి పురస్కారం, హ్యూగ్స్ పురస్కారం, ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ కూడా రామన్‌ను వరించాయి. నేటికి వైద్య రంగంలో మందుల విశ్లేషణకు రామన్ ఎఫెక్ట్‌నే వినియోగిస్తున్నారు.

# నేడు ప్రపంచ మత్స్య దినోత్సవం

## -మత్స్యకారులందరికీ ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలు




ప్రపంచ మత్స్య దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం నవంబరు 21న ప్రపంచవ్యాప్తంగా మత్స్యకారులందరు నిర్వహించుకునే పండుగ. మత్స్యకారులకు గుర్తింపును అందించడంకోసం, మత్స్య పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలనే ఆకాంక్షతో ఆరోగ్యకరమైన సముద్ర పర్యావరణ వ్యవస్థల ప్రాముఖ్యతను తెలియపరచడానికి మత్స్యకార సంఘాలు ఈ దినోత్సవం నిర్వహిస్తాయి.1997లో న్యూఢిల్లీ వేదికగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మత్స్యకారులు, వ్యాపారస్తులు సమవేశమై దీనిపై సుదీర్ఘంగా చర్చించారు. 1998లో నిర్వహించిన ప్రపంచ మత్స్య సదస్సులో పాల్గొన్న అన్ని దేశాల ప్రతినిధుల సమక్షంలో ప్రతి సంవత్సం నవంబరు 21ని ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని జరుపుకోవాలని ఆ సదస్సు వేదికగా అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ పిలుపునిచ్చాడు. దాంతో ప్రపంచ దేశాలన్నీ ఆమోదించి, నవంబరు 21న ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి.ఈ రోజున మత్స్యకారులు బైక్ ర్యాలీలు, కార్ల మార్చ్‌ల నిర్వహిస్తారు.మత్స్యకారులు వారి స్వంత ప్రత్యేకమైన, విశిష్టమైన సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేసి నృత్యం, పాటల, నాటక ప్రదర్శనలు చేస్తారు.సభలు, సమావేశాలు, సదస్సులు నిర్వహించి ఓవర్ ఫిషింగ్, యాంత్రీకరణ వంటి సమస్యలను హైలైట్ చేయడంతోపాటు ప్రపంచంలోని మత్స్య సంపదను కాపాడుకునే విధంగా తీసుకోవలసిన చర్యల గురించి, ప్రపంచ పర్యావరణం ఎదుర్కొంటున్న, వాతారవణంలో పెరుగుతున్న సమస్యల మీద ఈ చర్చలు జరుపుతారు.

# నేడు ప్రపంచ టెలివిజన్ దినోత్సవం




మన దైనందిన జీవితంలో టెలివిజన్ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేయడానికి ప్రతి సంవత్సరం నవంబర్ 21ని ప్రపంచ టెలివిజన్ దినోత్సవం జరుపుకుంటారు. మొబైల్‌లు మరియు ల్యాప్‌టాప్‌ల ద్వారా ఒకే ట్యాప్‌లో మొత్తం ప్రపంచ సమాచారం మనకు అందుబాటులో ఉన్నందున, టెలివిజన్‌కు ఇప్పటికీ ప్రాముఖ్యత ఉందా అని చాలా మంది ఆలోచిస్తారు. మేము వారికి తెలియజేయండి, టెలివిజన్ ప్రపంచంలోనే అతిపెద్ద వీడియో వినియోగం మరియు జఔ యొక్క ఇటీవలి డేటా ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా మొత్తం 2019 బిలియన్ పే టీవీ కుటుంబాలు ఉన్నాయి, ఇవి 1.7లో 1.67 బిలియన్లుగా ఉన్నాయి. అదే డేటా ప్రకారం, 2018 నాటికి , ప్రపంచంలో దాదాపు 2023 బిలియన్ టీవీ సెట్‌లు ఉంటాయి.ప్రపంచ టెలివిజన్ దినోత్సవం టెలివిజన్ యొక్క శక్తి మరియు ప్రజల అభిప్రాయాన్ని రూపొందించడంలో మరియు ప్రపంచ రాజకీయాలను ప్రభావితం చేయడంలో దాని పాత్ర గురించి ప్రజలకు అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# సర్పంచ్ ఎన్నికలు జరపకపోవడం వల్ల వల్లకాడులుగా మారిన గ్రామాలు



(ప్రజాబలం ప్రతినిధి )కరీంనగర్ నవంబర్ 20 సర్పంచ్ ఎన్నికలు జరపకపోవడం వల్ల గ్రామాలు వల్లకాడులుగా మారాయని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ తెలిపారు. బల్బులు పెట్టే వాళ్ళు లేరని, మురికి కాలువలు సాఫ్ చేసేవారు లేరని విమర్శించారు. గురువారం ఈటల మీడియాతో మాట్లాడారు. ప్రజల అవసరాలను పట్టించుకునే నాధుడే లేడని, 15 ఫైనాన్స్ కమిషన్ నిధులు, ఫర్ క్యాపిటా నిధులు ఎన్నికలు జరగకుంటే రావు అని, అవి వస్తేనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. రెండేళ్లుగా అభివృద్ధి కుంటుపడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తు ఉండదని, గ్రామాల్లో ఉండి ప్రజలకు సేవ చేసి సమస్యలను పరిష్కరిస్తానని విశ్వాసం కల్పించే వారిని ఎన్నుకుంటారని తెలియజేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కువ మందిని గెలిపించడానికి బిజెపి నాయకుడిగా తన ప్రయత్నం చేస్తున్నానని, బిల్లులు రాక సర్పంచులు, ఉపసర్పంచ్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, బకాయిలన్నీ వెంటనే చెల్లించి పోటీ చేసే వారిలో విశ్వాసాన్ని నెలకొల్పాలని ఈటల డిమాండ్ చేశారు. మా నాయకుల మధ్య విభేదాలు ఉన్నాయనేది కొన్ని ఛానెల్స్, యూ ట్యూబ్ చానల్స్, సోషల్ మీడియా సృష్టిస్తున్నాయని మండిపడ్డారు.

# రైతు గోస పట్టించుకోని ప్రభుత్వం

## నష్టపోయిన రైతులకు మీరు ప్రకటించిన 10 వేలు వెంటనే ఇవ్వాలి

## ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్



జమ్మికుంట నవంబర్ 20 (ప్రజాబలం ప్రతినిధి ) పంటలు చేతికి వచ్చాయి కానీ కాంటాలు లేవు, మిల్లుల్లో రోజుల తరబడి ధాన్యం దింపుకోకుండా ఇబ్బంది పెడుతున్నారు. క్వింటాల్ కి 8 కేజీల తరుగు తీస్తున్నారు. ఆరుగాలం కష్టపడితే ఈ దోపిడీ ఎందీ అని రైతులు అడుగుతున్నారు. మీరు సన్న వడ్లకు ఐదువందల రూపాయల బోనస్ ఇస్తా అన్నారు.. ఇంకా అందరికీ అందలేదు ఈసారి అయినా ప్రతి రైతుకు అందించాలని కోరుతున్నాను. - రెండు లక్షల రుణమాఫీ కూడా ఇంకా పెండింగ్ లో ఉంది. - వర్షాలు పడి వరి మునిగింది, తుఫాను మట్టి పాలు చేసింది.. - నష్టపోయిన రైతులకు మీరు ప్రకటించిన 10 వేలు వెంటనే ఇవ్వాలానీ డిమాండ్ చేసారు. - పత్తి విషయంలో కూడా నాన్చకుండా కొనుగోళ్లు చేయాలి. - 7 క్వింటాల్ నిబంధన లేకుండా కొనుగోళ్లు చేయాలని కోరుతున్నాం. సీసీఐ కూడా వర్షం వల్ల నష్టపోయి ఉన్నారు కాబట్టి నిబంధనలు సడలించాలి. - ఫసల్ భీమా రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చెల్లిస్తే రైతులకు ఇబ్బంది ఉండేది కాదన్నారు.

మెజారిటీ సీట్లు మావే :

ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో అత్యధిక వార్డు మెంబర్స్, సర్పంచులను, ఎంపీటీసీ,ఎంపీపీ, జీపీటీసీలను గెలిపించుకుంటాం. - వీరంతా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉంటారు. వారికి ఉన్నంత అవగాహన మాకు కూడా ఉండదు. - ఎమ్మెల్యేగా గెలవాలి అంటే వీరి పాత్ర కీలకం. - ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంది. - రెండు మున్సిపాలిటీలలో కూడా బూత్ పటిష్టం చేసుకొని గెలిపించుకుంటాం. - 107 గ్రామ పంచాయితీలలో మెజారిటీ గెలిచే సత్తా మాకే ఉంది. - ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎలా కష్టపడ్డానో ఇప్పుడు కూడా అంతే కష్టపడి గెలిపించుకుంటాం. - త్వరలోనే నాయకులు కార్యకర్తలందరితో స్ట్రాటజీ మీటింగ్ పెట్టుకుంటాం. - సర్పంచ్ లను గెలిపించుకొనే భాద్యత నాది. నేను ఇక్కడికి వచ్చాక గత 20 ఏళ్లలో జెడ్పీటీసీ,ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్ ఓడిపోయింది లేదు. 80 శాతం సర్పచులు మావే. ప్రతి ఎన్నికలో భారీ మెజారిటీతో గెలిపించుకున్నామన్నారు.. హుజూరాబాద్ ప్రజలకు నా విజ్ఞప్తి మా వాళ్ళని గెలిపించి ఇవ్వండి. పనులు చేయించే జిమ్మేదార్ నాది అని హామీ ఇస్తున్న.- నేను ఎమ్మెల్యేగా గెలిచిన ఒక సవత్సరం తరువాత ఏడాదిగా ఏం చేశారు అని ధర్నా చేశారు.. - మరి ఇప్పుడు గెలిచి రెండేళ్లు అవుతుంది ఏం చేశారు.. మీ ముఖం ఎక్కడ పెట్టుకుంటారు అని అడుగుతున్న. - ప్రజలు చీకట్లో ఉండి పోయినం బిడ్డ అని ఏడుస్తున్నారు. అయిపోయింది ఏదో అయిపోయింది అప్పుడప్పుడు రా బిడ్డ అని అడుగుతున్నారు. నువ్వు రాకపోతే వెలుగు లేదని ప్రజలంటున్నారు. - నేను మీడియాను, సోషల్ మీడియాను నమ్ముకున్న వాణ్ణి కాదు. - ప్రజలను, ధర్మాన్ని, పనిని నమ్ముకున్న వాణ్ణి. - 25 ఏళ్లు ఇలానే బ్రతికిన. ఉన్నదాన్నే చెప్పుకునే తెలివి లేని వాళ్ళం. నన్ను 25 ఏళ్లు గుండెల్లో పెట్టుకున్న గడ్డ హుజూరాబాద్.ఈ ప్రజలను ఎలా మర్చిపోతా.- తట్టెడు మట్టి తీయలేదు అన్నారు కదా.. మీరు వంద స్పీడ్ తిరుగుతున్న 4 లైన్ల రోడ్లు ఎవరు వేశారు? - కంటిరెప్పపాటు కరెంటు పోకుండా ఉండే సబ్ స్టేషన్లు ఎవరు కట్టించారు, - ఎప్పుడు జలకళ ఉండేలా చెక్ డామ్ లు నిర్మించింది ఎవరు, - కమలాపూర్లో ఎడ్యుకేషన హబ్ తయారు చేసింది ఎవరు.. - ఇవన్నీ మా ప్రజలకు తెలుసు. - దొంగముఖాలకు అర్థం కావు.. అబద్ధాలు నమ్ముకొని బ్రతికే వారు.. వారికి ప్రజలే బుద్ధి చెప్తారు.

## కొట్లాది అక్రమ నగదు గుర్తింపు

హైదరాబాద్ హైదరాబాద్ 'పిస్తా హౌస్' యజమానింట్లో కోట్ల కొలదీ నగదు ఐటీ అధికారుల తనిఖీలో గుర్తించారు. పన్నుల ఎగవేత ఆరోపణలతో ఏకకాలంలో సోదాలు జరిగిన విష్యం తెలిసిందే. పిస్తాహౌస్ యజమాని నివాసంలో రూ.5 కోట్ల నగదు గుర్తించారు. నిన్న ఉదయం నుంచి దాదాపు 35 బృందాలు నగరంలోని 30కి పైగా ప్రాంతాల్లో ఈ సోదాలు నిర్వహించాయి. హోటళ్లలో జరిపిన తనిఖీల్లో వ్యాపార లావాదేవీలకు సంబంధించిన కీలక పత్రాలతో పాటు, పెద్ద సంఖ్యలో హార్డిస్కను అధికారులు సీజ్ చేశారు. ముఖ్యంగా ఆన్లైన్ ఫుడ్ డెలివరీ యాప్ల ద్వారా వచ్చే ఆర్డర్లకు, సంస్థ చూపిస్తున్న లెక్కలకు మధ్య భారీ తేడాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు.

# మహిళలకు చీరలు ఇస్తే వారు "కోటీశ్వరులు" ఎట్లా అవుతారు..

### చీరలు ఇస్తే మహిళల ఉన్నతి ఎట్లా జరుగుతుంది?

### సారె అంటే రేవంత్ రెడ్డి కి అర్థం తెలుసా? సారె ఎవరు ఎవరికి, ఏ సందర్భంలో ఇస్తారు?

### సారె రూపంలో ఆడబిడ్డల తెలంగాణ సాంప్రదాయాన్ని అవమానించొద్దు

### కేవలం ఎన్నికల వేళ చీరలు ఇచ్చి మోసం చేయాలనుకోవడం దుర్మార్గం

### చీరలు పంపిణీ చేస్తున్న ఉద్దేశ్యం రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్ కోసం మాత్రమే

### బిజెపి తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు



హైదరాబాద్ నవంబర్ 20(ప్రజాబలం ప్రతినిధి ) నిన్న సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కానీ కోటి మంది మహిళలకు చీరలు ఇస్తే వారు "కోటీశ్వరులు" ఎట్లా అవుతారో మహిళలందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. చీరల పంపిణీ ద్వారా మహిళల ఉన్నతి, తెలంగాణ ప్రగతి జరుగుతుందని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. చీరలు ఇస్తే మహిళల ఉన్నతి ఎట్లా జరుగుతుంది? దాని ద్వారా తెలంగాణ ప్రగతి ఎట్లా జరుగుతుంది? అనేది రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి డిమాండ్ చేసారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావ్వేశం లో మాట్లాడుతూ సారె రూపంలో చీరలు పెట్టాలని ఒక ఆలోచన వచ్చింది - అది మంచిదే.కానీ%ో% సారె అంటే రేవంత్ రెడ్డి కి అర్థం తెలుసా? సారె ఎవరు ఎవరికి, ఏ సందర్భంలో ఇస్తారు అనేది రేవంత్ రెడ్డికి తెలుసా?సారె అంటే ు బియ్యం నుంచి బంగారం వరకూ, పుట్టింటి వాళ్లు ఆడపిల్లలకు ఇచ్చే ఒక ఆభరణం. దాన్ని మీరు ఏ సందర్భంలో ఇస్తున్నారు? అనేది ముఖ్యంగా రేవంత్ రెడ్డి గారు తెలుసుకోవాలి.రేవంత్ రెడ్డికి నిజంగా మీ బానిసత్వ స్వభావాన్ని నిరూపించుకోవాలని అనిపిస్తే ు ఇందిరాగాంధీ జయంతి నుంచి సోనియా గాంధీ జయంతి (డిసెంబర్ 9) వరకు 21 రోజులు జపమాల వేసుకోండి. వారికి పొర్లుదండాలు పెట్టండి. కానీ సారె రూపంలో ఆడబిడ్డల తెలంగాణ సాంప్రదాయాన్ని అవమానించొద్దు.ఈ రాష్ట్రంలో కోటి 68 లక్షల మహిళలు ఉన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం కోటి చీరలు మాత్రమే పంచుతానంటోంది. మిగతా 68 లక్షల మహిళలు ఎందుకు కనిపించడం లేదు..?సారె పెట్టాలంటే దానికి ఒక సందర్భం ఉంటుంది. మరి ఇప్పుడు ఏ పండగ ఉంది?కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ు రెండు దసరాలు, రెండుసార్లు దీపావళి, రెండు ఉగాదులు.. ఇలా పండుగలు వచ్చాయి. అప్పుడు గుర్తుకురాని మహిళలు.. ఇప్పుడు అకస్మాత్తుగా ఏ సందర్భంలో గుర్తొచ్చారు? ఇప్పుడు సడెన్‌గా వారి మీద ప్రేమ కురిపించి చీరలు పెట్టడం వెనుక అర్థం ఏంటి?అదికాక ు ఈ చీరల పంపిణీని విడతల వారీగా చేస్తున్నారు. మొదటి విడత ు డిసెంబర్ 9 వరకురెండో విడత ు మార్చిలో. మొదటి విడతలో 65 లక్షల చీరలు గ్రామీణ మహిళలకు, రెండో విడతలో 35 లక్షల చీరలు అర్బన్ మహిళలకు. ఎందుకు?ఎందుకంటే డిసెంబర్ 15న గ్రామ పంచాయతీ ఎలక్షన్ల నోటిఫికేషన్ విడుదల చేస్తారు.తర్వాత లోకల్ బాడీ ఎలక్షన్స్. అందుకే ు మహిళలను మోసం చేయడానికి, మహిళ ఓటు బ్యాంక్ కోసం కొత్త డ్రామా తెరపైకి తెచ్చారు.రేవంత్ రెడ్డి కొత్తగా నేర్చుకున్నది ఏమిటంటే ు పక్క రాష్ట్రాల ఎలక్షన్ ఫలితాలు. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ ు ఎక్కడైతే మోదీ "లఖ్ పతి దీదీ" వంటి స్కీమ్స్ వల్ల మహిళలకు ప్రయోజనం జరిగిందో అక్కడ మహిళల ఓటు బ్యాంకు ఎలా పెరిగిందో చూసి%ో% "తమకెందుకు ఇదే ఆలోచన రావద్దు?" అని అనుకున్నారు.మహిళలు..భవిష్యత్తులో వాళ్ళ కాళ్ల మీద నిలబడేలా సంక్షేమ కార్యక్రమాలు చేస్తే బాగుంటుంది. కాని కేవలం ఎన్నికల వేళ చీరలు ఇచ్చి మోసం చేయాలనుకోవడం దుర్మార్గం.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలన్నింటిని ఇప్పుడు తుడిచేసుకోవాలని చూస్తున్నారు. అధికారపీఠంలోకి వచ్చేముందు మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు ఎందుకు అమలు చేయడంలేదు?మహిళలు గుర్తు చేసుకోవలసిన విషయం: కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు చీరలు పంపిణీ చేస్తున్న ఉద్దేశ్యం రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్ కోసం మాత్రమే. కేంద్ర ప్రభుత్వం మహిళా సమృద్ధి యోజన కింద ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ క్రియేట్ చేసుకుని, వాళ్లకు ట్రైనింగ్ సెషన్స్ ఇచ్చి, మైక్రో క్రెడిట్స్ అందించే విధంగా ఆదుకుంటోంది.అలాగే, నాబార్డ్, బ్యాంక్ లింకేజ్ ద్వారా క్రెడిట్స్ అందించడం కూడా ఈ పథకాల కింద జరుగుతుంది.కేంద్ర ప్రభుత్వం ఈ స్కీమ్స్ ను మన రాష్ట్రంలోని సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ కి ఇచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం అవి మహిళలకు అందించకుండా కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలను ఏవైతే చీరల ద్వారా మోసం చేయాలనుకుంటుందో.., మహిళలు ఆ చీరలనే కట్టుకొని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేస్తారు.అభయహస్తం అంటూ కాంగ్రెస్ పార్టీ చూపుతున్నదాన్ని, మహిళలే భస్మాసుర హస్తంగా మార్చి తగిన బుద్ధిచెబుతారబని హెచ్చరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి రావాలి

## పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన కేంద్ర మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషీ



(ప్రజాబలం ప్రతినిధి ) నల్లగొండ నవంబర్ 20స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకురావడానికి నల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఒక ముఖ్య సమావేశం జరిగింది.ఈ సమావేశానికి కేంద్ర మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషీ ముఖ్య అతిథిగా హాజరై, రాబోయే ఎన్నికల సందర్భంలో పార్టీ సిద్ధత, బూత్ మేనేజ్‌మెంట్, ప్రజల అనుసంధానం వంటి అంశాలపై కీలక సూచనలు చేశారు.ఈసమావేశంలో జిల్లా ఎన్నికల ప్రభారి, మాజీ ఎంపీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పాల్గొని, జిల్లా స్థాయి పార్టీ బలోపేతంపై, గ్రామం నుంచి బూత్ వరకు అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికపై స్పష్టమైన దిశానిర్దేశం అందించారు.ఈ సమావేశానికి జిల్లా ప్రధాన నాయకులు, మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, కౌన్సిలర్లు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ వ్యూహాత్మకంగా బలంగా పోటీ చేయడం ప్రతి బూత్‌లో ఓటర్లను చేరుకునే ప్రత్యేక కార్యక్రమాల అమలుప్రజా సమస్యలను గుర్తించి పార్టీ వేదికగా పరిష్కారం కోసం చురుకైన చర్యలు గ్రామం నుండి జిల్లా వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంవంటి అంశాలపై పార్టీ శ్రేణులకు మార్గదర్శకాలు అందించారు.పార్టీ శ్రేణులంతా ఏకమై, అంకితభావంతో పనిచేస్తే రాబోయే ఎన్నికల్లో ప్రతి బూత్‌లో బీజేపీ ముందంజలో నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు నిష్పక్షపాతంగా, స్పష్టంగా వివరించే బాధ్యత ప్రతి కార్యకర్తదేనని పేర్కొన్నారు.సమావేశం ముగింపులో మండల మరియు బూత్ స్థాయిల్లో ప్రత్యేక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. వీరేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


# హైదరాబాద్‌లో లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం (సీవోఎల్‌టీఈ) ప్రారంభించిన జయంత్ చౌధరి

**"అత్యంత వృద్ధిని సాధించే దశాబ్దంలోకి భారత సరకు రవాణా రంగం ప్రవేశిస్తోంది, దాని కోసం ఆధునికమైన, భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉన్న నైపుణ్య శక్తి అవసరం" - హైదరాబాద్‌లో లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం (సీవోఎల్‌టీఈ) ప్రారంభ కార్యక్రమంలో జయంత్ చౌధరి**

**లాజిస్టిక్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ (ఎల్ఎస్‌సీ) సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన రెడింగ్టన్ సీఎస్ఆర్ విభాగమైన రెడింగ్టన్ ఫౌండేషన్**

**ఎగ్జిమ్ అసోసియేట్, ఫోర్క్‌లిఫ్ట్ ఆపరేటర్, వేర్‌హౌజ్ అసోసియేట్ ఎగ్జిక్యూటివ్, సప్లయ్ చెయిన్ ఎగ్జిక్యూటివ్ లాంటి ఉద్యోగాల రూపంలోనూ, అధునాతన సిమ్యులేషన్ ప్రయోగశాలలు, సాంకేతిక ఆధారిత శిక్షణ రూపంలోనూ- హైదరాబాద్ లోని లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం బలోపేతం కానున్న తెలంగాణ సరకు రవాణా రంగం ,పరిశ్రమ 4.0 నియమాలను, నూతన సరఫరా వ్యవస్థ సాంకేతికతలను పాఠ్య ప్రణాళికలో చేర్చనున్న ,హైదరాబాద్ లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం,ఈ సంస్థ ద్వారా తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు**






హైదరాబాద్, 2025, నవంబర్ 20: "జాతీయ లాజిస్టిక్స్ విధానం, పీఎం గతిశక్తి, బహుళ విధ మౌలికవసతుల్లో అపూర్వమైన పెట్టుబడులతో భారీ వృద్ధిని సాధించే దశాబ్దంలోకి భారతీయ సరకు రవాణా రంగం అడుగుపెడుతోంది. కానీ, ఆధునిక శ్రామిక శక్తిని, భవిష్యత్తు అవసరాలకు తగిన వ్యవస్థలను మనం తయారుచేసినప్పుడు మాత్రమే ఈ మార్పు కొనసాగుతుంది" అని కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పారిశ్రామిక రంగం (ఎంఎస్‌డీఈ) సహాయ మంత్రి (స్వతంత్ర), విద్యా శాఖ సహాయ మంత్రి శ్రీ జయంత్ చౌధరి అన్నారు.

ఈ రోజు హైదరాబాద్‌లోని ఎన్ఎస్‌టీఐ క్యాంపస్‌లో లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మంత్రి ప్రసంగించారు. భారతీయ సరకు రవాణా రంగంలో సాంకేతిక ఆధారిత నైపుణ్యాభివృద్ధిలో కీలకమైన దశను ఈ కార్యక్రమం సూచిస్తుంది. లాజిస్టిక్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ (ఎల్ఎస్‌సీ) సహకారంతో రెడింగ్టన్ లిమిటెడ్ సీఎస్ఆర్ విభాగమైన రెడింగ్టన్ ఫౌండేషన్ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.

చెన్నైలో 2024 జనవరిలో ప్రారంభమై.. ఆధునికమైన, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉన్న సరకు రవాణా నైపుణ్యాలకు ప్రామాణికంగా నిలిచిన లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం విజయవంతమైన అనంతరం హైదరాబాద్ లో దీనిని ఏర్పాటు చేశారు. అత్యాధునికమైన ఏఆర్/వీర్ విధానాలు, ఇండస్ట్రీ-గ్రేడ్ సిమ్యులేటర్లు, విద్యాసంస్థలు, పరిశ్రమల సహకారంతో నిరుద్యోగ యువతకు, ఉద్యోగులకు గతేడాదిగా చెన్నై కేంద్రం నైపుణ్య శిక్షణ ఇస్తోంది. ఈ శిక్షణ విధానం వల్ల కలిగే అధిక ప్రభావాన్ని, దాని ఉపయోగాన్ని ఈ కేంద్రం సాధించిన ఫలితాలు వివరించాయి. దీంతో దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోన్న లాజిస్టిక్స్ కేంద్రాల్లో ఒకటైన హైదరాబాద్‌లో దీని ఏర్పాటుకు మార్గం సుగమం అయింది.

"భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా సాంకేతిక ఆధారితమైన, పరిశ్రమలు, వాస్తవ కార్యాచరణ అవసరాలకు అనుగుణంగా సరకు రవాణా నైపుణ్యాలు ఎలా ఉండాలో హైదరాబాద్లో ఏర్పాటు చేసిన లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణా కేంద్రం లాంటి సంస్థలు వివరిస్తాయి.

ఆటోమేషన్, డిజిటల్ సరఫరా వ్యవస్థలు, కొత్త రవాణా విధానాలు ఈ రంగాన్ని పునర్నిర్వచిస్తున్న నేపథ్యంలో ఈ పోటీలో భారత్‌కు వెన్నుదన్నుగా నిపుణులు నిలుస్తారు.

మా ఉద్దేశం స్పష్టంగా ఉంది. భారతీయ సరకు రవాణా ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్నీ, స్థిరత్వాన్నీ, ప్రపంచ నాయకత్వాన్నీ ముందుకు నడిపించేలా లక్షలాదిమంది భారతీయ యువతకు నైపుణ్యాలను అందించడం" అని ఆయన అన్నారు.

ట్రక్ డ్రైవింగ్, గిడ్డంగి కార్యకలాపాలు, ఫోర్క్‌లిఫ్ట్ నిర్వహణకు సిమ్యులేషన్ ల్యాబులతో సహా ఇతర నైపుణ్యాలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కొత్త కేంద్రం గణనీయంగా పెంపొందిస్తుంది. ఎల్ఎస్‌సీ, పారిశ్రామిక నిపుణులతో కలిసి అభివృద్ధి చేసిన బోధనాంశాల్లో పరిశ్రమ 4.0 నియమాలను, నూతన సరఫరా వ్యవస్థ సాంకేతికతలను హైదరాబాద్ లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం చేరుస్తుంది. తద్వారా సాంకేతిక ఆధారిత రవాణా రంగం అంచనాలను అందుకొనేలా.. ఉద్యోగానికి తగిన, భవిష్యత్తు ఆధారిత నైపుణ్యాలను శిక్షణ పొందేవారికి అందిస్తుంది. తెలంగాణ యువతకు ఉద్యోగావకాశాలను పెంపొందించడానికి, ఈ ప్రాంతంలో విస్తృత నైపుణ్యాలున్న శ్రామిక శక్తిని నిర్మించడానికి ఈ కేంద్రం దోహదపడుతుంది.

"భారతీయ సరకు రవాణా రంగంలో ఉద్యోగాలను సాంకేతిక ఆధారిత శిక్షణ ఎలా మార్చగలదో చెన్నైలోని లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం చూపించింది. దీనికి లభించిన గొప్ప స్పందన , బలమైన పారిశ్రామిక సహకారాన్నీ, మెరుగైన ఉద్యోగ సన్నద్ధతను చూసిన అనంతరం దేశవ్యాప్తంగా ఈ శిక్షణను విస్తరించగలమనే మా విశ్వాసం మరింత బలపడింది. లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా అంతర్జాతీయ స్థాయి సిమ్యులేటర్లు, డిజిటల్ శిక్షణ పరికరాలు, పరిశ్రమ ఆధారిత శిక్షణను హైదరాబాద్‌కు తీసుకొస్తున్నాం. వేగంగా రూపాంతరం చెందుతున్న, సాంకేతిక ఆధారిత సరకు రవాణా రంగం అవసరాలను తీర్చగలిగే, భారత ఆర్థిక పురోగతికి అర్థవంతంగా సహకరించే భవిష్యత్తు అవసరాలకు తగిన నిపుణులను తయారు చేయడమే మా లక్ష్యం" అని రెడింగ్టన్ లిమిటెడ్ సంస్థ అంతర్జాతీయ చీఫ్ సస్టెయినబిలిటీ ఆఫీసర్ ఆర్ వెంకటేష్ అన్నారు.దేశవ్యాప్తంగా సరకు రవాణా, సరఫరా వ్యవస్థ నిర్వహణలో నైపుణ్యాలను బలోపేతం చేయడంపై ఎంఎస్‌డీఈకి ఉన్న నిబద్ధతను హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం స్పష్టం చేస్తుంది. ప్రతి రంగానికి ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ కేంద్రాలను అభివృద్ధి చేయడంపై మంత్రిత్వ శాఖ దృష్టి సారించినందున పరిశ్రమ సామర్థ్యాలను విస్తరించడం, ఉపాధిని పెంపొందించడం, అన్ని రంగాల్లోనూ అంతర్జాతీయంగా పోటీ పడే శ్రామికశక్తిని నిర్మించడం ద్వారా భారతీయ ప్రగతిని ముందుకు నడిపించాలనే ఈ శాఖ లక్ష్యాన్ని తెలియజేస్తుంది.

# నేత కార్మికుల రుణమాఫీ కోసం 33 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

**కొండ లక్ష్మణ బాపూజీ జయంతి సందర్భంగా నేత కార్మికులకు రుణమాఫీ చేస్తానని హామి ఇచ్చిన ముఖ్యమంత్రి**

**ఇచ్చిన మాట ప్రకారం నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రికి మంత్రి తుమ్మల ధన్యవాదాలు**

**ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తితో నేతన్నలకు ఏడాది పొడువున ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వం  మంత్రి తుమ్మల**

**నేత కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ చేనేత అభయహస్తం పథకం అమలు చేస్తున్న ప్రభుత్వం  మంత్రి తుమ్మల**



కొండా లక్ష్మణ బాపూజీ జయంతి సందర్భంగా నేతన్న రుణమాఫీ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్, అందుకోసం ఈ రోజు 33 కోట్లు విడుదల చేయడం జరిగిందని జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నేతన్న సంక్షేమం కోసం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా నేత కార్మికుల తరపున మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నేత కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకురావడంతో పాటు , పునరుద్ధరిండం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వ నిర్ణయాల వలన నేత కార్మికులకు నిరంతర ఉపాధి లభిస్తోందని, అందులో భాగంగా టెస్కోకు రూ.588 కోట్ల విలువైన ఆర్డర్లు రావడం జరిగిందని అన్నారు. నేత కార్మికులకు 365 రోజులు ఉపాధి కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని అన్నారు.

సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల, హన్మకొండ జిల్లాల్లోని 130 %పోూజా, 56 SSI యూనిట్ల ద్వారా ఇందిరా మహిళా శక్తి పథకం కింద సహాయక సంఘాల మహిళా సభ్యులకు అందించే చీరల ఉత్పత్తి జరిగిందని, తద్వారా మహిళలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని వివరించారు.

ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం. 1 ప్రకారం అన్ని శాఖలు అవసరమైన వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేయాలని చెప్పామని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికి యూనిఫాం వస్త్రాలు, రెసిడెన్షియల్ విద్యార్థులందరికి యూనిఫాం వస్త్రాలతో పాటు, తువాళ్లు, శెద్దర్లు, బ్లాంకెట్లు, కార్పెట్లు అందించడం జరుగుతున్నదని, అదేవిధంగా శిశు సంక్షేమ శాఖలోని అంగన్వాడీ ఉపాధ్యాయులకు, హెల్పర్లకు మరియు ఆశా వర్కర్లకు నాణ్యమైన చీరలు అందించడం ద్వారా నేత కార్మికులకు మరియు అనుబంధ కార్మికులకు నిరంతర ఉపాధి లభిస్తోందని అన్నారు.

నేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.168 కోట్లతో తెలంగాణ చేనేత అభయహస్తం పథకంలో భాగంగా మూడు ముఖ్యమైన పథకాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. నేతన్న పొదుపు పథకంలో నేత కార్మికులు నెలసరి వేతనంలో 8% పొదుపు చేస్తే ప్రభుత్వం 16% వాటాను జమ చేస్తుంది. 2024-25లో రూ.290.09 కోట్లు నిధులు 36,133 మంది ఖాతాల్లో జమ చేయబడ్డాయి. 2025-26లో 33,913 మంది ఈ పథకంలో నమోదు చేసుకోగా, వారి ఖాతాల్లో జమ చేయడానికి రూ.13.56 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. మరమగ్గాల రంగంలో కార్మికులు 8% జమ చేస్తే ప్రభుత్వం 8% వాటా రూ.34.07 కోట్లు 11,698 మంది ఖాతాల్లో జమ చేయబడి, మూడు సంవత్సరాల కాలపరిమితి పూర్తికావడంతో పొదుపు మరియు ప్రభుత్వ వాటా కలిపి రూ.68.14 కోట్లను ఆగస్టులో విడుదల చేయడం జరిగింది. నేత కార్మికుల కోసం ఈ పథకం కాలపరిమితిని 36 నెలల నుండి 24 నెలలకు తగ్గించడ జరిగిందని అన్నారు.

నేతన్న భరోసా పథకంలో భాగంగా కనీసం 50% ఉత్పత్తి చేసిన నేత కార్మికులకు సంవత్సరానికి రూ.18,000 మరియు అనుబంధ కార్మికులకు రూ.6,000 ప్రోత్సాహం అందించబడుతుంది. ఈ పథకానికి రూ.12 కోట్లు కేటాయించడం జరిగింది. నేతన్న భద్రత పథకంలో నేత కార్మికులు మరణించినప్పుడు వారి కుటుంబాలకు రూ.5 లక్షలు బీమా కింద ఇవ్వడం జరుతుందని, ఇప్పటివరకు 541 కుటుంబాలకు రూ.27.05 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఈ పథకం కింద వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి నేత కార్మికుడిని బీమా పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ఇప్పటి వరకు 48,670 మంది నేత కార్మికులు నమోదు చేసుకున్నారన్నారు.

రాష్ట్రంలోని నేత కార్మికుల పిల్లలకు ఆధునిక సాంకేతిక విద్యను అందించేందుకు కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ ఏర్పాటు చేసి మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సులు అందించడం జరుగుతుంది.

వేములవాడలో రూ.50 కోట్లతో యార్న్ డిపో ఏర్పాటు చేయబడింది. ఈ యార్న్ డిపో ద్వారా ఇప్పటివరకు 2,368 మెట్రిక్ టన్నుల నూలు 99 మరమగ్గాల మ్యాక్స్ సంఘాలకు సరఫరా చేయడం జరిగింది. ఇది పవర్ లూమ్ ఆసాముల దీర్ఘకాలిక డిమాండ్, ఇది చిన్న యూనిట్ హెూల్డర్లు / ఆసామీలు స్వతంత్రంగా టెస్కో నుండి ఆర్డర్లు తీసుకొని ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుందని మంత్రి తెలిపారు. టెస్కోకు బకాయిలుగా ఉన్న రూ.630 కోట్లు ప్రభుత్వం విడుదల చేసి సహకార సంఘాలు, SSI, MACSలకు చెల్లింపులు చేశామని తెలిపారు.

పవర్ లూమ్ యూనిట్లకు 25 HP వరకు 50% విద్యుత్ సబ్సిడీ అందిస్తున్నామని , మరమగ్గాల కార్మికులకు 10% యార్న్ సబ్సిడీ పథకం కింద 2018 నుండి 2022 వరకు ఉన్న రూ.39.72 కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిందని, అలాగే సిరిసిల్ల అప్పారెల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ ఇండస్ట్రీస్ ప్రారంభించడం ద్వారా 800 మంది మహిళలకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు.

నేత కార్మికులు ఆర్థికంగా బలపడేలా, కుటుంబాలు సుస్థిరంగా నిలిచేలా చేనేత రంగానికి అన్ని విధాల తోడ్పాటు అందించడం మా ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ఈ లక్ష్యం సాధనలో మరిన్ని చర్యలు చేపడతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## మంత్రి సీతక్కను అడ్డుకున్న రైతులు

రామారెడ్డి మండల కేంద్రంలో మంత్రి సీతక్క కు చేదు అనుభవం ఎదురయింది. రైతులు తక్షణమే బోనస్ చెల్లించాలని  మంత్రి ని అడ్డుకున్నారు. ధాన్యం కొనుగోలు చేయాలని నిలదీసారు. మంత్రికి, రైతులకు స్వల్ప వాగ్వాదం జరిగింది.తరువాత మంత్రి  పోలీస్ బందోబస్తు మధ్య వెళ్లిపోయారు.

## బిహార్ సీఎంగా మరోసారి నితీశ్.. కేబినెట్లో ఇద్దరు డిప్యూటీ సీఎంలు

పాట్నా బిహార్ సీఎంగా నితీశ్ కుమార్ మరోసారి బాధ్యతలు చేపట్టారు.  ఎన్డీఏ సభాపక్ష నేతగా నితీశ్ కుమార్ పేరును బీజేపీ ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి నితీశ్ కుమార్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను బిహార్ గవర్నర్కు సమర్పించారు. గురువారం ఉదయం పట్నాలోని గాంధీ మైదానంలో 10వ సారి సీఎంగా నితీశ్ కుమార్, డిప్యూటీ సీఎంలుగా సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హాతో పాటు మరో 19 మంది మంత్రులు ప్రమాణం చేసారు.

# ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేసి, పనులు పూర్తి చేయాలి.

అభివృద్ధి పనులకు ప్రభుత్వ స్థలాలు గుర్తించాలి.

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

వేములవాడ నియోజకవర్గం లో వివిధ అభివృద్ధి పనుల పురోగతి, అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం.

హాజరైన రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్.







**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పనులు పూర్తి చేయాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశించారు. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్, రహదారులు %ర% భవనాలు, పంచాయతీరాజ్, గృహ నిర్మాణ, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులతో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ తో కలిసి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

విద్యుత్ లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు దూరం చేసేందుకు వేములవాడ నియోజకవర్గానికి 220/11,133/11 ఒక్కొక్కటి, 33/11(11) సబ్ స్టేషన్ లో మంజూరు అయ్యాయని ఈ సందర్భంగా విప్ వెల్లడించారు. ఆయా సబ్ స్టేషన్ల పనుల పురోగతిపై ఆరా తీశారు.

రైతు విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి 50 ఎకరాల భూమి గుర్తించాలని, తాత్కాలిక భవనం కేటాయించాలని సూచించారు. ఈ భవనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తారు అని తెలిపారు.

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ.

ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద మంజూరైన పనుల నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు.

10 కోట్ల రూపాయల ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని, సామాజిక భవనాలు, తదితర వాటికి ఈ నిధులను కేటాయించడం జరిగిందని వివరించారు.

15 కోట్ల రూపాయలను పంచాయతీరాజ్ శాఖ ద్వారా మంజూరు చేయించి, పనుల జాతర కార్యక్రమం చేపట్టడం జరిగింది. పనుల జాతరలో భాగంగా గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, మొదలైన నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన పనుల పురోగతిపై ఆరా తీశారు.

బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణాల పనులు ప్రారంభం కాకుండా ఉన్న వాటిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, రహదారి నిర్మించే ప్రదేశాలలో వేసిన విద్యుత్ స్తంభాలను తొలగించి, రహదారులు నిర్మించాలని ఆదేశించారు.

సమస్యలు ఉంటే సంబంధిత శాఖల అధికారులు వ్యాపారం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

రహదారులు, భవనాల శాఖ.

వేములవాడ పట్టణంలోని మూల వాగు వంతెనకు 2015 సంవత్సరంలో శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించకుండా ఉందారని, ఈ మధ్య తిరిగి శంకుస్థాపన చేసుకున్నామని వివరించారు. వంతెన నిర్మాణం కోసం 6 కోట్ల 90 లక్షల రూపాయలు భూసేకరణ కోసం కేటాయించడం జరిగిందని, అవసరమైన భూసేకరణ చేసి, పనులు ప్రారంభించి, పనులు వేగవంతం చేయాలని, వచ్చే వర్షాకాలంలో గా వంతెన నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో దెబ్బతిన్న కల్వర్టులు, రహదారుల మరమ్మత్తు పనులపై ఆరా తీశారు. దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, వంతెనలకు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత మరమ్మత్తు చేపట్టాలని ఆదేశించారు.

మొత్తరావుపేట బిచందుర్తి రోడ్డుకు అటవీ శాఖ నుంచి అనుమతి వచ్చిందని, 24 కోట్ల రూపాయలతో రోడ్డు పనులు పూర్తి చేయనున్నమని వివరించారు. మూల వాగు, పెంటి వాగు పై బ్రిడ్జి ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు.

నీటిపారుదల శాఖ.

ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో మొత్తం పది చెరువుల పనులు మొదలు కాగా, ఏడు చెరువుల పని పూర్తి అయ్యాయని, మర్రిపల్లి, లచ్చ పేట, కలికోట సూరమ్మ ప్రాజెక్టుల పనులు పురోగతిలో ఉన్నాయని ఈ ఈ తెలిపారు. తక్కువ బడ్జెట్ తో ఎక్కువ ఎకరాల భూమి సాగులోకి తీసుకువచ్చేందుకు 325 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, పనులు పూర్తి చేస్తే 45 వేల ఎకరాల భూములకు సాగులోకి వస్తాయని విప్ వెల్లడించారు. జిల్లాలో ఆయా ప్రాజెక్టులు పూర్తిచేస్తే దాదాపు లక్ష యాభై వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుందని వివరించారు.

మల్కాపేట ప్రాజెక్టు కోసం కుడి, ఎడమ కాల్వల నిర్మాణానికి మొత్తం 700 ఎకరాల భూమి అవసరమని జిల్లా నీటిపారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్ తెలిపారు. వాటికోసం పూర్తి ప్రతిపాదనలు పంపాలని విప్ తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్లు.

వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, 1957 ఇండ్ల నిర్మాణాలకు మార్కింగ్ చేయడం జరిగిందని, 1482 ఇండ్లు వివిధ దశలో ఉన్నాయని, 12 ఇండ్ల నిర్మాణం ఇప్పటివరకు పూర్తయిందని గృహ నిర్మాణశాఖ అధికారులు వివరించారు. మండలాల వారిగా ఇండ్ల నిర్మాణ పురోగతిపై ఆర తీశారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఏమైనా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని, ఇసుక సమస్యలు ఉంటే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు విప్ ఆదేశించారు.

వీ టి ఏ డి ఏ.

వేములవాడ రాజన్న ఆలయం ద్వారా ప్రతి ఏడాది 186 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని, అదే స్థాయిలో భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు గత ఏడాది సీఎం రేవంత్ రెడ్డి, నవంబర్ 20వ తేదీ 2024 రోజున వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. 150 కోట్ల ఆలయ విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

భీమేశ్వర ఆలయంలో 3.50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని వెల్లడించారు. రాజన్న ఆలయం వద్ద భక్తులకు ఏర్పాటు చేశామని తెలిపారు.

మిషన్ భగీరథ.

మిషన్ భగీరథలో భాగంగా త్రాగునీరు సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, అగ్రహారంలో ఉన్న మిషన్ భగీరథ గ్రిడ్ ప్లాంట్ నిర్మాణపై ఆరా తీశారు. వాస్తవాలు యంత్రాంగానికి తెలియజేయాలని సూచించారు. 9 మోటార్లు అందుబాటులో ఉన్నాయని, స్టాండ్ బై మోటార్లు కూడా ఉంచాలని, వేసవి కాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

పూర్తిస్థాయిలో మిడ్ మానేరు ప్రాజెక్టు నింపడంతో భూములు మునిగి పోతున్నాయా 318 అడుగుల వరకు నీటిని నింపామని, ప్రాజెక్టుకు హద్దులు నిర్ణయించి, అధికారికంగా పూర్తి చేయాలని విప్ పేర్కొన్నారు. రైతులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. మరోసారి సర్వే చేసి స్పష్టం చేయాలని సూచించారు. హద్దుకు రాళ్లు, చెట్టు పెట్టాలని ఆదేశించారు.

మధ్య మానేరు నిర్వాసితులకు పట్టాలు, ఇతర సమస్యలు పరిష్కరించాలని, ఆలయాలు, కుల సంఘాల భవనాలకు పరిహారం ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సూచించారు.

వట్టి మల్ల, నిమ్మపల్లి వద్ద ఇసుక రీచ్ లు ఏర్పాటు చేయాలని విప్ కోరారు. రుద్రాంగికి 42 కోట్లతో ఏటిసి మంజూరు అయిందని, నియోజకవర్గానికి 20వేల మెట్రిక్ టన్నుల గోదాములు మంజూరు అయ్యాయని తెలిపారు. 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ 200 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నం అని తెలిపారు.

ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి. ప్రభుతంతంగా అమలు చేసి, ప్రజలకు క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, సమిష్టి విజయం కోసం కృషి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, తరలింపులో ఇబ్బందులతో తొలగించాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు మరింత అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు..

పనులను వేగంగా పూర్తి చేయాలి.

నియోజకవర్గంలో ఆయాభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. వివిధ అభివృద్ధి పనులకు స్థలాలు వెంటనే గుర్తించాలని సూచించారు. సమన్వయంతో పనిచేస్తూ ముందుకు వెళ్లాలని, గడువులోగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆమె ఆదేశించారు.

ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీఓ రాధాబాయి, డి ఆర్ డి ఓ శేషాద్రి, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం

## సర్పంచులను గెలిపించుకునే బాధ్యత నాదే

## మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 20** మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జమ్మికుంటలో పార్టీకేల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ లను గెలిపించుకునే బాధ్యత నాదే అన్నారు. ప్రభుత్వం రైతు కోసం పట్టించుకోవట్లేదని,పంటలు చేతికి వచ్చాయి కానీ కాంటాలు లేవు, మిల్లుల్లో రోజుల తరబడి ధాన్యం దింపుకోకుండా ఇబ్బంది పెడుతున్నారు. క్వింటాల్ కి 8 కేజీల తరుగు తీస్తున్నారు. ఆరుగాలం కష్టపడితే ఈ దోపిడీ ఏందీ అని రైతులు అడుగుతున్నారు. మీరు సన్న వడ్లకు ఐదువందల రూపాయల బోనస్ ఇస్తా అన్నారు.. ఇంకా అందరికీ అందలేదు ఈసారి అయినా ప్రతి రైతుకు అందించాలని కోరుతున్నాను. రెండు లక్షల రుణమాఫీ కూడా ఇంకా పెండింగ్ లో ఉంది. వర్షాలు పడి వరి మునిగింది, తుఫాను మట్టి పాలు చేసింది..

- నష్టపోయిన రైతులకు మీరు ప్రకటించిన 10 వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్తి విషయంలో కూడా నాన్చకుండా కొనుగోళ్లు చేయాలి. 7 క్వింటాల్ నిబంధన లేకుండా కొనుగోళ్లు చేయాలని కోరుతున్నాం.

సీసీఐ కూడా వర్షం వల్ల నష్టపోయి ఉన్నారు కాబట్టి నిబంధనలు సడలించాలి. ఫసల్ భీమా రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చెల్లిస్తే రైతులకు ఇబ్బంది ఉండేది కాదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో అత్యధిక వార్డు మెంబర్స్, సర్పంచులను, ఎంపీటీసీ,ఎంపీపీ, జెడ్పీటీసీలను గెలిపించుకుంటాం. వీరంతా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉంటారు. వారికి ఉన్నంత అవగాహన మాకు కూడా ఉండదు. ఎమ్మెల్యేగా గెలవాలి అంటే వీరి పాత్ర కీలకం. ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంది.

రెండు మున్సిపాలిటీలలో కూడా బూత్ పటిష్టం చేసుకొని గెలిపించుకుంటాం. 107 గ్రామ పంచాయితీలలో మెజారిటీ గెలిచే సత్తా మాకే ఉంది. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎలా కష్టపడ్డానో ఇప్పుడు కూడా అంతే కష్టపడి గెలిపించుకుంటాం. త్వరలోనే నాయకులు కార్యకర్తలందరితో స్ట్రాటజీ మీటింగ్ పెట్టుకుంటాం అని అన్నారు.నేను ఇక్కడికి వచ్చాక గత 20 ఏళ్లలో జెడ్పీటీసీ,ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్ ఓడిపోయింది లేదు. 80 శాతం సర్పంచులు మావే. ప్రతి ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకున్నాం. హుజూరాబాద్ ప్రజలకు నా విజ్ఞప్తి మా వాళ్ళని గెలిపించి ఇవ్వండి. పనులు చేయించే జిమ్మేదార్ నాది అని హామీ అని హామీ ఇచ్చారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన ఒక సంవత్సరం తరువాత ఏదొదిగా ఏం చేశారు అని ధర్నా చేశారు. మరి ఇప్పుడు గెలిచి రెండేళ్లు అవుతుంది ఏం చేశారు. మీ ముఖం ఎక్కడ పెట్టుకుంటారు అని అడుగుతున్న, ప్రజలు చీకట్లో ఉండి పోయినం బిడ్డ అని ఏడుస్తున్నారు. అయిపోయింది ఏదో అయిపోయింది అప్పుడప్పుడు రా బిడ్డ అని అడుగుతున్నారు.

నువ్వు రాకపోతే వెలుగు లేదని ప్రజలంటున్నారు. నేను మీడియాను, సోషల్ మీడియాను నమ్ముకున్న వాణ్ణి కాదు. ప్రజలను, ధర్మాన్ని, పనిని నమ్ముకున్న వాణ్ణి. 25 ఏళ్ళ ఇలానే బ్రతికిన. ఉన్నదాన్నే చెప్పుకునే తెలివి లేని వాళ్ళం. నన్ను 25 ఏళ్లు గుండెల్లో పెట్టుకున్న గడ్డ హుజూరాబాద్.ఈ ప్రజలను ఎలా మర్చిపోతా. తట్టెడు మట్టి తీయలేదు అన్నారు కదా.. మీరు వంద స్పీడ్ తిరుగుతున్న 4 లైన్ల రోడ్డు ఎవరు వేశారు? కంటిరెప్పపాటు కరెంటు పోకుండా ఉండే సబ్ స్టేషన్లు ఎవరు కట్టించారు, ఎప్పుడు జలకళ ఉండేలా చెక్ డామ్ లు నిర్మించింది ఎవరు, కమలాపూర్లో ఎడ్యుకేషన హబ్ తయారు చేసింది ఎవరు.ఇవన్నీ మా ప్రజలకు తెలుసు.

దొంగముఖాలకు అర్థం కావు.. అబద్ధాలు నమ్ముకొని బ్రతికే వారు.. వారికి ప్రజలే బుద్ది చెప్తారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభా, బిజెపి కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ బీజేపీ మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, మాజీ సర్పంచ్ సురేందర్ రాజు, మాజీ జెడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్, మహిళా మోర్చా జిల్లా అధికార ప్రతినిధి రమ రెడ్డి, కొత్తకుల సమ్మయ్య, దేవిక, చొప్పరి వేణు, పాడిటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

తిరుచానూరు నవంబర్ 20, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల తిరుపతి తిరుమల పర్యటన సందర్భంగా గురువారం శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనం నిమిత్తం సాయంత్రం 4 గంటల 20 నిమిషాలకు తిరుచానూరు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అనంతపురం రేంజ్ డిఐజి షిమోషీ, జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్, సి వి ఎస్ ఓ కె.వి.మురళీకృష్ణ, జిల్లా ఎస్పి ఎల్.సుబ్బరాయుడు, టి టి డి బోర్డు మెంబర్ భాను ప్రకాష్, టిటిడి జెఈఓ వి.వీరబ్రహ్మం, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, అడిషనల్ ఎస్ పి రవి మనోహరాచారి, తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్ తదితరులు భారత రాష్ట్రపతి కి స్వాగతం పలికి పలికారు. ఆలయం వద్ద భారత రాష్ట్రపతికి కి ఆలయం వద్ద వేద పండితులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు ఆలయ మర్యాదలతో రాష్ట్రపతికి వేద ఆశీర్వచనాలు పలికి, తీర్థ ప్రసాదాలు అందించారు దర్శనానంతరం రాష్ట్రపతి సాయంత్రం 5.25 గం.లకు తిరుమల బయల్దేరి వెళ్లారు.

## పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదు...

### రాజ్యాంగం ప్రకారమే చర్యలు ఉంటాయంటున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

భారత రాజ్యాంగం ప్రకారం పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు తప్పదని మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాలలో విలేకరులతో జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఓ పార్టీ గుర్తు మీద గెలిచి మరో పార్టీలో చేరితే భారత రాజ్యాంగ నిబంధనల ప్రకారం సదరు ప్రజా ప్రతినిధి అనర్హత వేటుకు గురవుతారని తెలిపారు. తాను ఎవరి పదవి పోవాలని కోరుకోవడం లేదని, పార్టీ ఫిరాయిస్తే రాజ్యాంగం ప్రకారం పదవి పోతుందని మాత్రమే చెప్పానని తెలిపారు. రాష్ట్రంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై రాష్ట్ర శాసనసభ స్పీకర్ రాజ్యాంగబద్ధంగా నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నాసిరకం పనులకు గణత వహించిన మణికొండ మునిసిపాలిటీ






**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 20 నవంబర్ 2025** భారత దేశ చరిత్రలోనే కాకుండా ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన పూర్వ హైదరాబాద్ జిల్లా రాజధాని గోల్కొండ నుండి మణికొండ మణిహారముగా విరాజిల్లుతున్న అలకాపూర్ టౌన్ షిప్ కు వెళ్ళే రహదారి మార్గ మధ్యలో గల కిజేరా కాలనీ మురుగు నీటి కాలువ నిమిత్తమై ఈ మధ్య మణికొండ మునిసిపాలిటీ స్థానిక మాజీ కోఆప్షన్ మెంబర్ ఆధ్వర్యంలో రోడ్డు త్రవ్వకాలు చేయడం జరిగినదని స్థానిక ప్రజలు తెలియ పరుస్తున్నారు. అట్టి రోడ్డు త్రవ్వకాలు, మట్టికుప్పలు ఎక్కడవి అక్కడనే వదిలి వెళ్లి నందువలన తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు మరియు రహదారి గుండా వెళ్ళే వాహన దారులు, స్థానిక ప్రజలు నానా యాతనలు పడుతున్నారని అటుగుండా వెళ్ళే సమయాన ప్రత్యక్షముగా గమనించడం జరిగినదని బి ఆర్ ఎస్ పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ మరియు పార్టీ ప్రధాన సలహాదారుడు బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి తెలియ జేసినారు. ఇటువంటి ప్రజా ధనం దుర్వినియోగం చేయడంలో ఎనలేని పేరు ప్రతిష్టలు గల మణికొండ మునిసిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి ఇకనుండైన చిత్త శుద్ధితో ప్రజా సౌకర్యార్థం ప్రజా ధనం వెచ్చించాలని సదరు అధికారులకు హితవు పలికినారు.

## ఉపకార వేతనాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి టీ, అఖిలేష్ రెడ్డి,



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 20 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** జిల్లాలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, 9వ తరగతి 10వ తరగతి, చదివే ఎస్సీ విద్యార్థిని,విద్యార్థులు, (2025-26) సంవత్సరానికి, సంబంధించిన ఉపకార వేతనాల కొరకు, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి, టి, అఖిలేష్ రెడ్డి, బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు, కావున ఆసక్తిగల ఎస్సి కులానికి చెందిన, విద్యార్థిని, విద్యార్థులు, వార్షిక ఆదాయము రెండు లక్షల 50 వేల రూపాయల లోపు ఉన్నవారు, కులం, ఆదాయం, మరియు ఆధార్ కార్డు, స్కూల్ బోనఫైడ్, బ్యాంకు అకౌంట్ బుక్, ద్వారా ఆన్ లైన్ లో, అప్లికేషన్ చేసుకొని, అట్టి దరఖాస్తును, డిసెంబర్ 31వ తేదీ వరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, కార్యాలయము సంగారెడ్డి నందు ఇవ్వగలరని తెలిపారు

## మన్నే కుల సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 20 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ నియోజకవర్గం వట్టిపల్లి మండల తహసిల్దార్ కు, మన్నె కుల సంఘం సభ్యులు, వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఎస్సీ వర్గీకరణ జరిగిన తర్వాత, మన్నె కులాన్ని గ్రూప్,1, లో చేర్చడం జరిగింది, అయితే గతంలో ఎస్సీలు ఉమ్మడిగా ఉన్నప్పుడు, కుల ధ్రువీకరణ పత్రాలు, ఎస్సీ, మాల అని తీసుకోవడం జరిగింది, ప్రభుత్వం మన్నే కులం వెనుకబడి ఉన్నందున, గ్రూప్,1, లో చేర్చి న్యాయం చేకూర్చినారు, అయితే మండల తహసిల్దారులు మాత్రం, మన్నే కులమని,ధ్రువపత్రాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారు, దీంతో మా పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారాయి కాబట్టి, కుల ధ్రువ పత్రాలు, మన్నె కులం అని జారీ చేయడంతో, జాప్యం చేయడం ద్వారా, మెడికల్ సీట్లు కోల్పోయారు, ఇకనైనా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని, న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం, తహసిల్దార్ కులధృవపత్రాలు, ఇవ్వడం జాప్యం చేయడం ద్వారా, విద్యార్థులు రాబోయే పోటీ పరీక్షల్లో, నష్టపోతారనే ఉద్దేశంతో, ఈరోజు వట్టిపల్లి మండల కుల సంఘం సభ్యులు తహసిల్దారును కలవడం జరిగింది, వారు కూడా స్పందించి, కుల ధ్రువ పత్రాలను, జారీ చేస్తామని హామీ ఇచ్చరు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మన్నె హరికృష్ణ, మండల ఉపాధ్యక్షులు మన్నే సాయి కుమార్, ప్రధాన కార్యదర్శి మన్నే శివయ్య, శ్రీనివాస్, కృష్ణయ్య,రమేష్, ఈశ్వరయ్య, సుధాకర్,పాపయ్య,ఆంజనేయులు, నాగరత్నం, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు....

## కుష్ఠ వ్యాధుల గుర్తింపు సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### డిహెచ్ డాక్టర్ పద్మావతి

అమరావతి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన కుష్ఠ వ్యాధిగ్రస్తులను గుర్తించే (ఒవజూతీనీబఎ అజీబవ ఆవబివఞబితినీని అజీఎజూజీతిణని) కార్యక్రమంలో గురువారంనాటికి 66,52,563 మందిని స్క్రీనింగ్ చేయగా, వీరిలో తదుపరి పరీక్షల కోసం(రీఎగ్జామినేషన్) 5,085 మందిని మెడికల్ ఆఫీసర్లకు పంపామని ప్రజా ఆరోగ్య సంచాలకులు(ఆఖఊ) డాక్టర్ కె. పద్మావతి నేడొక ప్రకటనలో తెలిపారు. 30 వరకు జరిగే ఇంటింటి సర్వేలో ఆశా వర్కర్, మేల్ వాలంటీర్ తప్పనిసరిగా ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు పాల్గొనాల్సింటుందని పేర్కొన్నారు. స్క్రీనింగ్ కోసం ఇంటింటికీ వచ్చే ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. అనుమానిత కేసుల వివరాల్ని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(ఖఊఅబ) వైద్య అధికారులకు పంపుతారని ఆమె తెలిపారు. లక్షణాలు బయటపడగానే ఆ వ్యక్తి చుట్టుపక్కల ఉన్న 300 ఇళ్లను మరల ఫోకల్ లెప్రసీ సర్వే (ఈఒఅ) చేస్తారని, అలాగే ఆ వ్యక్తి ఇంట్లో ఉన్న వారికి, చుట్టుపక్కల ఉన్న కనీసం 30 నుండి 40 మందికి సింగిల్ డ్రగ్ రెజిమన్ ( ూఆఖీ) లేదా పెప్ ( ఖఇఖ) మందులివ్వాలిస్తారని తెలిపారు. కుష్ఠ వ్యాధిగ్రస్తులకు మల్టీ డ్రగ్ ట్రీట్మెంట్(ఓఆ)ను ఉచితంగా ఇవ్వడం ద్వారా నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించేందుకు కరపత్రాల్ని ప్రతి ఇంటికీ పంపిణీ చేయడం, ప్రధాన కూడళ్ల వద్ద బ్యానర్లను ప్రదర్శించడం ద్వారా పెద్దఎత్తున అవగాహన కల్పిస్తామన్నారు.మన రాష్ట్రంలో ప్రతినెలా 10వ తేదీన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో, లెప్రసి కాలనీల్లో డిజెబిలిటీ ప్రివెన్షన్ అండ్ మెడికల్ రిహాబిలిటేషన్ (ఆఖఓఖీ) క్యాంప్ నిర్వహిస్తారు. ఈ క్యాంపుల ద్వారా అంగవైకల్యం ఉన్నవారికి ఫిజియోథెరపీ చేస్తారు.

## ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### తలసాని శ్రీనివాస్ యాదవ్



**సనత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) నవంబర్ 20** ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. గురువారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్ లకు చెందిన 15 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 7.57 లక్షల రూపాయల విలువైన ఆర్ధిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ఆనారోగ్యం బారినపడి చికిత్స కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి వస్తుందని చెప్పారు. పలు ఆరోగ్య పరమైన సమస్యలు ఎదుర్కొంటున్న వారు ఆర్ధిక ఇబ్బందుల కారణంగా మెరుగైన వైద్యం పొందలేకపోతున్నారని, నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో మెరుగైన వైద్యం అందించాలని పిలుపునిచ్చారు. వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు నాగులు, శ్రీహరి, కొండాపురం మహేష్ యాదవ్, లక్ష్మీపతి, శేఖర్, ప్రేమ్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ పంపిణి

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఉమాగౌరి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 20:**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో, జిల్లాలో పనిచేస్తున్న అన్ని ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం నుంచి పంపిణీ చేయబడిన యూనిఫామ్ సారీస్ ఒక్కొక్కరికి రెండు చొప్పున అందజేయడం జరిగింది. ప్రతి సంవత్సరం ఆశా కార్యకర్తల సంక్షేమం కోసం ప్రభుత్వం అందించే చీరలను ఈ ఏడాది కూడా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఉమాగౌరి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా, ఆశా కార్యకర్తలు గ్రామీణ మరియు పట్టణ ఆరోగ్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలకు మనఃపూర్వక అభినందనలు తెలియజేశారు.

కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు,జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్,జిల్లా పబ్లిక్ హెల్త్ నోడల్ ఆఫీసర్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

## జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 20:**అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలను, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ప్రజావాణి ఆవరణంలో ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు సరిత పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ గౌరవంతో జీవించడం విద్యను పొందడం రక్షణ పొందటం మరియు వీళ్ళ ప్రాథమిక హక్కులని, ప్రతి చిన్నారి ఆత్మవిశ్వాసం ఆనందం సమానత్వం కలిగి ఉండాలని సురక్షితమైన వాతావరణాన్ని అందించాలని ప్రతి పిల్లవాడు భాగస్వామన్ని కావాలని కోరారు. అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ప్రతి చిన్నారి ఆత్మవిశ్వాసం ఆనందం కలిగి ఎదగాలని మన సమాజంలో అందరికీ సమానత్వం అవగాహనతో పాటు మంచి వాతావరణం లో ఉండాలని, బాలల హక్కులు రక్షిద్దామని, బాలహక్కులు హక్కులని కాపాడరని తను మాట్లాడారు. సిడబ్ల్యుసి చైర్ పర్సన్ రాజారెడ్డి మాట్లాడుతూ పిల్లలు ప్రతి ఒక్కరు విద్యను అందించాలని వాళ్లకు విద్యను పొందే హక్కు కలిగి ఉందని మన హక్కుల కోసం పనిచేస్తున్నట్లుగా తను తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ బాలల హక్కుల ఆటంకం కలుగుతే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. బాలలు మంచి పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని, విద్యతోనే ఏదైనా సాధించగలమని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ.,జిల్లా విద్యాశాఖ.డి పి ఆర్ ఓ, మేడ్చల్ మల్కాజిగిరి బాలల సంక్షేమ కమిటీ సభ్యులు అర్చన, నాగ జయశ్రీ, రామ్మోహన్ మరియు జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం, జిల్లా బాలల సంరక్షణ విభాగ సిబ్బంది, జిల్లా బాలల సంరక్షణ నిర్వాహకులు, పిల్లలు పాల్గొన్నారు.



## గిరిజన సంక్షేమ శాఖలోని బ్యాక్ లాగ్ పోస్టులను

### గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలి.

జయశంకర్ భూపాలపల్లి.నవంబర్ 20 గిరిజన సంక్షేమ శాఖలోని బ్యాక్ లాగ్ పోస్టులను గిరిజనులకే కేటాయించి నిరుద్యోగ ఆదివాసీ బిడ్డలకు ఉద్యోగ అవకాశం కల్పించాలని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి కి గిరిజన సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న బ్యాక్ లాగ్ ఉద్యోగాలను గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేస్తున్నారు. వాటి కాల పరిమితి ఒక సంవత్సరం మాత్రమే కాని రిన్యూవల్ పేరుతో వాటిని యధావిధిగా ప్రభుత్వం కొనసాగిస్తున్నారని. దీనితో ఏజెన్సీ ప్రాంతం లోని ఆదివాసీ యువత ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో దాదాపు 3431 వివిధ ఉద్యోగాలు కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన కొనసాగిస్తున్నారు అని, ఇందులో 1600 రెగ్యులర్ ఉద్యోగాలు, వీటిలో అత్యధికంగా 1317 ఉపాధ్యాయ పోస్టులు ఉన్న రెగ్యులర్ గా నింపకుండా ప్రభుత్వం మోసం చేస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉండి సాంక్షన్ కానీ వాటిని వెంటనే సాంక్షన్ చేసి అన్నిటినీ రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి అని. అలాగే నాలుగేళ్లుగా ట్రైకార్ రుణాలు అందక ఆదివాసీ యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని,వెంటనే ట్రైకర్ రుణాలు మంజూరు చేయాలని, ఆదివాసీ యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే సీ ఎం ఎస్ టీ ఈ ఐ పథకం అమలు కావడం లేదాంటే , యువత పట్ల ప్రభుత్వాలకు ఏమి బాధ్యత వున్నట్టు అని ప్రశ్నిచారు.

## ఐఐటీ రామయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

# హరీష్‌రావ్ ,కేటీఆర్





**జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి )**ప్రముఖ విద్యావేత్త, ఐఐటీ రామయ్య వందవ ఏట అడుగుపెట్టిన సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు వారిని కలిసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని హరీష్ రావు ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ..

ఐఐటీ రామయ్య వందవ జన్మదిన సందర్భాన్ని పునష్కరించుకొని వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

తెలంగాణ సమాజంలో పార్టీలకతీతంగా, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ గౌరవించే వ్యక్తి రామయ్య .

తెలుగు రాష్ట్రాల్లో వారంటే తెలియని వారు లేరు. ఈ దేశానికి, విద్యారంగానికి వారు అందించిన సేవలు వెలగట్ట లేనివి.

సమాజానికి ఎంతోమంది ఇంజనీర్లను అందించిన వ్యక్తి ఐఐటీ రామయ్య. ఐఐటీ అంటే రామయ్య రామయ్య అంటే ఐఐటీ అనేంత పేరు తెచ్చుకున్నారు.

ఆయన ఎప్పుడూ కూడా పదవుల కోసమో, డబ్బు కోసమో కాంక్షించలేదు. సమాజసేవ కోసం, సమాజ హితం కోసం, ప్రజాసేవకు వారి జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు చుక్కా రామయ్య రామయ్య సిద్దిపేట్ డిగ్రీ కాలేజీలలో లెక్చరర్ గా పనిచేసినప్పటి నుండి నాకు వారితో అనుబంధం ఉంది.

వారి జీవితమంతా కూడా ఎంతో విలువలతో గడిపారు. వారికి వారి అభిమానులకు వారి శ్రేయోభిలాషులకు హృదయపూర్వక మరోసారి శుభాకాంక్షలు.

**చుక్కా రామయ్యను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్**

**చుక్కారామయ్య ఇంటికి వెళ్లి స్వయంగా శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్**

**విద్యారంగానికి ఆయన సేవలు అపారం: కేటీఆర్**

ప్రముఖ విద్యావేత్త, ఐఐటీ కోచింగ్ వ్యవస్థకు మార్గదర్శి అయిన గురువు చుక్కా రామయ్య గారి జన్మదినాన్ని పురస్కరించుకుని, తెలంగాణ మాజీ మంత్రి శ్రీ కేటీఆర్ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 100 వ జన్మదినం జరుపుకుంటున్న చుక్కరామయ్యకు విద్యానగర్ లో ఉన్న ఆయన నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు కేటీఆర్ స్వయంగా తెలియజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థుల భవితను తీర్చిదిద్దిన వ్యక్తి రామయ్య గారని కొనియాడారు. "ఐఐటీ అనగానే గుర్తుకొచ్చే తొలి పేరు, విద్య అంటే గుర్తుకొచ్చే మార్గదర్శి, సేవ అంటే గుర్తుకొచ్చే స్ఫూర్తి అంతా చుక్కా రామయ్య గారిదే," అని ఆయన పేర్కొన్నారు. వేలాదిమంది విద్యార్థులను ఐఐటి వంటి ఉన్నత విద్యా సంస్థలకు పంపి దేశానికి అద్భుతమైన సేవ చేసిన గొప్ప విద్యావేత్త చుక్కారామయ్య అన్నారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలు అపారమైనవని, ఉన్నతమైన విద్యను గ్రామీణ విద్యార్థులకు చేరవేసిన గొప్ప కృషికి ఆయన నిలువెత్తు సాక్ష్యమని కేటీఆర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఐఐటి పూర్తి చేసి ప్రపంచ దేశాల్లో స్థిరపడడానికి కారణం చుక్క రామయ్య అని కొనియాడారు. విద్య ప్రదాత కాకుండా తెలంగాణ పోరాటంలో రాజకీయాల్లో దిక్సూచిగా తన పాత్ర పోషించాడని ఆయన అన్నారు. అలాంటి చుక్క రామయ్య 100వ బర్త్ డే జరుపుకోవడం మనందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. రామయ్య గారు ఆరోగ్యంగా, సుదీర్ఘకాలం జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

కేటీఆర్ కేటీఆర్ గారితో పాటు వెళ్లిన నేతలు తలసాని శ్రీనివాస్ యాదవ్ , పళ్ళ రాజేశ్వర్ రెడ్డి , ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముఠాగోపాల్ చుక్క రామయ్యకు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సౌదీ బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన కేటీ రామారావు

## కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి





**ముషీరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**సౌదీ అరేబియాలో ఇటీవల జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో దుర్మరణం పాలైన ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన యాత్రికుల కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ (%దీ=ా%) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారు ఈరోజు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతుల కుటుంబాలను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కేటీఆర్ గారితో పాటు స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి మహమ్మద్ అలీ, యువ నాయకుడు ముఠా జై సింహా, మాజీ బీసీ కమిషన్ సభ్యుడు కిషోర్ గౌడ్ తదితర బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో మాట్లాడిన అనంతరం శ్రీ కేటీఆర్ గారు మీడియాతో మాట్లాడుతూ, ఈ దురదృష్టకర సంఘటనపై కేటీఆర్ గారు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

మృతదేహాల తరలింపు లేదా ఇతర ఏమైనా కార్యక్రమాలు చేయాల్సి ఉంటే, వాటిని పూర్తి చేయడానికి విదేశాంగ అధికారులతో స్వయంగా మాట్లాడతామని కేటీఆర్ తెలిపారు. మరణించిన వారి పట్ల పూర్తి శ్రద్ధ వహించడానికి ఇప్పటికే బి.ఆర్.ఎస్ పార్టీ పక్షాన తమ బృందం సౌదీ అరేబియాకు వెళ్లారని ఆయన తెలియజేశారు. బి.ఆర్.ఎస్ పార్టీ తరపున మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

# వేములవాడ భీమేశ్వర ఆలయంలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ప్రభుత్వ విప్.








**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం రోజున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయానికి చేరుకున్న ఇరువురికి వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి రమాదేవి స్వామి వారి శేష వస్త్రం మరియు లడ్డు ప్రసాదం అందజేశారు.

తర్వాత ఆలయ భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలు, 15 హ్యాండ్ మెటల్ డిటెక్టర్లు, ఐదు డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆయన దేవాలయ అధికారులకు సూచించారు. ప్రత్యక్షంగా రాజన్న భక్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్, ఆలయ ఈ ఈ రాజేష్, డి ఈ రఘునందన్, ఏఈఈ మైపాల్ రెడ్డి, ఏ ఈ రామకృష్ణారావు, ఆలయ ఏఈఓ లు బ్రహ్మంగారి శ్రీనివాస్, విజయ కుమారి, అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, శ్రీకాంత్ ఆచార్యులు, ఇతర ఆలయ ఉద్యోగులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ రెండవ బైపాస్ లో ద్విచక్ర వాహనం మురుగు కాలువలో పడి యువకుడు మృతి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులో బుధవారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనం మురుగు కాల్వలో పడి వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధికి చెందిన గోవింద్ అభినవ్ (25) అనే యువకుడు మృతి చెందినాడు. మృతుడు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయంలో దినసరి కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అభినవ్ తాను నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి రెండవ బైపాస్ రహదారి బతుకమ్మ తెప్ప వద్ద మురుగు కాల్వలోకి దూసుకెల్లడంతో ద్విచక్ర వాహనంతో సహా మురుగు కాలువలో పడి మృతి చెందాడు. రాత్రి ఇంటికి వెళ్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగినట్లు స్థానికులు భావిస్తున్నారు. ద్విచక్ర వాహనం నేరుగా మురుగు కాలువలోకి పడిపోవడంతో అభినవ్ కు తీవ్ర గాయాలయి ప్రాణాలు కోల్పోయాడు. ఈ సంఘటన గురువారం ఉదయం వెలుగులోకి రావడంతో స్థానికులు, అభినవ్ బంధువులు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై వేములవాడ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా సమీపంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు అందులో నేరుగా ద్విచక్ర వాహనం వెళ్లి మురుగు కాలువల పడినట్లు స్పష్టంగా దృశ్యాలు కనిపించాయి.

అభినవ్ ఇటీవల కాలంలో రాజన్న ఆలయంలో గోదాం నుంచి సరుకులు కారులో సంచులు పెడుతున్న వ్యవహారంలో కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అట్టి వీడియోలు వైరల్ గా మారినాయి.

# వల్లభాయ్‌పటేల్150వ జయంతిని స్మరిస్తూ యూనిటీ మార్చ్

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 20, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని స్మరించుకోవడానికి సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుండి జయశంకర్ సెంటర్ వరకు మేరా యువ భారత్ పోర్టల్ నేతృత్వంలో నిర్వహించిన సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి హాజరై, జెండా ఊపి మార్చ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిస్వార్థ సేవ, ఏకత, దేశ నిర్మాణం వంటి ఆదర్శ భావనలకు సర్దార్ పటేల్ మార్గ దర్శకత్వం వహించారని అన్నారు. ఈ భావనలకు ప్రతీకగా జాతీయ స్థాయిలో చేపట్టే కార్యక్రమాల్లో యువత ముందు వరుసలో నిలవాలని ఎమ్మెల్యే సూచించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం, ఆయన నాయకత్వం అందించిన స్ఫూర్తితో జాతీయ సమగ్రత, ఏకత, యువజన భాగస్వామ్యం వంటి ఆదర్శ భావనలను ఒక ఉత్సవంగా జరుపుకునే కార్యక్రమమని అన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో సాగు సూపర్ ,మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి

కారంపూడి, ప్రకృతి వ్యవసాయంతో సాగు బాగుంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభిప్రాయపడ్డారు. కారంపూడి మండల పరిధిలోని కాకానివారిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కోదాటి వరప్రసాద్ రావు, డాక్టర్ సరళాదేవి లకు సంబంధించిన పండ్ల తోటలను గురువారం ఆయన పరిశీలించారు. ప్రకృతి సేద్యంలో వారు అవలంబిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. రైతులందరూ ప్రకృతి సేద్యం వైపు మరలిన నాడే అధిక దిగుబడులు సాధ్యపడతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య,వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్, బొల్లినేని శ్రీనివాసరావు, మునుగోటి సత్యం, కోదాటి ప్రభాకర్, సీతయ్య, కందిమల్ల లక్ష్మయ్య, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్ నిజాయితీ పరుడైతే కోర్టుకు వెళ్ళడు

## జీ. మధుసూదన్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే



గాంధీ భవన్..జి. మధు సూధన్ రెడ్డి, ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు, బెల్లయ్య నాయక్, చైర్మన్ త్రైకార్, చరణ్ కౌశిక్ యాదవ్ టీపీసీసీ నాయకులు

బీజేపీ కేటీఆర్ ను కాపాడే ప్రయత్నం చేస్తోంది

కిషన్ రెడ్డి తన ఫ్రెండ్ కేటీఆర్ ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు

A1, A2 లపై జాయింట్ ఛార్జ్ షీట్ వేయాల్సి ఉంటుంది

A1 గా ఉన్న కేటీఆర్ విచారణకు గవర్నర్ అనుమతి ఇచ్చారు

కేసులో A2 గా ఉన్న అరవింద్ కుమార్ కేంద్ర సర్వీసులో ఉన్న ఆఫీసర్

అరవింద్ కుమార్ ను విచారించాలంటే DOPT నుండి అనుమతి రావాలి

అరవింద్ కుమార్ ను విచారించడానికి DOPT కి లేఖ రాసినా అనుమతి ఇవ్వడం లేదు

మొన్నటి వరకు కేటీఆర్ ఉద్దేర గప్పాలు కొట్టాడు

లొట్టపీసు కేసే అయితే కేటీఆర్ కోర్టుకు వెళ్లకుండా విచారణకు సహకరించాలి

అడ్డగోలుగా దోచుకొని విచారణకు రమ్మంటే ప్రభుత్వాన్ని నిందిస్తారా?

కక్ష రాజకీయాలు చేయాలంటే ప్రభుత్వం ఏర్పడగానే కేటీఆర్ ను జైల్లో వేసేవాళ్ళం

గత ప్రభ్గవ తప్పులు ఒక్కొక్కటి బయటకి వస్తున్నాయి

కేటీఆర్ ఎప్పుడూ లోపలికి వెళ్తాడా? పార్టీ పగ్గాలు తన చేతికి ఎప్పుడూ వస్తాయా అని హరీష్ ఆలోచిస్తున్నారు

కేటీఆర్ అరెస్ట్ ఆగడంలో కేంద్రం పాత్ర ఉంది

కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పచెప్పమని బీజేపీ డిమాండ్ చేసింది

సీబీఐకి అప్పచెప్తే ఏం చేస్తున్నారు

# ఫార్ములా ఈ కార్ రేస్ లో వాస్తవాలను ఏసీబీ నిగ్గు తేల్చాలి

## చామల కిరణ్ కుమార్ రెడ్డి,భవనగిరి ఎంపీ...




బండి సంజయ్ కు కౌంటర్ ఇచ్చిన చామల కిరణ్ కుమార్ రెడ్డి

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి,కేటీఆర్ పాలన నడుస్తోందని చెప్పే ప్రయత్నం చేశారు

రాష్ట్రం అప్పుల పాలు కావడానికి బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చింది బీజేపీ

బిఆర్ఎస్ హయాంలో జరిగిన దోపిడీని బండి సంజయ్,కిషన్ రెడ్డి ఎందుకు అరికట్టలేదు

2014 నుంచి 2023 వరకు బిఆర్ఎస్,బీజేపీ కలిసి రాష్ట్రంలో సంసారం చేశాయి

ఆఖరుకు టీఆర్ఎస్ భారతీయ రాష్ట్ర సమితిగా మారింది

బిఆర్ఎస్ దోచుకున్న దాంట్లో బీజేపీకి భాగస్వామ్యం ఉందా

వంద రోజుల తర్వాత గవర్నర్ కేటీఆర్ పై ప్రాసిక్యూషన్ కు అనుమతి ఇచ్చారు

ఫార్ములా ఈ కార్ రేస్ లో కేటీఆర్ పై ఛార్జ్ షీట్ ఫైల్ చేయాలంటే ఏ2 గా ఉన్న ఐఏఎస్ అరవింద్ కుమార్ ను ప్రాసిక్యూషన్ చెయాలి

అరవింద్ కుమార్ పై డీవోపిటికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది

గవర్నర్ అనుమతి ఇవ్వకుండా బీజేపీ ఒత్తిడి తెచ్చింది

ఐఏఎస్ అరవింద్ కుమార్ పై ఛార్జ్ షీట్ దాఖలు చేయకుండా డీవోపిటీలో ఆపే ప్రయత్నం బీజేపీ చేస్తోంది

కేటీఆర్ కు ఫార్ములా ఈ కార్ రేసులో బీజేపీ మద్దతు ఇస్తోంది

ఫార్ములా ఈ కార్ రేస్ లొట్టపీసు కేసు అన్న కేటీఆర్ విచారణకు సహకరించాలి

ఫార్ములా ఈ కార్ రేస్ లో వాస్తవాలను ఏసీబీ నిగ్గు తేల్చాలి

బండి సంజయ్ చిల్లర మాటలు బంద్ చేసి ఐఏఎస్ అరవింద్ కుమార్ పై విచారణ జరిగే విధంగా డీవోపిటీని ఒప్పించాలి

కాంగ్రెస్,బిఆర్ఎస్ ఒక్కటే అని బండి సంజయ్ అంటే తెలంగాణ ప్రజకు నమ్మరు

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు ఏ పార్టీ వాళ్ళ ఓట్లతో వచ్చాయో ప్రజలకు తెలుసు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ ఓట్లు ఏ పార్టీకి పడ్డాయో ప్రజలకు తెలుసు

గవర్నర్ పై ఒత్తిడి రాకుండా బండి సంజయ్ చూడాలి

# కేటీఆర్ కు జైలుకు వెళ్ళాక తప్పదు్న .. చనగాని దయాకర్

## గవర్నర్ గారికి ధన్యవాదములు చనగాని దయాకర్

## టీపీసీసీ జెన్రల్ సెక్రటరీ



ఈ కార్స్ రేసులో అవినీతి లో జైలు కేటీఆర్ వెళ్ళాక తప్పదని అన్నారు..

6 నెలలుగా గవర్నర్ దగ్గర అనుమతి కోసం ఛార్జ్ షీట్ కోసం రాష్ట గవర్నర్ అనుమతి ఇవ్వడం గవర్నర్కి ధన్యవాదములు

కేటీఆర్ అవినీతి చేసిన, అక్రమాలు చేసిన తన హంకారం ఏ మాత్రం తగ్గలేదని అన్నారు..

పోలీస్ అంటే గౌరవం లేదు, ప్రభుత్వం అంటే గౌరవం లేదు, రాష్ట ముఖ్యమంత్రి అంటే గౌరవం లేకుండా పొగరు బొతులగా వ్యహరించడం ప్రజాస్వామ్యానికి అవమానం అన్నారు..

కేటీఆర్ ఆటలు ఇక సాగవ్ అన్నారు..

అధికారం ఉందని ఇస్తాను సారంగ నిధుల దుర్వినియోగం చేసి రాష్ట ఖజానాకు గండి కొట్టారు..

ఈ కార్స్ రేసులో A1 కేటీఆర్ A2 ఐఏఎస్ అరవింద్ ఉన్నారు..

అధికారంను అడ్డుపెట్టుకొని తెలంగాణ రాష్టాన్ని దోచుకున్నారని మండిపడ్డారు..

# తక్కువ నీటి వినియోగంతో డ్రిప్ ద్వారా వరి సాగుచేయడం చాలా బాగుంది. కోదండరెడ్డి



**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం చౌదరి పల్లి గ్రామంలో ఆదర్శ రైతు కాశిమల్ల వెంకట రామయ్య డ్రిప్ ద్వారా సాగుచేసిన వరి పొలాన్ని పరిశీలించిన రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కేవీఎన్ రెడ్డి, భవానీ రెడ్డి. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు.

అనంతరం యాచారంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన రైతులు, అధికారుల సమావేశంలో పాల్గొన్న కమిషన్ బృందం.

**కోదండరెడ్డి పాయింట్స్..**

తక్కువ నీటి వినియోగంతో డ్రిప్ ద్వారా వరి సాగుచేయడం చాలా బాగుంది.

ఉద్యానవన పంటలకే పరిమితమైన డ్రిప్.. వరి సాగులో కూడా వాడడం మాములు విషయం కాదు.

రీసెంట్ గా రైతు కమిషన్ బృందం కేరళ పర్యటించిందని, అక్కడ వ్యవసాయ పద్ధతులు అడ్వాన్స్ గా ఉన్నాయి.

కేరళ లో ఉద్యానవన పంటలు సాగుచేసే రైతులు సంఘంగా ఏర్పడి సాగుచేస్తున్నారు

అక్కడి మార్కెట్ విధానం కూడా బాగుంది

వినియోగానికి అనుగుణంగా రైతులు కూరగాయల ఉత్పత్తి చేస్తున్నారు

కౌలు రైతు విధానం కూడా బాగుంది

త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి కేరళ స్టడీ టూర్ పై ఓ నివేదికను అందిస్తాం

అక్కడి విధానాలను పాలసీ లను తెలంగాణలో అమలయ్యేలా సూచనలు చేస్తాం.

రంగారెడ్డి జిల్లా ఉద్యానవన పంటలకు కేరాఫ్ అడ్రస్ లా ఉంటది

కానీ గత కొంతకాలంగా కూరగాయల సాగు తగ్గుతోంది

రైతులు ఉద్యానవన పంటల సాగు పెంచాలి

రైతులకు అందుబాటులో మార్కెట్ ఉండేలా చర్యలు చేపడతాం

సంఘటితమై సాగు చెయ్యాలి

సీఎం రేవంత్ రెడ్డి రైతు బిడ్డా..

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనుకూలంగా పనిచేస్తుంది.

రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కొందరు రైతులు తమకు పట్టా పాస్ బుక్ రాలేదని కమిషన్ చైర్మన్ దృష్టికి తెచ్చారు.

దీనితో పట్టా పాస్ బుక్ ల జారీలో నిర్లక్ష్యం చేస్తున్న రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి.

ఈ కార్యక్రమంలో కమిషన్ మెంబర్ సెక్రెటరీ గోపాల్, జిల్లా వ్యవసాయాధికారి డి.ఉషా, జిల్లా హార్టికల్చర్ అధికారి సురేష్, ఇబ్రహీంపట్నం ఏడీ సుజాత, వ్యవసాయ అధికారి రావినాధ్, కమిషన్ వ్యవసాయ అధికారులు మహేష్, రజిత, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు






**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 20:** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, జాతీయ రహదారి అధికారులు, మందమర్రి పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా, యాపల్ మరియు కె. కె 2 ఏరియాలలోని సర్వీస్ రోడ్లలో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు శాశ్వత పరిష్కారంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. గతంలో ఈ ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి, ప్రాణ నష్టం మరియు గాయాలు సంభవించాయి. ప్రత్యేకించి, యాపల్ ఏరియాను రోడ్డు ప్రమాదాలకు బ్లాక్ స్పాట్' లుగా గుర్తించారు. ఈ తీవ్రతను పరిగణలోకి తీసుకుని, మందమర్రి పోలీసులు తమ వంతు కృషిగా జాతీయ రహదారి అధికారులతో సమన్వయం చేసుకుని ఈ భద్రతా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, "ఇకమీదట ఈ ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల సహకారంతో సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు.

ప్రమాదాల నివారణ కోసం పోలీసులు మరియు జాతీయ రహదారి అధికారులు తీసుకుంటున్న ఈ చర్యల పట్ల యాపల్ మరియు అంగడి బజార్ ఏరియా లోని ప్రజలు, ప్రయాణికులు సంతోషాన్ని, హర్షాన్ని వ్యక్తం చేశారు. ప్రజల భద్రత పట్ల పోలీసులు చూపుతున్న నిబద్ధత, నిరంతర కృషి అభినందనీయమని వారు పేర్కొన్నారు. పోలీసుల సూచనలను పాటించి, స్పీడ్ బ్రేకర్ల వద్ద మరియు సర్వీస్ రోడ్లలో నిదానంగా ప్రయాణించి, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు భద్రతకు సహకరించాలని మందమర్రి పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా సత్యసాయి శతజయంతి ఉత్సవాలు

## పరిశుధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ





**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 20** సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో సత్యసాయి ట్రస్ట్ వారు ఘనంగా నిర్వహించారు. గురువారం ఈ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ హాజరై మాట్లాడుతూ తల్లిప్రేమ, మాతృభూమి ప్రేమ ఉంటే.. ఆ వ్యక్తి సేవలు విశ్వవ్యాప్తం అవుతాయని అనడానికి సత్యసాయి సేవలే నిదర్శనమని, ఆయన చేసిన సేవలను కమిషనర్ మహమ్మద్ అయాజ్ కొనియాడారు. ట్రస్టు సభ్యులు చేస్తున్న ఎన్నో సేవ కార్యక్రమాలను ఆయన గుర్తుచేశారు. పారిశుధ్య కార్మికుల సేవలను ట్రస్టు సభ్యులు క్షుణ్ణంగా వివరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ట్రస్టు సభ్యులు కమిషనర్ మహమ్మద్ అయాజ్ మున్సిపాలిటీలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు నాణ్యమైన దుప్పట్లు పంపిణీ చేశారు. ట్రస్టు సభ్యులు చేస్తున్న ఎన్నో సేవ కార్యక్రమాలను గుర్తించి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, ట్రస్టు సభ్యులు చంద విశ్వనాధం, డాక్టర్ సత్యం, సావిత్రి, గన్ను ఉపేందర్, గన్ను సతీష్, చంద శివ కుమార్ లతో పాటు మున్సిపల్ జవాన్లు, పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com